

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



సంపుటి 11 | సంచిక 130
మంగళవారం | 6 మార్చి 2018 | హైదరాబాద్ | పేజీలు 12+16 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, ఫాల్గుణ మాసం, బహుళ పక్ష తిథి : పంచమి తె.3.12, స్వాతి రా.11.24, వర్జ్యం తె.5.17 నుంచి 6.58 వరకు,
రాహుకాలం: మ.3.00 నుంచి 4.30 వరకు; దుర్ముహూర్తం: ఉ.8.24 నుంచి 9.12 వరకు, తిరిగి రా.10.46 నుంచి 11.36 వరకు సూర్యోదయం : ఉ.6.34 గం; సూర్యాస్తమయం: సా. 6.21 గం.

వడివడిగా మూడో అడుగు

కేసీఆర్ తృతీయ కూటమికి అనూహ్యంగా పెరుగుతున్న మద్దతు

- థర్డ్ ఫ్రంట్ కోసం కేసీఆర్ పరుగులు
- దేశవ్యాప్తంగా వివిధ సంఘాలు, వర్గాలు, వ్యక్తులతో సమావేశానికి సన్నాహాలు
- మొదట విశ్రాంత అఖిల భారత స్థాయి అధికారులతో సమావేశం
- దశల వారీగా సైనిక, వాయు, వైమానిక శాఖల్లో పనిచేసిన విశ్రాంత రక్షణ అధికారులతో చర్చలు
- న్యాయ నిపుణులు, రైతు సంఘాలు, వివిధ శాఖల అధికారులతోనూ సమీక్షలు జరిపేలా నిర్ణయం
- హైదరాబాద్‌తో పాటు ఢిల్లీ, కోల్‌కతా, ముంబై, చెన్నై, బెంగళూరు నగరాల్లో సమావేశాలు నిర్వహించేలా నిర్ణయం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పు కోసం జాతీయ స్థాయిలో రాజకీయ కూటమి ఏర్పాటు చేస్తానని ప్రకటించిన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ భవిష్యత్ కార్యాచరణ పై కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగా దేశ వ్యాప్తంగా వివిధ వర్గాలకు చెందిన సంఘాలు, సంస్థలు, ప్రముఖులతో వరుస సమావేశాలు నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. మొదట ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ తదితర విశ్రాంత అఖిల భారత స్థాయి అధికారులతో సమావేశం కావాలని నిర్ణయించారు. జాతీయస్థాయిలోనూ, వివిధ రాష్ట్రాలలోనూ ఏళ్ల తరబడి ప్రభుత్వంలో పనిచేసిన అనుభవం, అనేక రాజకీయ పరిణామాలను చూసిన అనుభవం ఉన్న అధికారులతో సమావేశం ద్వారా దేశానికి అవసరమైన ఎజెండాను రూపొందించేందుకు దోహదపడుతుందని కేసీఆర్ భావిస్తున్నారు. ఆ తర్వాత సైనిక, వాయు, వైమానిక శాఖల్లో పనిచేసిన విశ్రాంత రక్షణాధికారులు, ఇతర ఉద్యోగులతోనూ కేసీఆర్

మిగతా 6లో



ఆస్కార్ వేదికపై శ్రీదేవికి నివాళి

అవార్డులను కొల్లగొట్టిన 'ది షేప్ ఆఫ్ వాటర్'

- శ్రీదేవిని గుర్తు చేసుకున్న ఆస్కార్
- పేరు వినగానే మారుమోగిన ఆడిటోరియం
- బాలీవుడ్ నటుడు శశికపూర్‌ను కూడా
- ఈ ఏటి ఆస్కార్ అవార్డుల విజేతలు వీరే
- ఉత్తమ చిత్రంగా 'ది షేప్ ఆఫ్ వాటర్'
- ఉత్తమ నటి ఫ్రాన్సెస్ మెక్ డోర్మండ్
- ఉత్తమ నటుడుగా గ్యారీ ఓల్డ్ మ్యాన్
- ఉత్తమ దర్శకుడిగా గులెర్మో డెల్ టోరో



లాస్ ఏంజెలిస్ : గత వారం మరణించిన భారత సినీ నటి శ్రీదేవిని ఆస్కార్ వేదికపై తలచుకున్నారు. మెమోరియల్ విభాగంలో శ్రీదేవితో పాటు ఈ సంవత్సరం మరణించిన బాలీవుడ్ నటుడు శశి కపూర్‌కు కూడా నివాళులు అర్పించారు. వీరిద్దరి చిత్రాలను బిగ్ స్క్రీన్‌పై చూపుతూ చలనచిత్ర రంగానికి వీరు చేసిన సేవలను సభా వేదిక గుర్తు చేసుకుంది. శ్రీదేవి పేరు వినపడగానే ఆడిటోరియం మొత్తం ఆమెను గుర్తు చేసుకుంటూ చప్పట్లు కొట్టింది. ఈ సంవత్సరం మెమోరియల్ సెగ్మెంట్‌లో భారత్ తరఫున వీరిద్దరి పేర్లు మాత్రమే వినిపించాయి. సినిమా రంగానికి సంబంధించి ప్రపంచంలోనే అత్యుత్తమ అవార్డుగా పరిగణించే ఆస్కార్ విజేతల జాబితా విడుదలైంది. ఉత్తమ చిత్రంగా 'ది షేప్ ఆఫ్ వాటర్' నిలిచింది. అంతే కాదు. ఇదే చిత్రానికి దర్శకత్వ బాధ్యతలు అందించిన గులెర్మో డెల్‌టోరోను ఉత్తమ దర్శకుడిగా ఆస్కార్ జ్యూరీ ఎంపిక చేసింది. ఈ చిత్రాన్ని మరి రెండు అవార్డులు కూడా వరించాయి. ఈ ఏడాదికి సంబంధించి ఆస్కార్ అవార్డుల విజేతల వివరాలు

మిగతా 6లో



6లో

వ్యవసాయ బడ్జెట్ లేదు

- రాజ్యాంగ నిబంధనలే అందుకు కారణం
- వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించిన సీఎం కేసీఆర్
- వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్‌పై సీఎం సమీక్షించిన సమావేశానికి మంత్రులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఈటెల రాజేందర్, మహేందర్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో పాటు పాల్గొన్న ముఖ్య అధికారులు

2018–19 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశ పెట్టాలనే ఆలోచనను తెలంగాణ ప్రభుత్వం విరమించుకుంది. రాజ్యాంగ నిబంధనలు, అసెంబ్లీ నియమావళి శాఖల వారీగా ప్రత్యేక బడ్జెట్ పెట్టడాన్ని అంగీకరించకపోవడమే ఇందుకు కారణం. 2018–19 రాష్ట్ర బడ్జెట్‌తో పాటు, వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశ పెట్టే అంశాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్ష నిర్వహించారు.

మళ్లీ ఆసుపత్రికి పారికర్

- వైద్యుల సూచనతో అవసరమైతే విదేశాలకు
- మరిన్ని వైద్య పరీక్షల కోసం ముంబయికి
- వైద్యులు సూచిస్తే మెరుగైన చికిత్స కోసం విదేశానికి ప్రయాణం
- వెల్లడించిన సీఎం పర్సనల్ సెక్రటరీ
- గత నెల 15 నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న పారికర్
- ఆందోళనలో బీజేపీ శ్రేణులు



11లో



6లో

జైట్లీ ముందుకు సమస్యలు


- ఆర్థిక మంత్రితో టీడీపీ నేతల చర్చలు
- విభజన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేసిన యనమల రామకృష్ణుడు
- చర్చల్లో పాల్గొన్న సుజనా చౌదరి, కింజరాపు రామ్మోహన్ నాయుడు
- అన్ని అంశాలనూ పరిశీలిస్తున్నామని హామీ ఇచ్చిన అరుణ్ జైట్లీ
- ఏపీ రాజకీయ పరిస్థితులను వివరించిన నేతలు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

వినోదం కరవు

- 9 వరకు కొనసాగనున్న థియేటర్ల బంద్
- డిజిటల్ ప్రొవైడర్స్ చార్జీలకు వ్యతిరేకంగా బంద్
- 5న మరోసారి చర్చలు జరిపిన నిర్మాతలు, సర్వీస్ ప్రొవైడర్లు
- సర్వీస్ ప్రొవైడర్ల హామీపై కుదరని ఏకాభిప్రాయం



హైదరాబాద్ : డిజిటల్ ప్రొవైడర్స్ చార్జీలకు వ్యతిరేకంగా టాలీ వుడ్ నిర్మాతలు ఈ నెల 2 నుంచి థియేటర్ల బంద్‌కు పిలుపు ఇవ్వడంతో సినిమా హాళ్లు ఖాళీగా కనపడుతున్న విషయం తెలిసిందే. ఈ విషయమై డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్లు, నిర్మాతల మధ్య సోమవారం చర్చలు జరిగాయి. వీపీఎఫ్ 16 శాతం తగ్గిస్తామని సర్వీస్ ప్రొవైడర్లు చెప్పగా, ఈ హామీపై నిర్మాతలు, ఎగ్జిబిటర్ల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో చర్చలు విఫలమయ్యాయి. దీనితో ఈ నెల 9 వరకు థియేటర్ల బంద్ కొనసాగిస్తామని నిర్మాతలు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణల్లో సుమారు 1700 థియేటర్లు సినిమాలను ప్రదర్శించడం లేదు.

హోదాపై పార్లమెంటులో రగడ

- ప్రతిపక్షాల నిరసనల ధాటికి లోక్‌సభ సమావేశాలను నేటికి వాయిదా వేసిన స్పీకర్
- ప్రత్యేక హోదా కోసం టీడీపీ ఎంపీల పట్టు
- బ్యాంకుల్లో భారీ స్కాములపై కాంగ్రెస్, ఇతర పక్షాల రాద్ధాంతం
- ప్రధాని సమాధానం కోసం డిమాండ్
- టీడీపీ ఎంపీలను, కేవీపీని బుజ్జగించి పంపిన వెంకయ్య నాయుడు
- రాజ్యసభలో కొనసాగిన రభస
- ప్లకార్డులతో వెల్‌లో టీడీపీ ఎంపీలు
- జత కలిసిన రామచంద్రరావు
- వెనక్కు వెళ్లాలని బుజ్జగించిన వెంకయ్య



న్యూఢిల్లీ : ప్రతిపక్షాల నిరసనలు, నినాదాలతో లోక్ సభ సోమవారం దద్దరిల్లిపోయింది. దీంతో స్పీకర్ మంగళవారానికి వాయిదా వేసి వెళ్లిపోయారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో 12,700 కోట్ల రూపాయల భారీ స్కామ్ వెలుగు చూడడంతో ప్రతిపక్షాలు దీనిని ఓ అవకాశంగా తీసుకున్నాయి. సోమవారం నుంచి బడ్జెట్ రెండో విడత సమావేశాలు ప్రారంభం కాగా, మొదటి రోజే ఉభయ సభల్లో కాంగ్రెస్, ఇతర పార్టీల సభ్యులు ఆందోళనకు దిగారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ సహా, ఇతర బ్యాంకుల్లో స్కాములపై ప్రధాని సమాధానం కోసం డిమాండ్ చేశారు. ప్రభుత్వం వీటిని నివారించడంలో ఎందుకు విఫలమైందని నిలదీశారు. దీంతో సభా కార్యకలాపాలు నిర్వహించలేని పరిస్థితి నెలకొంది. తొలుత టీడీపీ ఎంపీలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సభలో చేసిన నినాదాలకు స్పీకర్ 12 గంటల వరకు సభను వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన తరువాత కూడా సభలో పరిస్థితి మారలేదు. దీంతో స్పీకర్ సుమిత్రా

మిగతా 6లో

అంతా ఇంతే!



సన్నాసులు, దద్దమ్మలూ హిందీలో ఎలా తిట్టాలో నేర్చుకోవాలి సార్

దద్దరిల్లిన హస్తిన

- సంసద్ మార్గ్‌లో వైసీపీ మహాధర్నా
- ప్రత్యేక హోదా నినాదాల హోరు జోరు
- హోదా భిక్ష కాదు.. 5 కోట్ల ఆంధ్రుల హక్కు
- నినాదించిన నేతలు
- సంఘీభావం ప్రకటించిన సీపీఎం, సీపీఐ, ఇతర పార్టీలు
- హోదా కోసం కేంద్రంపై అవిశ్వాసానికీ సిద్ధమే-వైసీపీ ఎంపీల వెల్లడి
- ఏప్రిల్ 5లోపు స్పందన రాకపోతే 6న వైసీపీ ఎంపీలంతా రాజీనామా చేస్తాం
- వైసీపీ నేతలను అరెస్టుచేసిన పోలీసులు
- నేతల అరెస్టులను అడ్డుకొన్న వైసీపీ కార్యకర్తలు-కొంతసేపు ఉద్రిక్తత
- చిత్తశుద్ధి ఉంటే చంద్రబాబు కలిసిరావాలి-వైసీపీ నేతల సవాల్





(న్యూఢిల్లీ నుంచి సూర్య పొలిటికల్‌బ్యూరో ప్రత్యేక ప్రతినిధి) : ఏపీకి ప్రత్యేక హోదా సాధన కోసం ఢిల్లీలో వైసీపీ హోరెత్తింది. ఐదు కోట్ల ఆంధ్రుల న్యాయమైన హక్కు ప్రత్యేక హోదా కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు హోదా ఇవ్వాల్సిందేనన్న నినాదాలు దేశ రాజధాని ఢిల్లీలో మార్మోగాయి. ప్రత్యేక హోదా సాధన కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలోని సంసద్‌మార్గ్‌లో చేపట్టిన మహాధర్నా ఉధృతంగా కొనసాగింది. ఏపీకి ప్రత్యేక హోదా కోసం పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటివరకు సాగించిన సుదీర్ఘ పోరాటాన్ని గుర్తు చేసిన నేతలు ఇప్పటికైనా కేంద్రం స్పందించాలని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్యాకేజీతో మోసం చేయొద్దు ప్రత్యేక హోదా మన హక్కు అన్న నినాదంతో చేపట్టిన ఈ ధర్నాలో వైసీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గాల సమన్వయకర్తలు, ముఖ్యనేతలతోపాటు శ్రేణులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహాధర్నా సందర్భంగా సంసద్‌మార్గ్ ప్రాంతమంతా వైసీపీ శ్రేణులతో నిండిపోయింది. వైసీపీ జెండాల రెపరెపలు కార్యకర్తల నినదాలతో ఆ ప్రాంతం హోరెత్తుతోంది. ప్రత్యేక హోదా భిక్ష కాదు ఐదు కోట్ల ఆంధ్రుల హక్కు అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ వైసీపీ శ్రేణులు ఉత్సాహంగా మహాధర్నాలో పాల్గొన్నాయి. దీంతో

మిగతా 6లో

1400 కి.మీ జగన్ యాత్ర

- ప్రకాశం జిల్లాలో ఉత్సాహంగా సాగుతున్న జగన్ పాదయాత్ర
- నాగులపాడులో మొక్కను నాటిన వైఎస్ఆర్‌సిపి అధినేత

ఒంగోలు, మేజర్‌న్యూస్: నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, వారికి భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్న ప్రజాసంకల్పయాత్ర మరో మైలురాయిని అధిగమించింది. ప్రజలతో మమేకం అవుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న పాదయాత్ర సోమవారం ప్రకాశం జిల్లాలో 1400 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. 1400 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన నాగులపాడులో ఓ మొక్కను నాటారు. వైఎస్ జగన్ 2017 నవంబర్ 6న కడప జిల్లా ఇడుపులపాయ ప్రజాసంకల్పయాత్రను ప్రారంభించిన విషయం విదితమే.



టీఆర్ఎస్ నుంచి సంతోష్‌కు రాజ్యసభ ఎంట్రీ ఖరారు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుల ఎంపిక కొలిక్కి వచ్చింది. పార్టీ ప్రధాన కార్యదర్శి జోగినపల్లి సంతోష్ కుమార్‌కు రాజ్యసభ ఎంట్రీ ఖరారైంది. కేసీఆర్ మరోసీటు యాదవులకు ఇస్తానని ఇప్పటికే చెప్పారు. ఈ సీటు కోసం రేసులో ముగ్గురి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. నోముల నర్సింహయ్య, ఎడ్ల హరిబాబు యదవ్, రాజయ్య యాదవ్ పేర్లు ప్రధానంగా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఇక ముగ్గురిలో నోములు నర్సింహ్మయ్యకు అసెంబ్లీకి వెళ్లేందుకు ఇష్టపడుఉన్నట్లు తెలిసింది. పార్టీ ఆవిర్భావం నుంచి సేవలందిస్తున్న ఎడ్ల హరిబాబు యాదవ్‌కు యాదవ సంఘాల మద్దతు ఉంది. అఖిల భారత యాదవ మహాసభ హరిబాబుకు రాజ్యసభ సీటు ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మాణించింది. దీంతో ఎడ్ల హరిబాబు యదవ్ పేరు ఖరారు కానున్నట్లు సమాచారం. ఇక సంతోష్‌కు రాజ్యసభ ఇవ్వడం వ్యూహాత్మకమని చెబుతున్నారు. కేసీఆర్ జాతీయ రాజకీయాలపై దృష్టిపెట్టిన సమయంలో సంతోష్‌కు అవకాశం ఇవ్వడం పార్టీ అవసరాల దృష్ట్యా తప్పనిసరి అని భావిస్తున్నారు. సంతోష్ సేవలు ఇక పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలనే యోచనలో పార్టీ ఉన్నట్లు సమాచారం.

జాతీయ స్థాయిలో పోరాటానికి సిద్ధమైన టీడీపీ

- పార్లమెంటు ఆవరణలో ప్రత్యేక హెూదా కోసం ఎంపీలు నిరసన
- దేశవ్యాప్తంగా మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నాలు
- కేంద్రంపై విభజన హామీలు, హెూదాపై గళం విప్పిన టీడీపీ



ఢిల్లీ,సూర్యబ్యూరో: ప్రత్యేక హోదా, విభజన హామీలు కేంద్రం అమలు చేయాలని టీడీపీ జాతీయస్థాయి పోరాటానికి సిద్ధమైంది. ఏపీకి విభజన హామీల్లో భాగంగా కేంద్ర ఇచ్చిన హామీపై కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు టీడీపీ కసరత్తు ప్రారంభించింది. ఓ వైపు పార్లమెంట్ బయట లోపల ఎంపీలు ఆందోళనలు నిర్వహిస్తూన్నారు.. ఏపీ సమస్యలపై పోరాటానికి దేశవ్యాప్తంగా మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. అందులోభాగంగా ఏపీకి అండగా నిలవాలంటూ చంద్రబాబు రాసిన లేఖలను.. విపక్ష పార్టీల సభ్యులకు టీడీపీ ఎంపీలు అందజేస్తున్నారు. సభ్యులందరికీ పేరుపేరునా చంద్రబాబు లేఖలు రాశారు. ఏపీకి జరిగిన అన్యాయాన్ని లేఖల్లో వివరించారు.ఇటీవల సీఎం చంద్రబాబు అధ్యక్షతన పార్లమెంటరీ బోర్డు సమావేశమైన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం జాతీయస్థాయి పోరాటానికి సిద్ధం కావాలని టీడీపీ నిర్ణయం తీసుకుంది. దేశంలోని అన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీలకు.. రాష్ట్రంలోని అన్ని పార్టీలకు లేఖలు రాయాలని నిర్ణయించింది. విభజనచట్టం హామీలు, కేంద్రం నుంచి వచ్చిన నిధులు హోదా-ప్యాకేజీ మతలబును లేఖలో వివరించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రజలు, పార్టీ క్యాడర్ మనోభావాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని సమావేశంలో ఎంపీలు పట్టుబట్టినట్లు సమాచారం. 5 నుంచి పార్లమెంట్‌లో మళ్లీ పోరాటం చేయాలని నిర్ణయం టీడీపీ పార్లమెంటరీ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది.మలివిడత ప్రారంభమైన పార్లమెంటు సమావేశాలలో టీడీపీ ఎంపీలు పార్లమెంటు లోపల, బయట ప్లకార్డులు పట్టుకొని ప్రత్యేక హోదా కోసం నిరసనలు తెలిపారు. రాజ్యసభలో ఏన్ని వాయిదాలు పడినా పరిస్థితి మారడంలేదు. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాల్సిందేనంటూ ఏపీ ఎంపీలు రాజ్యసభలో ఆందోళనలు చేపట్టారు.

ప్రగతి భవన్ ముట్టడికి బీజేపీ యత్నం




హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్రమోదీపై సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యల కు నిరసనగా ప్రగతి భవన్ ముట్టడికి బీజేపీ పిలుపునిచ్చింది. దీంతో పెద్ద ఎత్తున బీజేపీ నేతలు, కార్యకర్తలు ప్రగతి భవన్‌కు చేరుకున్నారు. కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చే శారు. తక్షణమే ప్రధానికి కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులు జోక్యం చేసుకుని ఆందోళనకారులను అడ్డుకునేందుకు యత్నించారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులు ఆందోళనకారులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. కాగా..మరోవైపు బీజేపీ నేతలు లక్ష్మణ్, కిషన్‌రెడ్డి, రాజాసింగ్, ప్రభాకర్‌లను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. దీంతో బీజేపీ నేతలు మాట్లాడుతూ తమ పార్టీ నేతలు, కార్యకర్తల అక్రమ అరెస్ట్‌లను ఖండిస్తున్నామన్నారు. కేసీఆర్ పాలన... నిజాం నిరంకుశ పాలనను తలపిస్తోందని ఆరోపించారు. అక్రమ అరెస్ట్‌లు తమ పార్టీని ఏమీ చేయలేవన్నారు. ప్రధాని మోదీకి కేసీఆర్ భేషరతుగా క్షమాపణ చెప్పాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు.

అసైన్డ్ భూములపై కీలక నిర్ణయం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : అసైన్డ్ భూములకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. అసైన్డ్‌దారుల నుంచి భూమి కొన్న వారికి రీఅసైన్ చేసే అధికారాన్ని కలెక్టర్లకు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. గతంలో భూమి లేని పేదలై ఉండి అసైన్డ్ భూములు కొని సాగు చేస్తున్న వారికి హక్కులు కల్పించాలని ఆదేశించింది. అర్హులై ఉంటే అసైన్‌మెంట్ కమిటీలకు బదిలీ చేయకుండా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. 2017 డిసెంబర్ 31 నాటికి భూములు కొన్నవారికి ఈ వెసులుబాటు వర్తించనుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తివారీ ఆదేశాలు జారీ చేశారు.

సుప్రీంలో పొంగులేటి పిటిషన్



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: ఏపీ పునర్‌వ్యవస్థీకరణ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ కాంగ్రెస్ నేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయన రిట్ పిటిషన్‌ను దాఖలు చేశారు. పునర్ వ్యవస్థీకరణ చట్టం అమలయ్యేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ తరపున న్యాయవాది కోర్టును కోరారు. ఈ కేసులో ప్రతివాదులుగా ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలతో సహా కేంద్ర ఆర్థిక, హోంశాఖ, మానవ వనరుల అభివృద్ధి, జలవనరుల శాఖలను చేర్చారు.దీంతో పిటిషన్ కాపీను ప్రతివాదులకు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

12 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాల నోటిఫికేషన్ జారీ అయ్యింది. ఈ నెల 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 10 గంటల నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ నరసింహన్ ప్రసంగంతో సమావేశాలు ప్రారంభం కానున్నాయి.

ఏపీకి హెూదా కోసం పార్లమెంటులో ఒత్తిడి తెస్తాం

టీడీపీ ఎంపీ అవంతి శ్రీనివాస్



న్యూఢిల్లీ,సూర్యబ్యూరో : ఏపీకి హోదా కోసం పార్లమెంట్‌లో ఒత్తిడి తెస్తామని టీడీపీ ఎంపీ అవంతి శ్రీనివాస్ చెప్పారు. సోమవారం పార్లమెంట్ సమావేశాల్లో చర్చకు పట్టుపడతామని అన్నారు. ఏపీకి జరిగిన అన్యాయాన్ని యావత్ దేశం దృష్టికి తీసుకువెళ్లగలిగామని ఆయన చెప్పారు. విపక్షాలు ఢిల్లీకి వచ్చి సీఎం చంద్రబాబును విమర్శించడమేమిటని అవంతి మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఏపీలోనే ఉంచుకుందామని అన్నారు. ఢిల్లీకి వచ్చి చంద్రబాబును, టీడీపీని విమర్శిస్తే పనులు అవుతాయని అనుకుంటే అంతకంటే దౌర్భాగ్యం మరొకటి లేదని అన్నారు. దేశానికి ప్రధాని చంద్రబాబా? లేక మోదీనా అని ఆయన ప్రశ్నించారు. అధికారంలో నాలుగేళ్లుగా ఉండి ఏమి చేయకుండా, ఇప్పుడు హోదా అంటూ టీడీపీ ధర్నా చేయడాన్ని వైసీపీ తప్పు పట్టడం సరికాదని అవంతి అన్నారు. మిత్రపక్షంగా ఉన్నందున, నమ్మి ఇన్నేళ్లు ఎదురు చూశామని అవంతి శ్రీనివాస్ వివరణ ఇచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నమ్మడం తప్పా? అని ప్రశ్నించారు. హోదా ఇవ్వలేమని, దాని బదులు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని జైట్లీ ప్రకటన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ ప్రకటన 2016 సెప్టెంబర్‌లో చెప్పి, ఇంతవరకు ఏమీ చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం ఉందని, ఎవరు ఎవరితో కలుస్తారో, ఎవరు ఎవరితో ఉంటారో అది వేరే విషయమని, రాష్ట్రం, కేంద్రం శాశ్వతమని అవంతి శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి కేంద్రం సహకరించాలి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వ పరంగా ప్రయత్నాలు జరుపుతున్నామని, ఈ ప్రక్రియలో సహకరించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై కూడా ఉందని మంత్రి టీ.పద్మారావు గౌడ్ అన్నారు. సోమవారం సీతాఫల్ మండి డివిజన్ పరిధిలోని సుబాష్ చంద్రబోస్ నగర్ లో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణానికి ఆయన భూమి పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గం లో అధిక భాగం రైల్వే స్థలాలేవున్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ స్థలాల కొరత వున్నందున డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణానికి మిగులు రైల్వే స్థలాన్ని కేటాయించాల్సిందిగా కేంద్ర రైల్వే శాఖ ను కోరామని తెలిపారు. రైల్వే శాఖ ద్వారా సానుకూల స్పందన లభించిన వెంటనే లాలాపేట్ లో బహుళ అంతస్తుల డబుల్ బెడ్రూం సముదాయాలను నిర్మించాలని భావిస్తున్నామని మంత్రి పద్మారావు వివరించారు. నిరుపేద లబ్దిదారుల కోసం సికింద్రాబాద్లోని 4 ప్రదేశాల్లో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం పనులను ప్రారంభించమని తెలిపారు. దోభిఘాట్ లో స్థానికులకై 216 డబల్ బెడ్ రూమ్ ఇళ్లు, నగర్ లో 48 ఇళ్లు, నగర్ 40 ఇళ్లు, లో 104 ఇళ్లు నిర్మించేలా ఏర్పాట్లు జరిపామని వివరించారు. దాదాపు రూ. 33.56 కోట్ల భారి ఖర్చుతో చేపడుతున్న ఈ డబల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణ పనులను త్వరగా పూర్తీ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

జనాభా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలి

తెలంగాణ బీసీ కమిషన్‌తో బీసీ సంఘాల నేతల చర్చలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః జనాభా దామాషా ప్రకారం బీసీల రిజర్వేషన్లు పెంచేలా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని బీసీ సంక్షేమ సంఘం నేతలు రాష్ట్ర బీసీ కమిషన్‌కు విన్నవించింది. ఈ మేరకు సోమవారం తెలంగాణ బీసీ కమిషన్ కార్యాలయంలో ఛైర్మన్ బిఎస్ రాములు, సభ్యులు వకుళాభరణం కృష్ణ మోహన్, జూలూరి గౌరీ శంకర్, డాక్టర్ ఆంజనేయ గౌడ్‌లను బీసీ నేత ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో బీసీ నేతలు గుజ్జ కృష్ణ, నీలం వెంకటేశ్, కోట్ల శ్రీనివాస్, రాజేందర్, లింగం గౌడ్ తదితర నేతలు కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లు పెంచాలని గత ఏడాది క్రితమే బిసి కమిషన్‌కు ప్రభుత్వం ఆదేశించిందని, అందుకోసం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. సీఎం కేసీఆర్ తమిళనాడు తరహాలో రిజర్వేషన్లు పెంచుతామని పదే పదే చెబుతున్నారని, ఆ రాష్ట్రంలో బిసిల రిజర్వేషన్లు 49శాతం కాగా..ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ రిజర్వేషన్లు కలిపి 70శాతం అమలు చేస్తున్నట్లు తెలిపారు. జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు పెంచుకోవచ్చని సుప్రీం కోర్టు సైతం తీర్పు ఇచ్చిందని, అందువల్ల రిజర్వేషన్ల పెంపుకు ఎలాంటి అడ్డంకి, అవరోధాలు ఉండవన్నారు. ఎందుకంటే ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వే జాబితాలో అన్ని వర్గాల వివరాలు ఉన్నాయని తెలిపారు. అలాగే బీసీ కమిషన్‌కు కూడా అధికారాలు ఉండాలని, ప్రభుత్వ పథకాల అమలు తీరుపై నిఘా ఉండేలా ప్రభుత్వానికి సూచించాలని ఆయన కోరారు.

కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ డ్రామాలు దేనికోసమో



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తెలంగాణ సీఎం కేసీఆర్ చేసిన థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు వ్యాఖ్యలపై టీ కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. తాజాగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మర్రి శశిధర్ రెడ్డి స్పందించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీబీఐ కేసుల నుంచి బయటపడేందుకే కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ ప్రయత్నాలు చేస్తున్నారని, థర్డ్ ఫ్రంట్ నాటకాలు కూడా మోదీకి లబ్ధి చేకూర్చేందుకేనని అన్నారు. కేసీఆర్ తనపై ఉన్న కేసుల భయంతోనే ఈ మధ్య జరిగిన రాష్ట్రపతి ఎన్నికలకు, జీఎస్టీ అమలుకు, పెద్దనోట్ల రద్దుకు మద్దతు తెలిపారని ఆరోపించారు. తెలంగాణలో నియంతృత్వ ప్రభుత్వాన్ని నడుపుతున్న కేసీఆర్, దేశ రాజకీయాల్లో మార్పు గురించి మాట్లాడటం, దిశా నిర్దేశం చేస్తాననడం సిగ్గుచేటని శశిధర్ రెడ్డి విమర్శించారు.

ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబులపై ఫిర్యాదు

ఎన్.రఘువీరారెడ్డి



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్‌స్టేషన్‌లో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుపై ఏపీ పీసీసీ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి, కాంగ్రెస్ సీనియర్‌నేత, రాజ్యసభసభ్యులు కేవీపీ రామచంద్రరావు ఫిర్యాదు చేశారు. ప్రత్యేక హోదా హామీ, విభజన చట్టం అమలు చేయకుండా ఏపీ ప్రజలను మోసం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

రోజంతా ఇక్కడే ఉండాలని ఉంది

గవర్నర్ నరసింహన్



విజయవాడ, సూర్య బ్యూరో : నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో గవర్నర్ దంపతులు ఉత్సాహంగా గడిపారు. సోమవారం సచివాలయానికి వచ్చిన గవర్నర్ దంపతులు రియల్ గవర్నెన్స్ సెంటర్‌ను సందర్శించి ముగ్ధుయ్యారు. ఈ సందర్భంగా ఆర్టీజీ సెంటర్ పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనికి గవర్నర్ సంతోషం వ్యక్తం చేస్తూ గంటకాదు...రోజంతా ఇక్కడే వుండాలని వుంది...అంటూ వ్యాఖ్యానించారు. ఆర్టీజీ సెంటర్ ఊతంతోపనిచేస్తే వృద్ధి రేటు 15 శాతమైనా సాధించవచ్చని కితాబు ఇచ్చారు. చంద్రబాబులాంటి విజనరీ సీఎం వుండటం ఆంధ్రప్రదేశ్ ప్రజల అదృష్టమని గవర్నర్ పొగడ్తలతో ముంచెత్తారు.

ఎన్టీఆర్ విగ్రహానికి చంద్రబాబు నివాళులు



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంకటపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి దేవినేని ఉమా, ఎమ్మెల్యే బాలకృష్ణతోపాటు ఎమ్మెల్యే టీడీ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రులు ఎపి బడ్జెట్ సమావేశాలకు వైసీపీ గైర్హాజరు అవడంపట్ల మండిపడ్డారు. ప్రతిపక్షం అసెంబ్లీకి రాకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బాలయ్య మీడియాతో మాట్లాడుతూ ఈనెల 29న ఎన్టీఆర్ సినిమా ప్రారంభిస్తామన్నారు. ఎన్నికల సందర్భంగా తీసే సినిమా కాదని వచ్చే సంక్రాంతికి ఈ సినిమాను విడుదల చేస్తామని బాలయ్య తెలిపారు. ఎన్టీఆర్‌కు మించిన పేరులేదని భావించి ఆ పేరే ఖరారు చేసామని వెల్లడించారు. ఈనెల 31న, ఏప్రిల్ 1న లేపాక్షిలో ఘనంగా ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.


అసెంబ్లీలో ఎమ్మెల్సీల ఆసక్తికర చర్చ



వెలగపూడి, సూర్య బ్యూరో : అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సోమవారం లాబీలో బిజెపి ఎమ్మెల్యేలు, టీడీపీ ఎమెల్సీల మధ్య ఆసక్తికరమైన చర్చసాగింది. లాబీలో బిజెపి ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ, టీడీపీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ ఎదురుపడ్డ సమయంలో వారు ప్రత్యేక హోదాపై ప్రస్తావించారు. ప్రత్యేక హోదా పేరున కాకుండా ఆన్ గోయింగ్ ప్రాజెక్టలకే కొన్ని రాష్ట్రాలను నిధులు కేటాయించామని బిజెపి ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ అన్నారు. మరోవైపు టీడీపీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ బదులిస్తూ ప్రత్యేక హోదాను ఆన్ గోయింగ్ ప్రాజెక్టుగా గుర్తించాలని, రాష్ట్రం నుంచి వెళ్ళిన నిధులనే తిరిగి ఇస్తున్నారన్నారు. తిరిగి ఆకుల సత్యనారాయణ బదులిస్తూ మా గోదావరి నీళ్ళను తీసుకువెళ్ళారని మేము అనగలమని, ఉప ప్రాంతీయ స్థాయిలో ఆలోచనలు సరికాదని వ్యాఖ్యానించారు. టీడీపీలాగా తాము అవాస్తవాలు చెప్పలేమని మరో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అన్నారు. బిజెపి కాళ్ళమీద టీడీపీ నడుస్తుందన్న రీతిలో మాట్లాడుతున్నారని అటుగా వెళుతున్న కళా వెంకట్రావుతో ఎమ్మెల్సీ రాజేంద్ర ప్రసాద్ ప్రస్తావించారు. టీడీపీ నేతలు తమ మనస్సులో మాటను బయటపెట్టారని విష్ణుకుమార్‌రాజు అన్నారు.

చైతన్యవంతుల్ని చేసింది వైఎస్ జగనే


వైసీపీ సీనియర్‌నేత భూమన



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ : ప్రత్యేక హోదా గురించి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి ఒక్కరినీ చైతన్యవంతులను చేసింది వైఎస్ జగన్ ఒక్కరేనని వైసీపీ సీనియర్ నేత భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. తిరుమల వెంకన్న సాక్షిగా ప్రత్యేక హోదా ఇస్తామని మాట ఇచ్చి ఇప్పుడు మాట తప్పుతున్నారని గుర్తుచేశారు. ప్రజల సంక్షేమంపై వైసీపీ పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. కుట్రలు, కుతంత్రాలతో మాయ చేసే స్వభావం చంద్రబాబుదన్నారు. ప్రజలకు అన్యాయం జరిగిన ప్రతిసారి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వ్యక్తి వైఎస్ జగన్ అని తెలిపారు. చంద్రబాబులా మోకరిల్లడం వైఎస్ జగన్‌కు చేతకాదని, ప్రజల సంక్షేమం కోసం ఢిల్లీ నడివీధుల్లో ఆందోళనలు చేపడుతున్నామని చెప్పారు. విభజన హామీలపై తమ ఎంపీలు పోరాడుతూనే ఉంటారని చెప్పారు.

హెూదా బ్రాండ్ అంబాసడర్ వైఎస్ జగన్

వైసీపీ ఎమ్మెల్సీ పిల్లి సుభాష్ చంద్రబోస్



ప్రత్యేక హోదా బ్రాండ్ అంబాసిండర్ వైఎస్ జగన్ అని వైసీపీ ఎమ్మెల్సీ పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. నాలుగేళ్లుగా హోదా కోసం పోరాడుతున్న ఒకే ఒక్క నాయకుడు వైఎస్ జగన్ అని అన్నారు. ప్రత్యేక హోదా కోసం వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా యువభేరీలు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. స్వలాభం కోసమే చంద్రబాబు ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టారని మండిపడ్డారు.

కేంద్ర సాయాన్ని అసెంబ్లీలో వివరిస్తాం

బిజెపి శాసనసభా పక్షనేత విష్ణుకుమార్‌రాజు

విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం చేసిన సహాయాన్ని అసెంబ్లీలో వివరిస్తామని బిజెపి శాసనసభ పక్షనేత విష్ణుకుమార్‌రాజు అన్నారు. గవర్నర్ ప్రసంగంలో ఎపి అభివృద్ధి గురించి చెప్పారని, ఎపి అభివృద్ధికి బిజెపి కట్టుబడి వుందని స్పష్టం చేశారు. హోదా విషయంలో ప్రజలను తప్పు దోవపట్టిస్తున్నారని అసెంబ్లీలో అన్ని విషయాలను తప్పక చర్చిస్తామని ఆయన పేర్కొన్నారు.

తాడోపేడో తేల్చుకోవాల్సిందే



వైసీపీ నేత ఉమ్మారెడ్డి


న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ : ప్రత్యేక హోదా ఇవ్వకుంటే కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి కూడా సిద్ధమేనని వైసీపీ సీనియర్ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. హోదా కోసం పార్లమెంటులో వైసీపీ ఎంపీలంతా పోరాడుతారని, ఈ నెల 21న కేంద్రంపై అవిశ్వాస తీర్మానం పెడతామని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకుంటే ఏప్రిల్ 6న పార్టీ ఎంపీలతా రాజీనామా చేస్తారని తెలిపారు. ఏపీకి ప్రత్యేక హోదా సాధించేవరకు తమ పోరాటం ఆగబోదని, ముఖ్యమంత్రి చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే వైసీపీతో కలిసిరావాలని పిలువునిచ్చారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని పేర్కొన్నారు. హోదా వస్తేనే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయని, యువతకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. ప్రత్యేక హోదాతోపాటు విభజన హామీలన్నింటినీ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యక్తిగత కారణాలతోనే చంద్రబాబు కేంద్రంతో లాలూచీ పడ్డారని మండిపడ్డారు. హోదా కాకుండా కేంద్రం ప్యాకేజీ ఇస్తానంటే చంద్రబాబు ఏం మాట్లాడలేదని గుర్తుచేశారు.

చంద్రబాబు ప్రజలకు క్షమాపణ చెప్పాలి : ధర్మాన ప్రసాదరావు




గవర్నర్ ప్రసంగంలో ప్రత్యేక హోదాను చేర్చడం సంతోషకరమని వైసీపీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లకు చంద్రబాబు తమ దారిలోకి వచ్చినందుకు అభినందనలు అని అన్నారు. హోదా కంటే ప్యాకేజీనే ముద్దని ఇన్నాళ్లు ప్రజలను మభ్యపెట్టినందుకు ప్రజలకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలని ధర్మాన డిమాండ్ చేశారు. దొంగ పేర్లతో నిధులను చంద్రబాబు దోచుకుంటున్నారని, అందుకే కేంద్రాన్ని నిలదీసే ధైర్యం చేయలేకపోతున్నారని విమర్శించారు. విభజన హామీలు అమలు కావాలంటే వైఎస్ జగనే సరైన నాయకుడని, ఆయన నాయకత్వంలో హోదాను సాధించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు.

మోడీని, బాబును ప్రజలు క్షమించరు : ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి



పార్లమెంటు సాక్షిగా ప్రత్యేక హోదా హామీ ఇచ్చారని వైసీపీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. "ఇది ఆంధ్రుల హక్కు. హోదాతోపాటు ఏపీకి అనేక హామీలిచ్చారు. ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. కానీ చంద్రబాబు మాత్రం చాలా అమలైనట్టు చెప్తున్నారు. మోదీ, చంద్రబాబు ఏపీకి తీవ్ర అన్యాయం చేశారు. వాళ్లిద్దరినీ ఏపీ ప్రజలు క్షమించరు. హోదా కోసం పార్లమెంటులో తీవ్ర పోరాటం చేస్తాం. ఈ నెల 21న కేంద్రంపై అవిశ్వాస తీర్మానాన్ని పెడతాం. అప్పటికీ దిగిరాకపోతే ఏప్రిల 6న రాజీనామాలు చేస్తాం. మాకు ఏపీ ప్రయోజనాలే ముఖ్యం. ప్రజలు చంద్రబాబుకు చాలాసార్లు అవకాశం ఇచ్చారు. ఒక్కసారి జగన్‌కు అవకాశం ఇవ్వాలని కోరుతున్నా. కులం, మతం చూడని మహానాయకుడు వైఎస్ఆర్. తండ్రి బాటలోనే తనయుడూ నడుస్తాడనే నమ్మకం నాకుంది. వైఎస్ జగన్‌ను ఆదరించాలని ప్రజలందరినీ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. మెజారిటీ ఎంపీ స్థానాలు మనం గెలుచుకుంటే హోదాను సాధించడం అసాధ్యం కానేకాదు." అని ఆయన పేర్కొన్నారు.

కుంభకర్ణుడు ఆరునెలలే.. కానీ చంద్రబాబు : ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప అప్పారావు



కుంభకర్ణుడు ఆరునెలలు మాత్రమే నిద్రపోతాడు. కానీ చంద్రబాబు గత నాలుగేళ్లుగా నిద్రపోతూనే ఉన్నారని వైసీపీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప అప్పారావు విమర్శించారు. "నాలుగేళ్లలో లోకేశ్‌కు రాష్ట్రంలో తప్ప ఎవరికీ ఉద్యోగం రాలేదు. హోదా వస్తే లక్షలాది మంది యువకులకు ఉద్యోగాలు వస్తాయి." అని పేర్కొన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు నిద్రమత్తు నుంచి బయటకు రావాలిఅని ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ప్రత్యేక హోదా వస్తేనే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయి. వేలకోట్ల రూపాయల పెట్టుబడులు వస్తాయి. హోదాతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని ఆయన పేర్కొన్నారు.

పార్లమెంటు ముందు టీడీపీ ఎంపీల నిరసన


- శ్రీకృష్ణుడి వేషధారణలో చిత్తూరు ఎంపీ శివప్రసాద్
- ఏపీకి ప్రత్యేక హెూదా కోసం డిమాండ్
- ప్లకార్డులు పట్టుకుని నినాదాలు



ఢిల్లీ,సూర్యబ్యూరో: ప్రత్యేక హోదా కోసం టీడీపీ ఎంపీలు పార్లమెంటు ఆవరణలో నిరసనకు దిగారు. సోమవారం చిత్తూరు ఎంపీ, టీడీపీ నేత శివప్రసాద్ మరోసారి వినూత్న వేషధారణలో రాష్ట్ర హోదా కోసం చేస్తున్న ఆందోళనలో పాల్గొన్నారు. శ్రీకృష్ణుడి వేషధారణలో పార్లమెంటు ముందు దర్శనమిచ్చారు. తలపై కిరీటం పెట్టుకున్న ఆయన చేతిలో పిల్లన గ్రోవి పట్టుకున్నారు. పార్లమెంటు రెండో దశ బడ్జెట్ సమావేశాలు నేడు మొదలైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రత్యేక రాష్ట్ర హోదా సాధన కోసం టీడీపీ ఎంపీలు మళ్లీ ఉద్యమ బాట పట్టారు. పార్లమెంటు ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామన్న హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యేలు తప్పక సభకు హాజరుకావాలి

ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి, సూర్య బ్యూరో : అసెంబ్లీ సమావేశాలకు ఎమ్మెల్యేలందరూ ఖచ్చితంగా హాజరుకావల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. ఎమ్మెల్యేలు ఎవ్వరూ ప్రైవేటు కార్యక్రమాలను పెట్టుకోవద్దని సూచించారు. అసెంబ్లీ వాయిదా అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రులు, వ్యూహ కమిటీ సభ్యులతో తన ఛాంబర్‌లో సమావేశమయ్యారు. సభలో ప్రతిపక్షం లేదని సమావేశాలను తేలికగా తీసుకోవద్దని ఎమ్మెల్యేల హాజరు బాధ్యతను ఇన్‌ఛార్జి మంత్రులు తీసుకోవాలని చంద్రబాబు సూచించారు. సభలో ఎమ్మెల్యేలు మంత్రులు పూర్తి అవగాహనతో మాట్లాడాలని ఆయన సూచించారు.

17 రోజులపాటు ఎపి అసెంబ్లీ సమావేశాలు



వెలగపూడి, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలు 17 రోజులపాటు జరగనున్నాయి. గవర్నర్ ప్రసంగం అనంతరం సభ వాయిదాపడ్డాక సహాపతి కోడెల శివప్రసాదరావు అధ్యక్షతన బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బిఎసి) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఈనెల 28 వరకు అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించారు. దీంతో మొత్తం 17 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈనెల 9, 10, 11, 17, 18, 24, 25 తేదీలలో సభకు సెలవులుగా నిర్ణయించారు. మంగళ, బుధవారాల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 8న ఉదయం 11.30 గంటలకు సభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. 9, 10, 11 తేదీలలో అసెంబ్లీకి సెలవులు కావడంతో 12 నుంచి 15 వరకు బడ్జెట్‌పై చర్చ జరిపేందుకు నిర్ణయించారు. 16 నుంచి 27 వరకు శాఖల వారీగా కేటాయింపులపై చర్చ చేపట్టనున్నారు. 28న ద్రవ్య వినిమయ బిల్లుతో అసెంబ్లీ సమావేశాలు ముగుస్తాయి.

వైసీపీకి సంపూర్ణ మద్దతు : మధు



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ : ప్రత్యేక హోదా కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఎప్పుడు ఉంటుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు తెలిపారు. దేశ రాజధానిలో జరుగుతున్న వైసీపీ మహాధర్నాలో ఆయన పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ “బీజేపీకి పోయేకాలం వచ్చింది. అందుకే విజభన హామీలు అమలు చేయడం లేదు. ప్రత్యేక హోదా అంటే ప్యాకేజీనే మంచిదంటూ కేంద్రం అడుగులకు చంద్రబాబు నాయుడు మడుగులొత్తుతున్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని ఎలా పోరాడామో, హోదా సాధన కోసం అలాగే పోరాడదాం. అని పిలుపునిచ్చారు.

తాడో పేడో తేల్చుకోవాలి : కె.రామకృష్ణ



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ : ఏపీకి ప్రత్యేక హోదాపై కేంద్రంతో తాడోపేడో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వ్యాఖ్యానించారు. వైసీపీ మహాధర్నాలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీ సమావేశాలు వాయిదా వేసి ఢిల్లీకి రావాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ఇంత జరుగుతుంటే చంద్రబాబు అసెంబ్లీలో ఉండటం సరికాదని రామకృష్ణ అభిప్రాయపడ్డారు. వైసీపీ పోరాటాన్ని తాను అభినందిస్తున్నానని, టీడీపీ ఎంపీలు కూడా రాజీనామాలకు సిద్ధం కావాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రతిపక్ష పాత్రను మేమే పోషిస్తాం




ఎపి సమాచార శాఖా మంత్రి కాల్వ శ్రీనివాసులు

అమరావతి, సూర్య బ్యూరో : వైసీపీ ఎమ్మెల్యే చట్టసభలను అపహాస్యం చేస్తున్నారని ఎపి సమాచార శాఖా మంత్రి కాల్వ శ్రీనివాసులు మండిపడ్డారు. సభలో ప్రతిపక్ష ప్రాను కూడా తామే పోషిస్తామని చెప్పారు. సోమవారం అసెంబ్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రెవెన్యూ లోటుతో ఆదాయం లేక ఇబ్బందిపడుతూ బాధ్యతగా ప్రభుత్వాన్ని నడిపిస్తున్న తీరు దేశానికే ఆదర్శమని అన్నారు. చంద్రబాబు 29 సార్లు ఢిల్లీ వెళ్ళి రాష్ట్ర సమస్యలపై అభ్యర్థించారని వివరించారు. గవర్నర్ ప్రసంగంలోని అంశాలపై రెండు రోజులపాటు సభలో చర్చ వుంటుందని 8న ఉభయ సభల్లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు మంత్రి కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు.

ప్రతిపక్షం హాజరుకాకపోవడం బాధాకరం

టీడీపీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్



విజయవాడ, సూర్య బ్యూరో : పాదయాత్రకంటే అసెంబ్లీ ఎంతో గొప్పదని ప్రతిపక్ష వైసీపీ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడం బాధాకరమని టీడీపీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. పాదయాత్రకంటే అసెంబ్లీ సమావేశాలకు సభ్యులు హాజరై వుంటే ప్రజలకు అభినందించేవారని, వైసీపీ తీరును తాను తీవ్రంగా ఖండిస్తున్నాని డొక్కా అన్నారు. ఎపి అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం అద్భుతంగా వుందని, చంద్రబాబు విజన్ డాక్యుమెంట్ చాలా చక్కగా చెప్పారని ఈ సందర్బంగా డొక్కా మాణిక్యవరప్రసాద్ పేర్కొన్నారు.

అమిత్ షా పిలుపుతో ఢిల్లీకి యనమల



అమరావతి, సూర్య బ్యూరో : కేంద్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన నిధులపై చర్చించేందుకు ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు సోమవారం ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు. మంత్రి యనమల ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి సుజనాచౌదరి, ఎంపి రామ్మోహన్ నాయుడు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు కుటుంబరావు బృందంగా బయలుదేరి వెళ్ళారు. ఇటీవలే ముఖ్యమంత్రి చంద్రబాబుకి అమిత్‌షా ఫోన్ చేసి విభజన హామీలపై చర్చించేందుకు ఢిల్లీ రావాలని, ఈనెల 5న చర్చిద్దామని కోరడంతో యనమల బృందం ఢిల్లీకి బయలుదేరింది.

సంపాదకీయం

editpage@suryaa.com

“ తాజాగా రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఒక ప్రైవేట్ రంగ బ్యాంకు రుణాలపై వడ్డీ రేట్లను పెంచాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) తన ఒక సంవత్సరం ఎంసిఎల్ఆర్ లేదా నిధుల ఆధారిత రుణం మార్జినల్ వ్యయం రేటును 7.95 శాతం నుంచి 8.15 శాతానికి హెచ్చించింది. రెండు, మూడు సంవత్సరాల రుణాలపై వడ్డీ రేట్లను కూడా అదే రీతిలో ఎస్‌బిఐ పెంచింది. ప్రభుత్వ రంగ బ్యాంకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి), ప్రైవేట్ రంగ బ్యాంకు ఐసిఐసిఐ కూడా స్టేట్ బ్యాంక్ బాటను అనుసరించాయి. అయితే, అదే స్థాయిలో కాదు. ఎంసిఎల్ఆర్‌లకు లోపు బ్యాంకులు రుణాలు ఇవ్వజాలవు. మామూలుగా అనుసరించే పద్ధతికి భిన్నంగా స్టేట్ బ్యాంక్ ఎంసిఎల్ఆర్‌లలో పెరుగుదలకు ముందు ఒక మంచి పని చేసింది. డిపాజిట్ రేట్లను ఎస్‌బిఐ క్రితం వారం హెచ్చించింది. తన రీటైల్ టెర్మ్ డిపాజిట్ రేట్లను ఎస్‌బిఐ 50 పర్సంటేజ్ పాయింట్ల మేర అంటే 0.15 శాతం మేర పెంచింది. అయితే, అలా వ్యవహరించింది బ్యాంకులు మాత్రమే కాదు. గత సెప్టెంబర్ నుంచి పది సంవత్సరాల భారత ప్రభుత్వ బాండ్లపై రాబడి రమారమి 6.5 శాతం నుంచి 7.75 శాతం వరకు పెరిగింది. ఇంకా కచ్చితంగా చెప్పాలంటే అవి సావరిన్ రుణాలపై వడ్డీ అన్న మాట. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య సరఫరా కట్టడికి ఎటువంటి చర్యలూ తీసుకోనప్పుడే అది జరగడం విశేషం. రిజర్వ్ బ్యాంక్ రెపో రేటు లేదా రుణ రేటు యథాతథంగా ఆరు శాతంగా ఉండిపోయింది. ”

ఊర్ధ్వముఖంగా రుణాల వడ్డీ రేట్లు

ఫిక్స్‌డ్ డిపాజిట్లు లేదా పొదుపు ఖాతాలపై వడ్డీ రేట్లను పెంచడానికి ఎప్పుడు విముఖంగా ఉంటుండే బ్యాంకులు తాము ఇచ్చే రుణాలపై వడ్డీ రేట్లను పెంచేందుకు అమిత ఉత్సాహం ప్రదర్శిస్తుంటాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్లు, పొదుపు ఖాతాలపై వడ్డీ రేట్లను పెంచినట్లయితే ఆ ఖాతాదారులకు ఒక విధంగా ప్రోత్సాహకంగా కూడా ఉంటుంది. కాని బ్యాంకులు ఆ పని చేయడానికి వెనుకాడుతుంటాయి. తమ తమ బ్యాంకులలో ఆ ఖాతాల నిర్వహణ వ్యయం లేదా సర్వీస్ చార్జీలు అధికంగా ఉంటుంటాయని అవి ఇందుకు కారణంగా చెబుతుంటాయి. అందుకే అవి అవకాశం వచ్చినప్పుడల్లా రుణాల వడ్డీ రేట్లను పెంచేందుకు సిద్ధం అవుతుంటాయి. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ) తమ ద్రవ్య పరపతి విధానాన్ని ప్రకటించిన సందర్భంలో రెపో రేట్లు, రివర్స్ రెపో రేట్లు తగ్గించి బ్యాంకులకు ఉపశమనం కలిగించినా అవి ఆ ప్రయోజనాన్ని ఖాతాదారులకు బదలీ చేయవు. ఆర్‌బిఐ వివిధ సందర్భాలలో వాటిని ఆ విషయంలో హెచ్చరించినా వాటి వైఖరి మారడం లేదు.

తాజాగా రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఒక ప్రైవేట్ రంగ బ్యాంకు రుణాలపై వడ్డీ రేట్లను పెంచాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) తన ఒక సంవత్సరం ఎంసిఎల్ఆర్ లేదా నిధుల ఆధారిత రుణం మార్జినల్ వ్యయం రేటును 7.95 శాతం నుంచి 8.15 శాతానికి హెచ్చించింది. రెండు, మూడు సంవత్సరాల రుణాలపై వడ్డీ రేట్లను కూడా అదే రీతిలో ఎస్‌బిఐ పెంచింది. ప్రభుత్వ రంగ బ్యాంకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి), ప్రైవేట్ రంగ బ్యాంకు ఐసిఐసిఐ కూడా స్టేట్ బ్యాంక్ బాటను అనుసరించాయి. అయితే, అదే స్థాయిలో కాదు. ఎంసిఎల్ఆర్‌లకు లోపు బ్యాంకులు రుణాలు ఇవ్వజాలవు. మామూలుగా అనుసరించే పద్ధతికి భిన్నంగా స్టేట్ బ్యాంక్ ఎంసిఎల్ఆర్‌లలో పెరుగుదలకు ముందు ఒక మంచి పని చేసింది. డిపాజిట్ రేట్లను ఎస్‌బిఐ క్రితం వారం హెచ్చించింది. తన రీటైల్ టెర్మ్ డిపాజిట్ రేట్లను ఎస్‌బిఐ 50 పర్సంటేజ్ పాయింట్ల మేర అంటే 0.15 శాతం మేర పెంచింది. అయితే, అలా వ్యవహరించింది బ్యాంకులు మాత్రమే కాదు. గత సెప్టెంబర్ నుంచి పది సంవత్సరాల భారత ప్రభుత్వ బాండ్లపై రాబడి రమారమి 6.5 శాతం నుంచి 7.75 శాతం వరకు పెరిగింది. ఇంకా కచ్చితంగా చెప్పాలంటే అవి సావరిన్ రుణాలపై వడ్డీ అన్న మాట. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య సరఫరా కట్టడికి ఎటువంటి చర్యలూ తీసుకోనప్పుడే అది జరగడం విశేషం. రిజర్వ్ బ్యాంక్ రెపో రేటు లేదా రుణ రేటు యథాతథంగా ఆరు శాతంగా ఉండిపోయింది.

పైన పేర్కొన్న ధోరణలు ఒక సాధారణ వాస్తవాన్ని సూచిస్తున్నాయి. వడ్డీ రేట వలయం మారిపోయింది. అయితే, ఇది ఒక్క భారతదేశం విషయంలోనే నిజం కాదు. ప్రపంచవ్యాప్తంగా అది చోటు చేసుకుంది. సెప్టెంబర్ నుంచి పది సంవత్సరాల అమెరికన్ ట్రెజరీ బాండ్లపై రాబడి కూడా 2.1 శాతం నుంచి 2.9 శాతానికి పెరిగాయి. యూరోపియన్ యూనియన్ నుంచి నిష్క్రమించాలని (బ్రెగ్జిట్‌కు) యునైటెడ్ కింగ్‌డమ్ వోటు వేసిన కొద్ది కాలానికే 2016 జూలైలో ఆ రాబడి 1.4 శాతం కనిష్ఠ స్థాయికి పడిపోయిన విషయం ఈ సందర్భంగా ప్రస్తావనార్హం. అత్యల్ప వడ్డీ రేట్ల హయాం ముగిసినట్లుగా పరిగణించవచ్చు. 2008లో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం నెలకొన్నప్పుడు ప్రధాన సెంట్రల్ బ్యాంకులు ద్రవ్య ఉద్దీపన చర్యలకు ఒడిగట్టాయి కదా.

మన దేశంలో పెద్ద నోట్ల చలామణీ రద్దు ప్రకటన అనంతరం అటువంటి పరిస్థితినే చూశాం. రద్దు అయిన రూ. 500, రూ. 1000 కరెన్సీ నోట్లతో బ్యాంకులలో డిపాజిట్లు వెల్లువెత్తాయి. ద్రవ్య సరఫరా ఒక్కుమ్మడిగా పెరగడంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2016 నవంబర్ 1 నుంచి 2017 నవంబర్ 1 మధ్య కాలంలో తన ఒక సంవత్సరం ఎంసిఎల్ఆర్‌ను 8.90 శాతం నుంచి 7.95 శాతానికి తగ్గించింది. ఇప్పటి ఎస్‌బిఐ ఎంసిఎల్ఆర్‌లు కూడా 2016 డిసెంబర్ నాటి కన్నా 0.7 నుంచి 0.75 పర్సంటేజ్ పాయింట్లు తక్కువగా ఉన్నాయి. రుణ గ్రహీతలకు సంబంధించిన అటువంటి తక్కువ రేట్లు అనర్థదాయకం. పొదుపు ఖాతాదారులకు, ముఖ్యంగా నిర్దిష్ట ఆదాయం ఉండే వ్యక్తులకు కూడా మేలు చేసేవి కావు.


అయితే, ఆర్థిక వ్యవస్థ క్రమంగా పుంజుకుంటున్న సూచనలు కనిపిస్తున్నప్పుడు అధిక వడ్డీ రేట్లు ఆర్థిక వ్యవస్థకు శ్రేయదాయకం కావని వాదించేవారూ ఉన్నారు. చమురు ధరలు ఊర్ధ్వముఖంగా సాగుతుండడంతో ఆ అధిక వడ్డీ రేట్లు లాభాల మార్జిన్‌లను కుదించడమే కాకుండా వినియోగదారుల సెంటిమెంట్‌ను కూడా దెబ్బ తీస్తాయి. బ్యాంకుల రుణానికి డిమాండ్ తిరిగి పెరుగుతున్న సూచనలు సైతం కనిపిస్తున్నాయి. నిధుల కొరత, కనీస మద్దతు ధరలకు సంబంధించి రైతులను ఆకర్షించేందుకు ఎన్నికల సమయంలో చేసే ప్రకటనలు ఇటువంటి సందర్భాలలోనే బాధ కలిగిస్తాయి. ప్రైవేట్ రంగం రుణాలను ఇబ్బడిముబ్బడిగా పెంచడం, ద్రవ్య విధానం కట్టడి ద్వారా ఆహార ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేలా రిజర్వ్ బ్యాంక్‌పై ఒత్తిడి తీసుకురావడం ద్వారా వడ్డీ రేట్లు అసలు కావలసిన స్థాయిని మించి పెరిగిపోయే ప్రమాదం ఉంది.

ఆ మూడు బ్యాంకుల తాజా నిర్ణయం దేశంలో ఆటోమొబైల్, నిర్మాణ రంగాలను కలవరపరుస్తోంది. ఆ నిర్ణయం గృహ రుణాల వినియోగదారులపై రుణ భారాన్ని పెరగడమేగాక, కొత్తగా ఇళ్ల కొనుగోళ్ల అవకాశాలను తగ్గిస్తుందని నిర్మాణ రంగంలోని నిపుణులు అంచనా వేస్తున్నారు. దేశవ్యాప్తంగా మంద కొడిగా ఉన్న రియల్ ఎస్టేట్ రంగం పురోగమించాలంటే మరింతగా వడ్డీ రేట్లు తగ్గవలసిన అవసరం ఉన్నదని రియల్టర్లు వాదిస్తున్నారు. వాస్తవానికి గత కొన్ని సంవత్సరాలుగా నిర్మాణ రంగం తీవ్ర నిరాశలో మునిగిపోయి ఉంది. బ్యాంకులు ఇప్పుడు రుణాలపై వడ్డీ రేట్లను పెంచడం రుణ గ్రహీతలతో పాటు రియల్ ఎస్టేట్ నిర్వాహకులను కుంగదీస్తుందని రియల్టీ రంగం విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ఇళ్లకు రుణాలపై వడ్డీ రేట్లను తగ్గిస్తే మంచిదని వారు అంటున్నారు.

గులాబీ బాస్ ‘తృతీయం’ వెనుక?

ఎం. రామ్‌గోపాల్, హైదరాబాద్

- నిజంగానే జాతీయ రాజకీయాలపై కేసీఆర్ మనసు?
- కేటీఆర్‌ను తెలంగాణ సిఎంను చేసే ఎత్తుగడా?
- ఇటీవలే థర్డ్ ఫ్రంట్ తెరపైకి తెచ్చిన చంద్రబాబుకి చెక్?
- చంద్రబాబు కూటమికి చెక్ చెప్పే ప్రయత్నం?
- తెరవెనుక ఉండి తతంగం నడిపిస్తున్న కమలం?



జాతీయ రాజకీయాల్లో ఎంట్రీ ఇవ్వాలన్న తన అంతరంగాన్ని బైట పెట్టుకున్నారు. తెలంగాన ముఖ్యమంత్రి కేసీఆర్. ఇందుకు అనుగుణంగానే దేశ రాజకీయాల్లో ప్రబలమైన మార్పు రావాల్సి ఉందని, అటు కాంగ్రెస్, ఇటు భారతీయ జనతా పార్టీ రెండు జాతీయ పార్టీలని బొంద పెట్టి.. సరికొత్త ప్రత్యామ్నాయం ఆవిర్భవించాలని ఆకాంక్షిస్తు రెండు రోజుల పాటు వరుస మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నిల దీస్తూనే రెండూ పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నాయంటూ ఏకి పారేసారు. కేంద్రంలో ఒకరు పోతే ఒకరు అంటూ అధికారం పంచుకోవటం తప్ప ప్రజలకు ఉపయోగపడింది ఏమీ లేదని ఈ పోకడ మారాలంటే దేశానికి జాతీయ పార్టీల పీడ విరగడ అయ్యి ప్రాంతీయ పార్టీల హవా కొనసాగాల్సిందేనన్న భావనని పదే పదే వ్యక్తం చేసారు.

అయితే రాష్ట్ర రాజకీయాలను పూర్తిగా తన పుత్రరత్నానికి అప్పగించి గతంలో చంద్రబాబులా ఢిల్లీలో చక్రం తిప్పేందుకు కేసీఆర్ గత కొంతకాలంగా ఏర్పాటు చేసుకుంటున్నట్లు కథనాలు వచ్చినా ఎప్పటికప్పుడు వాటిని ఆ పార్టీ వర్గాలు కొట్టిపారేస్తూనే వున్నారు. దేశంలోనే అధిక ధనవంత రాష్ట్రం అని తమకు జాతీయ రాజకీయాలతో పనేముంటుందన్న తీరుగా ఆ పార్టీ నేతలు సైతం వ్యవహరించారు ఇన్నాళ్లు. ఈయితే ప్రగతి భవన్‌లో శనివారం జరిగిన సమావేశంలో.. కేసీఆర్ మాట్లాడిన మాటల తీరు చూస్తుంటే దేశ రాజకీయాల్లో సమూల మార్పు తీసుకువచ్చేందుకు అవసరమైతే తనే చొరవ తీసుకుని నడిపిస్తా అంటూ కుండ బద్దలు కొట్టడం సర్వత్రా చర్చనీయాంశమైంది. కేసీఆర్. గత 70ఏళ్లలో 64ఏళ్లు పాలించిన కాంగ్రెస్, బీజేపీలతో దేశానికి ఒరిగిందేమీ లేదని.. ప్రాంతీయ శక్తులు ఏకమవ్వాల్సిన సమయం మళ్ళీ ఆసన్నమైందని చెప్తుండటంతో కేసీఆర్ తాజా వైఖరి తెలంగాణలోనే కాక దేశవ్యాప్తంగా కొత్త చర్చను లేవదీసే అవకాశముంది.

దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బీజేపీ దండయాత్ర అప్రతిహతంగా సాగుతున్న క్రమంలో కేసీఆర్ చక్రం ఢిల్లీలో ఎంత మేరకు తిరుగుతుందన్న ప్రశ్నలు సైతం వినిపిస్తున్నాయి. పటిష్టమైన వాక్చాతుర్యం, స్పష్టమైన రాజకీయ మేథస్సు, ప్రత్యేక రాష్ట్ర సాధన కలను సాకారం చేసిన అనుభవం కలిగిన కేసీఆర్‌కి ఏదైనా సాధ్యమేనన్న నమ్మకాలున్నప్పటికీ అవి ఎంత వరకు ఫలిస్తాయన్నది ప్రశ్నార్థకమే. అయితే కేసీఆర్ ఏకంగా ఢిల్లీ గద్దనే దడ దడలాడించాలను కుంటు న్నాడా? కాంగ్రెస్,బీజేపీలను లక్ష్యంగా ప్రకటించిన కేసీఆర్ ఎవరితో దోస్తీ చేయబో తున్నాడు? దేశ రాజకీయాల్లో చక్రం తిప్పడానికి తెలంగాణ ముఖ్య మంత్రి దగ్గరున్న వ్యూహమేంటి? దేశం మేలుకోసం కేసీఆర్ మమతా బెనర్జీని కలువుకుంటారా? లాలూతో దోస్తీ చేస్తారా? లెఫ్ట్ పార్టీలతో రైట్ రైట్ అంటారా? కేజ్రీవాల్ని కౌగిలించుకుంటారా? తమిళనాడులో పుట్టుకొస్తున్న కొత్త రాజకీయ శక్తులకు తానే డైరెక్టర్‌గా మారబోతున్నాడా? ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో జగ న్, పవన్‌లతో ఉంటారా? లేకపోతే చంద్రబాబుతో చెట్టాపట్టాలేసు కుంటాడా? అనే విషయాలపై ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. దేశంలో రాజకీయంగా మార్పు తీసుకురావడంలో కాంగ్రెస్, బీజేపీ విఫల మయ్యాయని, కాబట్టి కొత్త ఫ్రంట్ ఆవశ్యకత ఉందని కేసీఆర్ చేసిన వ్యాఖ్యల వెనుక ఉద్దేశ్యం ఏమిటి? నిజంగానే ఆ ఫ్రంట్ సాధ్యమా? గత అనుభవాల దృష్ట్యా ఫ్రంట్ ఎన్నాళ్లు మనగలుగుతుంది? అందులో ఎవరెవరు ఉంటారు? నిజంగా దక్షిణాదిని నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇతర ప్రజా సంబంధ కారణాలతోనే మోడీపై గొంతు పెంచుతున్నారా? అనే చర్చ పెద్ద ఎత్తున సాగుతోంది. ఈ క్రమంలో కేసీఆర్ చేస్తున్న ప్రకటనలు చూస్తూంటే అసలు ఈ వ్యవహారంపైనా అనేక అనుమానాలు ఇప్పుడు రాజకీయ పరిశీలకులలో వినిపిస్తున్నాయి. కాంగ్రెస్, బీజేపీలు దేశంలో గుణాత్మకమైన మార్పులు తేవడంలో విఫలమయ్యాయి అందుకోసం పక్కాగా ప్రత్యామ్నాయం అవసరం. దీనికోసం నేనే తొలి అడుగు ను అవుతాను అని కేసీఆర్ చెపుతున్నా ఎక్కడినుంచి మొదలు పెడతారు? ఎలా మొదలు పెడతారన్న విషయాల్లో స్పష్టత లేదని ఆయన అంగీ కరిస్తుండటం విశేషం. 48 ఏండ్ల వయసులో తెలంగాణ ఉద్యమాన్ని తెరమీద కు తెచ్చి విజేత్‌గా నిలబడ్డా. ఇప్పుడు కూడా నా వయస్సు 64 ఏళ్లు, నాకు ఆరోగ్యం, దేవుడు సహకరిస్తే ఖచ్చితంగా దేశ రాజకీయాల్లో చక్రం తిప్పుతా అంటూ చేస్తున్న ప్రకటనలు కేసీఆర్ కు ప్రధాని కావాలనే ఆలోచన వచ్చిందా అనే అనుమానాలు రాజకీయ వర్గాలలో వ్యక్తమవుతున్నాయి.

అయితే రాష్ట్రంలో కేవలం 9-10 సీట్లు గెలుచుకుని ప్రధాని పదవికి కన్నేసే పరిస్తితి ఉండబోదని, అలా అయితే మమతా బెనర్జీలాంటి పలు పార్టీల అధినేతలు తమతో టచ్‌లో ఉన్నట్లు చెపుతున్నా, ఆ ఆపార్టీలు ఈ సారి ఎన్నికలలో 30 సీట్ల వరకు గెలుచుకునే పక్షంలో పరిస్థితి తారుమారు అయ్యే అవకాశాలు లేకపోలేదన్నది మరికొందరి వాదన.

అయితే ఆంధ్రప్రదేశ్ విభజనానంతరం దోస్తీ కట్టి గత ఎన్నికలలో గెలుపొంది, అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ అధికారం పంచుకుంటున్న తెలుగుదేశం, బిజెపి పార్టీల మధ్య విభజన అంశాలే పెద్ద అగాధాన్ని సృష్టించాయి. ప్రత్యేక హోదాను ఇస్తామంటూ ఎన్నికలలో ప్రకటించిన ప్రధాని మోడీ అధికారం అందుకోగానే 14వ ఆర్థిక సంఘ సిఫార్సలును మెరచూపి, హోదా లేదంటూ ప్రత్యేక ప్యాకేజిని తెరపైకి తీసుకువచ్చింది. అయితే విభజన హామీలతో పాటు ప్యాకేజీ కింద భారీగా నిదులు అందిస్తామని చెప్పుకున్నా నిధులందక రాష్ట్రం అల్లాడిపోతోంది. దీంతో తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్రముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వంపై తిరగబడినంత పని చేసారు. విభజన హామీలు, ప్రత్యేక హోదా కోసమంటూ ఆ పార్టీకి చెందిన ఎంపీలు పార్లమెంటును స్థంభింప చేస్తున్నారు. ఈక్రమంలోనే తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు మరో మారు తృతీయ ఫ్రంటును తెరపైకి తీసుకువచ్చారు. దీంతో గత కొంతకాలంగా తెలుగుదేశం పార్టీ ఫ్రంట్ గురించి దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ పార్టీల నేతలతో మాట్లాడుతోంది. దీనికి తోడు చంద్రబాబే తనకు రాజకీయ ఆదర్శమంటూ ఇటీవలే రాజకీయాల్లోకి వచ్చిన కమల్ హాసన్‌తో పాటు డిఎంకె అధినేత స్టాలిన్‌లు కూడా ఆగ్రహంతో ఉన్నారు. కానీ చంద్రబాబు కంటే ముం దే, చక్రం తిప్పాలనే ఆలోచన కేసీఆర్‌కి కలిగించడంలో కొన్ని ప్రధాన శక్తుల పాత్రలేకపోలేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్ వ్యతిరేక శక్తులతో థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు చేసేం దుకు ఆయన జార్ఖండ్ ముక్తి మోర్చా అధినేత శిబుసోరెన్, డీఎంకే అధినేత స్టాలిన్, సమాజ్‌వాది పార్టీ అఖిలేష్ యాదవ్, జేడీఎస్ కుమారస్వామి తదితరు లతో సంప్రదింపులు జరిపారని తెలుస్తోంది. అయితే ఈ ఫ్రంట్‌లో చంద్రబాబు కూడా ఉంటారని కేసీఆర్ అభిప్రాయర వ్యక్తం చేయటం వెనుక కూడా రాజకీయాంశాలుండి ఉంటాయని వినిపిస్తోంది.

కాగా దేశవ్యాప్తంగా బీజేపీ ఆయా రాష్ట్రాలకు విస్తరిస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణలో తమకు చెక్ పెట్టవద్దనే భయంతో కేసీఆర్.. మోడీపై విమర్శలు చేస్తున్నారని బీజేపీ చెబుతున్నప్పటికీ కేసీఆర్‌ని ముందుంచి భారతీయ జనతా పార్టీ పెద్దలే తెరవెనుక ఉండి ఈ తతంగాన్ని నడిపిస్తోందన్న వాదనలూ వినవస్తున్నాయి. దీనికి ప్రధాన ఉద్దేశం చంద్రబాబు నాయుడు అందుకున్న తృతీయ ప్రత్యామ్నాయాన్ని భగ్నం చేయటమేనన్న వ్యూహం కూడా ఉన్నట్లు కనిపిస్తోందని ఆ వర్గాలు చెపుతున్నాయి. ఓవేళ బిజెపి, కాంగ్రెస్ పార్టీయేతర పార్టీల న్నీ ఏకమై కూటమిని ఏర్పాటు చేసుకున్నా, దేశ వ్యప్తంగా అధిక రాష్ట్రంలలో అధికారం ఉన్న పార్టీగా అటు తిప్పి, ఇటు తిప్పి చివరికి ఆయా పార్టీలను ఒప్పించి అధికారాన్ని అందుకునేలా బిజెపి చెంతకు రప్పించుకోవటమే కమలనాథుల వ్యూహమనిపిస్తోంది. లేని పక్షంలో ప్రధానంగా ప్రబుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చేందుకు, ప్రధానంగా కాంగ్రెస్ సంప్రదాయ ఓట్లకు మరింత గండీ కొట్టించే పనిని ఫ్రంట్‌తో చేయించి, చివరకి బీజేపీ లాభపడేలా చూడాలన్నది ఆ పార్టీ అధినేతలు భావిస్తూ, కేసీఆర్‌తో కొత్త ఫ్రంట్ ప్రతిపాదన తీసుకు వచ్చి, విపక్షాలను చీల్చే పనిలో పడినట్లు సామాజిక మీడియాలో వ్యాఖ్యలు వినవస్తున్నాయి. ఏది చేసినా పక్కా స్కెచ్‌తో ముందుకు వచ్చే కేసీఆర్ ఇంతగా స్పష్టత ఇచ్చారంటే అలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జోరందుకున్నట్లు స్పష్టమవుతోంది.

మేధావులు, సీనియర్ పాత్రికేయులు, ఎకనామిస్ట్‌లు ఇలా ఎంతోమందితో ఢిల్లీ స్థాయిలో తాను చర్చించినట్లు కేసీఆర్ చెప్పడం థర్డ్ ఫ్రంట్ ఊహాగానాలకు బలం చేకూర్చినట్లయింది. భావ సారూప్యత ఉన్న పార్టీలతో సంప్రదింపులు కొనసాగుతున్నాయని కేసీఆర్ స్పష్టం చేశారు. ఇంతదాక వచ్చినాక ముసుగేసుకొని ముందుకెళ్తామా... బాదాప్తా మోదీని కలిసే ముందుకెళ్తా అని ఆయన చెప్పడం కోసమెరువు. ఇదే నిజమైతే, రానున్న ఎన్నికలలో బిజెపితో పోత్తు లేకున్నా, తెరాస, తెలుగుదేశంతో సహా పలు పార్టీలు ఆ పార్టీకీ మద్దతీయటం ఖాయంగా కనిపిస్తోంది. మరి ఏం కానుందో చూడాలి.

బిజెపి నేతలూ! కృష్ణమ్మను దరి చేరనీయరా?

సత్య ఎం.వి.ఎస్ – హైదరాబాద్
833011972

- ఆల్మట్టి ఎత్తు పెంచేస్తామంటూ యడ్యూరప్ప ప్రకటనలు
- రాయలసీమ అన్యాయమవుతుందన్న నేతలెక్కడ?
- కమలనాథులపై సామాజిక మీడియా ఆగ్రహం
- పట్టిసీమ ఉందని కృష్ణా నదిని వద్దందామా?
- కర్నాటకకు నదిని దానం ఇచ్చేద్దామా అంటూ సెటైర్లు



ఇటీవల కొంత కాలంగా రాష్ట్రాల మధ్య నదుల నీటి వాటాలకు సంబంధించి జరుగుతున్న పోరాటాలకు చెక్ చెబుతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రాల మధ్య జలజగడాలు జాతీయ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నందున ఇక నీటి వాట పంపాల కోసం ప్రత్యేకంగా ట్రైబ్యునళ్లు ఉండవని, దేశమంతా ఒకే ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తామని కేంద్ర జలవనరుల శాఖ సహాయ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ప్రకటించారు. ఇందుకు అనుగుణంగా ప్రస్తుత కేంద్ర బడ్జెట్ సమావేశాల్లోనే దేశంలోని నదులన్నీ ఒకే ట్రైబ్యునల్ పరిధిలోకి వచ్చేలా బిల్లును ఆమోదించేందుకు రంగం సిద్ధం చేస్తున్నమని వెల్లడించారు. జల వివాదాలకు అంతం పలకడం, కోర్టుల వెలుపల పరిష్కారాలే లక్ష్యంగా ఈమేరకు ఇటీవల హైదరాబాద్‌లో రాష్ట్రాల జలవనరుల మంత్రులతో జరిగిన సమీక్షలో చర్చించారు. దక్షిణాది రాష్ట్రాల జలవివాదాల పరిష్కారానికి రోడ్ మ్యాప్ పరిశీలించారు. జలవివాదాలకు చరమగీతం పాడటం, కోర్టులు, ట్రై బ్యునళ్ల వల్ల జరుగుతున్న కాలయాపన, వృథా ఖర్చు అంతమంగా ప్రాజ క్టుల వ్యయం అనేక రెట్లు పెరిగిపోతుండటంపైనా ఆవేదన వ్యక్తం చేసారు. ఏళ్ల తరబడి జాప్యం వల్ల సమస్య మరింత జఠిల మవుతుందని, సమస్య ఎంత త్వరగా పరిష్కారై మెతే అంత త్వరగా అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశా రు. రాష్ట్రాలలో సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు పెంచుతామని, నాబార్డు వంటి సంస్థలు, లేదా ప్రపంచ బ్యాంకు నుంచి నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ సదస్సులో చేసే తీర్మానాలతో జల వివాదాల పరిష్కారం దిశగా రోడ్ మ్యాప్ సిద్ధమవుతుం దని తెలిపారు. సంక్లిష్టమైన వ్యవహారాలను ఇంకా జఠిల చేయొద్దని అధికారులకు చెప్పారు. ఈ వార్తలు వినే వారికి నిజంగానే దేశం కోసం కేంద్ర ప్రభుత్వం ఇంత చేస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వాల నేతలు, నాయకులే అనవర రాద్ధాంతాలు సృష్టిస్తున్నారన్న అపోహ కలగక మానదు. అంతెందుకు తెలుగురాష్ట్రాలకు కృష్ణా నదీ జలాల విషయం గా జరుగుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.

ఇప్పటికే కర్ణాటక పదే పదే ఆల్మట్టితో సహా అనేక ప్రాజక్టుల ఎత్తులను క్రమ క్రమంగా పెంచుకుపోతున్న తరుణంలో కృష్ణానదిలో ఇప్పటికే నీటి కొరత ఏర్పడిందన్నదీ వాస్తవం. దీనికి తోడు మరో మారు కర్ణాటకలోని ఆల్మట్టి ఎత్తు మరింత పెంచుకునేందుకు బ్రిజేష్ ట్రిబ్యూనల్ అనుమతించినందున భవిష్యత్తులో నదిలో దిగువ రాష్ట్రాలకు మరింత నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందన్నదీ వాస్తవం.దీంతో ఇప్పటికే ఇరు తెలుగురాష్ట్రాలలో కృష్ణా ప్రాజెక్టుల్లో నీటి కొరతను అధిగమించాలంటే తప్పని సరిగా గోదావరి నదిపైనే ఆధాపడవలసి వస్తుందన్న భావన ఇరు రాష్ట్రాల అధినేతలలోనూ నెలకొంది. అయితే తాజాగా బిజెపి నేతలు రాయలసీమకు నీళ్లు ఇవ్వడంలేదన్న వాదనలను తెరపైకి తీసుకురావటంతో పాటు అవసరమైతే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసేలా చూస్తామని నినదిస్తుండటంతో ఏపి ప్రజలలో ఆగ్రహావేశాలు పెక్కుబిల్లుతున్నాయి. దీనికి తోడు ఈ మధ్య కాలంలో ఎప్పుడూ రానన్ని నీరు రాయలసీమకు పట్టిసీమ ద్వరా అందించే ప్రయత్నం కూడా జరిగిందన్నదీ కాదనలేని నిజం. ఈ పరిణామాల నడుమ కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తే కృష్ణానది పై నిర్మించిన ఆల్మట్టి ఆనకట్ట ఎత్తును 519 మీటర్ల నుంచి ఏకంగా 524 మీటర్లకు పెంచుతామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ సీఎం యడ్యూరప్ప ప్రకటించారు. అంటే ప్రస్తుతం, 120 టియంసీలుగా ఉన్న డ్యాం కెపాసిటీ, 200 టియంసీ లకు చేరుకుంటుంది... ఇప్పుడున్న పరిస్థితుల్లోనే నీరు మన రాష్ట్రానికి రావాలి అంటే, అక్టోబర్, నవంబర్ అవుతోంది. ఇంకా ప్రాజక్టు ఎతు మరో 5 అడుగులు పెంచితే, నికర జలాలు కాదు సరికదా, మిగిలు జలాలు కూడా ఇరు తెలుగురాష్ట్రాలు అందుకోలేకుండా పోతాయి. అంటే భవిష్య తరాలే కాదు.ఇక కృష్ణా నది అనేది ఒకటి ఉండేది అంటూ ఇప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రజలు కథలుగా చెప్పుకోవాల్సిన పరిస్థితి నెలకొనవచ్చు. అంటే ఆంధ్ర రాష్ట్రానికి తీవ్ర నష్టం వచ్చేలా, ఇలాంటి దారుణమైన నిర్ణయం తీసుకుంది కర్నాటక బీజేపీ అన్నది వాస్తవంగా కనిపిస్తోంది.

న్యూఢిల్లీ: భారత్‌లో ఎయిర్‌టెల్, హువావేలు 5 జీ నెట్‌వర్క్ ట్రైల్ ను విజయవంతంగా నిర్వహించాయి టెలికాం కంపెనీలు ఎయిర్ టెల్, హువావే. గురుగావ్‌లోని మానేసర్ దగ్గర ఉన్న ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో ఈ ట్రయల్స్ నిర్వహించారు. ఇందులో 3 గిగాబైట్ పర్ సెకన్‌కుపైగా డేటా స్పీడ్‌ను సాధించినట్లు ఈ రెండు కంపెనీలు ప్రకటించాయి. 5జీ దిశగా మా ప్రయాణానికి తాజా ట్రయల్స్ చాలా కీలకమైనవి, మన జీవన విధానాన్ని మార్చేయగలిగే శక్తిసామర్థ్యాలు 5జీకి ఉన్నాయని, భారత్‌లో ఈ కొత్త టెక్నాలజీ ఏర్పాటుకు మా భాగస్వాములతో కలిసి పనిచేస్తామని అని భారతీ ఎయిర్‌టెల్ నెట్‌వర్క్స్ డైరెక్టర్ అభయ్ సావర్గాంకర్ తెలిపారు. తాము 5జీ టెక్నాలజీ అభివృద్ధికి, దాని ఉపయోగాలపై ముఖ్యంగా దృష్టి పెట్టామని హువావే వైర్‌లెస్ మార్కెటింగ్ డైరెక్టర్ ఎమ్మాన్యూల్ కోయెల్హో అల్వెస్ తెలిపారు.


260వ వార్షికోత్సవ సంబరాల్లో కాక్స్ అండ్ కింగ్స్

హైదరాబాద్: ప్రపంచంలో అత్యంతన పురాతన చరిత్ర కలిగిన ట్రావెల్ కంపెనీగా పేరొందిన కాక్స్ అండ్ కింగ్స్ 260 వార్షికోత్సవ సంబరాలను జరుపుకుంటోంది. ఈ సంస్థ హాస్పిటాలిటీ, వివిధ వ్యాపార సంస్థలను కూడా నిర్వహిస్తోంది. ఈ వార్షికోత్సవ కార్యక్రమాన్ని కేంద్ర పర్యాటక సహాయమంత్రి కేజే ఆల్ఫాన్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత ఘన చరిత్ర కలిగిన సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది. పర్యాటకరంగంలో కాక్స్ సంస్థ విశేషమైన సేవలు అందిస్తోందన్నారు.

అమెజాన్‌లో కామా ఆయుర్వేద ఉత్పత్తులు

బెంగళూరు: దేశంలో లగ్జరీ బ్యూటీ రిటైలర్‌గా పేరొందిన కామా ఆయుర్వేద తాజాగా ఈ కామర్స్ దిగ్గజం ఆమెజాన్‌లో తన ఉత్పత్తులను ఆవిష్కరించింది. దీంతో వినియోగదారులు ఇకపై కామా ఆయుర్వేత ఉత్పత్తులైన సెన్సిటివ్ స్కిన్ క్లీనింగ్ ఫోమ్, యాంటీ ఆక్నీ క్లీన్జింగ్ ఫోమ్, సెన్సిటివ్ స్కిన్ డే క్రీమ్ మొదలైన ఉత్పత్తులను అమెజాన్‌లో కొనగోలు చేయవచ్చు. ఈ సందర్భంగా అమెజాన్ ఇండియా బ్యూటీ కేటగిరీ లీడర్ మెగ్న అప్పారావు మాట్లాడుతూ ఇకపై కామా ఆయుర్వేద ఉత్పత్తులు అమెజాన్‌లో లభ్యమవుతాయిని చెప్పారు. ఇలా నూతన ఉత్పత్తులను ఆవిష్కరించడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

తనిష్క్‌లో పాత బంగారం మార్పిడిపై జీరో లాస్



హైదరాబాద్: ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్ తనిష్క్ మొట్టమొదటిసారిగా ఆభరణాల ప్రేమికులు అమితంగా ఇష్టపడే విధాన నిర్ణయాన్ని ప్రకటించింది. 22 కెరట్‌లకు పైగా స్వచ్ఛత కలిగిన పాత బంగారం మార్పిడిపై 0% తరుగును వసూలు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ విధానం దేశవ్యాప్తంగా అన్ని తనిష్క్ స్టోర్లలోలభ్యమవుతుంది. రానున్న పండుగలసీజన్ సందర్భంగా ఈ ఆఫర్ అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా తనిష్క్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ దీపికా సభర్వాల్ తివారీ మాట్లాడుతూ ఈ పాలసీ కేవలం మా కార్యకలాపాలలో తాజావిధానమైనా, వినియోగదారుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించాం. ఈ నూతన విధానంతో వినియోగదారులు తమ పాత ఆభరణాలను నూతన ఆభరణాలతో మార్పిడి చేసుకోవడం సాధ్యమవుతుందని చెప్పారు.

స్టార్ మాలో సరికొత్త గేమ్‌షో



హైదరాబాద్: స్టార్ మా, ఓక్ ఎంటర్‌టైన్‌మెంట్ లు సంయుక్తంగా తెలుగు ప్రేక్షకులను మరింతగా అలరించేందుకు నిక్స్‌త్ సెన్స్ అనే గేమ్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించాయి. చాలా గ్యాప్ తరువాత ఓంకార్ ఈ కార్యక్రమానిక ప్రయోక్తగా వ్యవహరిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు వీవీ వినాయక్ ఈ నూతన గేమ్ ట్రైలర్‌ను ఆవిష్కరించారు. ఈ నూతన గేమ్‌షో ప్రేక్షకులను మరింతగా అలరిస్తుందని స్టార్ మా భావిస్తోంది. ఓంకార్ ఇటీవలే దర్శకునిగా అవతారమెత్తి రాజుగారి గది, రాజుగారి గది-2 చిత్రాలకు దర్శకత్వం వహించి తన ప్రతిభను చాటుకున్నారు.

తాగునీటి సమస్య రానివ్వద్దు : మంత్రి నారా లోకేష్



(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి): పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధిహామీ వేతనదారులకు వేతనాలు, వేసవిలో తాగునీటి సమస్య పై చర్చ జరిగింది. గ్రామీణనీటి సరఫరా శాఖ అధికారులతో మంత్రి నారా లోకేష్ నిర్వహించిన సమీక్షా సమావేశంలో వేసవిని దష్టి లో ఉంచుకొని, ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై చర్చ జరిగింది. రాష్ట్రంలో ఎక్కడ తాగునీటి సమస్య ఉన్నా ప్రజలు జలవాణి కాల్ సెంటర్ 1800 425 1899కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. జలవాణి కాల్ సెంటర్ కు ఫిర్యాదు వచ్చిన వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. వేసవిలో తాగునీటి సమస్య ద ష్ట్యా సాధికార మిత్రలకు జలవాణి కాల్ సెంటర్ గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి 35 కుటుంబాలకు ఉన్న సాధికార మిత్రల ద్వారా ఫిర్యాదులు స్వీకరించడం. సమస్య పరిష్కారం అయ్యిన తరువాత ఐవిఆర్‌ఎస్ ద్వారా ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవాలి అని అధికారులకు ఆదేశించారు. సమ్మర్ వాటర్ రూం నుండి ప్రతిరోజు జలవాణికి వచ్చే ఫిర్యాదులు, వివిధ ఛానెల్స్, పేపర్స్‌లో వచ్చే సమస్యలను పరిశీలించి పరిష్కరించాలన్నారు. అవసరం అయిన చోట అదనవు నిధులు కేటాయిస్తాను.ప్రజలు తాగునీటి సమస్య గురించి ఫిర్యాదు చెయ్యకముందే క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ అధికారులు,సిబ్బంది సమస్యలను గుర్తించాలన్నారు. నీటి లభ్యత లేని చోట అదనవు ట్యాంకర్ల తో నీటి సరఫరా చెయాలన్నారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాను ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా పరిశీలించాలన్నారు. వేసవిలో పశువులకు తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

ఖమ్మం కాంగ్రెస్‌లో అయోమయం

- రానున్న ఎన్నికల కోసం ఆశావహుల ఎదురు చూపులు
- చివరి నిమిషంలో అభ్యర్ధులను ప్రకటిస్తే నష్టమే
- పార్లమెంట్‌కు ఎవరు?
- అసెంబ్లీలో పినపాక, మధిర మినహ క్లారిటి లేదు
- అవకాశం ఉన్నా జారవిడుచుకుంటున్న వైనం



ఖమ్మం-సూర్యబ్యూరో: ఎన్నికలు నెత్తిమీదకు వస్తున్నా ఖమ్మంజిల్లా కాంగ్రెస్‌లో అయోమయం నెలకొన్నది. త్వరలో పంచాయతీ ఎన్నికలు జరుగుతాయనే సంకేతాలు వస్తున్నాయి. సోసైటి ఎన్నికలను ఇప్పట్లో జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా లేదు. పంచాయతీ ఎన్నికలు జరపకపోతే కేంద్ర నుంచి రావల్సిన నిధులు నిలిచి పోయో ప్రమాధం ఉంది. దీంతో ఎన్నికలు నిర్వహించాల్సిన అనివార్య పరిస్ధితి ఎర్పడింది. పంచాయతీ ఎన్నికలు ప్రత్యక్షమా? పరోక్షమా? అనే సందేహలు ఉన్నాయి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం ప్రకటించాల్సి ఉంది. రాష్ట్ర మంతా ఏలా ఉన్నా ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌లో అయోమయం ఉంది. ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ అప్పుడప్పుడం





మేమునానమని చెప్పటం తప్ప పెద్దగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దాఖలాలు లేవు. రానున్న ఎన్నికల కోసం ఆశావాహులు ఎదురు చూస్తున్నారు. పినపాక, మధిర మినహ ఏనియోజకవర్గంలో ఎవరికి టిక్కెట్ వస్తుందో చెప్పలేని పరిస్థితి ఉంది. మధిర నుంచి టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ స్ధానిక శాసనసభ్యుడు మల్లుభట్టి విక్రమార్క పినపాక నుంచి మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పోటిచేయనున్నారు. జిల్లా రాజకీయాల్లో మూడు గ్రూపులుగా ఉండటంతో ఎవరి దగ్గరకు పోతే ఏమిటో అనే సందేహాలు ఉన్నాయి. ఆయా నియోజకవర్గాల్లో పోటిచేయాలనే యోచనలోఉన్న వారు ఇప్పటినుంచే నాయకుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. రేణుకాచౌదరి ద్వారా పార్టీలో చేరిన ఒక కీలక నేత తన ప్రమేయం లేకుండానే ఇతర నాయకులను కలవంటంపై అభ్యంతరం వ్యక్తం చేసినట్లుతెలుస్తుంది. జిల్లా కాంగ్రెస్‌లో సీనియర్లుగా ఉన్న వనమా, సంభాని లాంటి వారు నియోజకవర్గాలకే పరిమితమైయ్యారు. వారి సీట్లకోసంమే వారు పాటు పడాల్సి వస్తుంది. ఇక టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్‌గా ఉన్న భట్టి విక్రమార్క జిల్లాపై పెద్దగా దృష్టిసారించటంలేదనే విమర్శలు ఉన్నాయి. ఆయన ప్రధానంగా మధిరకే పరిమితం అవుతున్నారనే అభిప్రాయాలు ఉన్నాయి. ఇక ఎమ్మెల్సీ పొంగులేటి సుదాకర్‌రెడ్డి రానున్నె ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ లేదా ఖమ్మం అసెంబ్లీ నుంచి పోటీచేసేందుకు అధిష్టానం దగ్గర వత్తిడి తెస్తున్నట్లు తె లుస్తుంది. ఆయనకు ఏదో ఒక సీటు ఇవ్వాల్సి వస్తుందనే అభిప్రాయాలు కూడా ఉన్నాయి. ఖమ్మం అసెంబ్లీకి ఇటీవల పార్టీలోచేరిన పోట్ల నాగేశ్వరరావు, మాజీ ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ వ౹ానుకొండ రా ధాకి షోర్, సుధాకర్‌రెడ్డిలు ఇప్పటికే నియోజకవర్గ పర్యటనలు ప్రజను పలకరించే పనిలో ఉన్నారు. ఇక పోతే ఖమ్మం అసెంబ్లీ లేదా పార్లమెంట్‌ను టార్గెట్ పెట్టుకున్న గాయత్రి రవిపేరు కూడా ప్రముఖంగా వినపడుతుంది. ఇతను బలహీన వర్గాలకు చెందిన వారు పోట్లనాగేశ్వరరావు , మానుకొండరాధాకిషోర్‌లు కమ్మసామాజికవర్గానికి చెందిన వారు. రెడ్డి సామాజిక వర్గం నుంచి సుదాకర్‌రెడ్డి ఉన్నారు. గాయత్రి రవి ఇంకా పార్టీలో చేరనప్పటికి కాంగ్రెస్ పెద్ద నాయకులతో అత్యంత దగ్గర సంబంధాలు కలిగి ఉన్నారు. గతంలో టిపిసిసి అధ్యక్షుడుగా ఉన్న పొన్నాల లక్ష్మయ్య, ప్రస్తుత టిపిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలకు రవి అత్యంత సన్నిహితుడు. వీరిలో దాదాపు ఒకరిని ఎంపిక చేసే ఆవకాశం ఉంది. పాలేరు నియోజకవర్గంనుంచి కందాల ఉపేందర్‌రెడ్డి లేదా రాయల నాగేశ్వరరావు, పోటీచేసే ఆవకాశం ఉంది. మంత్రి తమ్మల నాగేశ్వరరావు టిఆర్‌యస్ నుంచి ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎన్‌టివి అదినేత తుమ్మల నరేందర్‌చౌదరి పేరుకూడా వినిపిస్తున్నా ఆయన నుంచి ఏలాంటి స్పందన లేదు. రాయల నాగేశ్వరరావు, గతంలో చిరంజీవి ఏర్పాటుచేసిన పీఆర్పీ నుంచి పోటిచేశారు. కందాల గత రెండు సార్లగా పాలేరు టిక్కెట్‌ఆశిస్తు ప్రచారం చేసుకుంటున్నారు.చివరి నిమిషంలో ఆయనకు దక్కకుండా పోతుంది. ఈయనపై నియోజకవర్గంలో కొంత సానుభూతి ఉంది. వైరా ఎస్టీ రిజర్వుడ్ నియోజకవర్గం నుంచి లావుడ్యా రాములు నాయక్‌తో పాటు టిడిపి నుంచి కాంగ్రెస్‌లో చేరిన రాందాసునాయక్, , లకావత్ గిరిబాబు, బాదావత్ సైదులు నాయక్‌లు ఉన్నారు. సత్తుపల్లి నుంచి గతంలో పోటీచేసిన సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ మంత్రిసంభాని చంద్రశేఖర్ ఉన్నారు. కల్లూరు మండలంకు చెందిన ఉస్మానియా యూనివర్శిటి విద్యార్ధి అజయ్‌కుమార్ కూడా నియోజకవర్గాలో తిరిగుతున్నారు. ఇల్లెంద్ నుంచి ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన హరిప్రియతో పాటు చీమల వెంకటేశ్వర్లు పేర్లు వినిపిస్తున్నాయి. వీరు కాక మరో అరడజను మంది ఆశావహులు ఉన్నారు. ఇక్కడ కోయపెట్టాలా? లంబాడాను పెట్టాలా? అనేది నిర్ణయించుకోవాల్సి ఉంది. కొత్తగూడెం నుంచి మాజీమంత్రి వనమావెంకటేశ్వరరావు, లేదా ఎడవల్లి కృష్ణలు పోటిలో ఉన్నారు. వీరిలో ఒకరికిస్తే మరొకరికి కోపంగా ఉంది. దీంతోమూడవ వ్యక్తిపై ఆలోచన చేస్తారా? సిపిఐతో పొత్తు ఉంటే మాజీ ఎమ్మెల్యే సిపిఐ రాష్ట్ర సహయకార్యదర్శి సాంబశివరావు పోటిచేస్తారా? అనేది చూడాలి. తెలుగు దేశం కాంగ్రెస్ కలిసి పోటిచేస్తే ఈ నియోజకవర్గాన్ని టిడిపికి ఇస్తే కోనేరు చిన్ని అభ్యర్ధి అవుతారనే ప్రచారం ఉంది. ఆశ్వారావుపేట నుంచి ఇటీవలే సిపిఐ నుంచి కాంగ్రెస్‌లో చేరేందుకు ప్రయత్నిస్తున్న చంద్రుగొండ మండలం గుర్రాలగూడెంకు చెందిన కాకా మహేష్ లేదా? మెచ్చానాగేశ్వరరావు టిడిపి నుంచి కాంగ్రెస్‌లోకి చేరితే ఆయనకు ఇచ్చే ఆవకాశం ఉంది. భద్రాచలం నుంచి ఏవరిని పోడతారనేది ఇప్పటికి ఇంకా తెలలేదు. నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి పోటిచేసేందుకు ఒకరిద్దరు ఉన్నా పెద్దగా ప్రభావం చూపలేరనేది ఉంది. అయితే మలుగు నియోజకవర్గం నుంచి టి డిపి అభ్యర్ధిగా గెలిచిన సీతక్క రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్‌లో చేరారు. ఆమెపేరుకూడా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తుంది. ఇక పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పేరు ప్రచారంలో ఉన్నా ఆయన్ను పినపాక నుంచే పోటిచేయించేందుకు పార్టీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాంతో ఆయన పేరు భద్రాచలం నుంచి పరిశీలనలో లేదని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. టిడిపితో కాంగ్రెస్‌కు పొత్తు ఉంటే ఇక్కడ నుంచి ఫణీశ్వరమ్మ పోటిలో ఉండే ఆవకాశం ఉంది.





కేసులకు భయపడి బీజేపీతో వైసీపీ లాలూచి పడింది

ఎంపీ సీఎం రమేష్



న్యూఢిల్లీ: కేంద్రంపై వైసీపీ ప్రవేశపెట్టనున్న అవిశ్వాస తీర్మానంతో రాష్ట్రానికి వచ్చే లాభం ఏమీలేదని టీడీపీ ఎంపీ సీఎం రమేష్ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ వైసీపీ లోపల ఒకటి, బయట మరొకటి మాట్లాడుతోందని విమర్శిం చారు. కేసులకు భయపడి బీజేపీతో వైసీపీ లాలూచీ పడిందని వ్యాఖ్యానించారు. వైసీపీ లాంటి క్రిమినల్ పార్టీతో బీజేపీ కలుస్తోందన్నారు. ఏపీకి జరిగిన అన్యాయాన్ని దేశం మొత్తం తెలియజేస్తామని తెలిపారు. విభజన హామీలన్నీ కేంద్రం నెరవేర్చాల్సిందే అని, కేంద్రం దిగి వచ్చేదాకా పోరాడతామని స్పష్టం చేశారు.

రైల్వే జోన్ ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది

విశాఖ టీడీపీ నేతలు వినూత్న నిరసన



విశాఖపట్నం,సూర్యబ్యూరో: రైల్వే జోన్ ఏర్పాట్లో కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని విశాఖలో టీడీపీ నేతలు వినూత్న నిరసన నిర్వహించారు. సోమవారం అట్టపెట్టెలతో రైల్వే బోగీ ఏర్పాటు చేసి ఆందోళన చేశారు. నాలుగేళ్లలో బీజేపీ చెప్పిందేంటి? చేసిందేటి? అనే అంశాలతో బోగీలను ఏర్పాటు చేశారు. ఏపీ విభజన హామీలు నెరవేరుస్తామని చెప్పి నాలుగేళ్లు అయినా ఇప్పటికీ చేస్తాం, చూస్తాం అంటూ అమలు చేయలేదు. అందుకు నిరసనగా సోమవారం విశాఖలో బీజేపీ ఎక్స్‌ప్రెస్ చేస్తాం, చూస్తాం... నాలుగేళ్లు లేటు అంటూ టీడీపీ నేతలు ఒక రైలును ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. దీంట్లో బోగీలు పెట్టి..ఏపీకి ఇచ్చిన హామీలు, ఆ హామీల్లో బీజేపీ ఎంత ఇచ్చింది? ఏం చేసింది తెలుపుతూ ప్రత్యేకంగా నిరసన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కేంద్రంలో ఆందోళన చేస్తున్న ఎంపీలకు మద్దతుగా విశాఖలో నిరసన చేస్తున్నట్లు టీడీపీ నేతలు చెప్పారు. బీజేపీపై ఒత్తిడి తేవడం కోసమే తాము ప్రత్యేకంగా నిరసన కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు.

పులివెందుల ప్రశాంతం

కడప ఎస్పీ వెల్లడి



కడప, మేజర్‌న్యూస్ :వైఎస్సార్ జిల్లా పులివెందుల అభివృద్ధిపై చర్చ అంశం టీడీపీ, వైసీపీ శ్రేణుల మధ్య రగిల్చిన చిచ్చుతో ఆ ప్రాంతం రణరంగంగా మారిన విషయం తెలిసిందే. పోలీసులు తీసుకొన్న చర్యల వల్ల ప్రస్తుతం పులివెందులలో పరిస్థితి అదుపులోకి వచ్చిందని, కడప ఎస్పీ బాబూజీ అట్టాడా అన్నారు. ప్రస్తుతం ప్రశాంతమైన వాతావరణం నెలకొందని చెప్పారు. ఆదివారంనాడు జరిగిన సంఘటనపై కేసులు నమోదుచేసి విచారణ జరుపుతున్నామన్నారు. పులివెందులలో జరిగిన సంఘటనలో పోలీసుల వైఫల్యం ఏమీ లేదని బాబూజీ చెప్పారు. పరిస్థితి అదుపు తప్పినప్పుడే పోలీసులు రంగంలోకి దిగాలన్నారు. అనవసరంగా లాఠీ చార్జీ చేయకూడదని హెచ్చరించారు. అందుకే మేము సంయమనం పాటిచామన్నారు.

దేశ ఆర్ధిక వ్యవస్ధను చక్కదిద్దని కేంద్ర ప్రభుత్వం

- దేశ రాజకీయాలల్లో ప్రత్యామ్నాయ ఆవశ్యకత ఎంతగానే ఉంది
- దేశంలోని వనరులు, ఖనిజ,అటవి సంపధ, నది జలాలలను సద్వినియయోగం చేసుకోలేకపోయారు
- తెలుగు రాష్ట్రాల ప్రజలందరు ఏకమై దేశ ప్రజల అభివృద్ధి కోసం కలిసి పోరాడాలి



వరంగల్ రూరల్ సూర్య ప్రతినిధి, మేజర్‌న్యూస్: దేశంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి , దేశ ఆర్ధిక సామాజిక పరిస్ధితులలో ఆశించిన ఫలితాలను సాదించక భారత ఆర్థిక వ్యవస్థతను కేంధ్ర ప్రభుత్వం చక్కదిద్దుకోలేక పోయిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు.సోమవారం జిల్లా కేంధ్రంలోని సర్కూట్ గెస్ట్‌హౌజ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్బంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేశంలో గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి ,దేశ ఆర్ధిక సమాజిక పరిస్ధితుతుల్లో ఆశించిన పలితాలు సాదించలేక,భారత ఆర్ధిక వ్యవస్ధతను కేంధ్ర ప్రభుత్వం చక్కదిద్దుకోలేక పోయిందని అన్నారు. ప్రజా సమస్యలను పరిస్కరించి ప్రపంచ పటంలో భారత దేశాన్ని అగ్రభాగాన నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి తృతీయ ప్రంట్ ఏర్పాటుకు చేసిన ప్రకటనను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామన్నారు. ప్రజల ఆశలు వారి సమస్యలు పరిస్కరించాలంటే దేశ రాజకీయాలల్లో ప్రత్యా మ్నాయ ఆవశ్యకృత ఎంతగానే ఉందన్నారు.ఈమేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ తృతీయ ప్రంట్ ఏర్పాటుకు నిర్ణయించారని ఆయన తెలిపారు.ప్రజల సంక్షేమానికి నూతన పథకాలను ప్రకటించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.మన దేశం తర్వాత స్వాతంత్ర్య వచ్చిన శ్రీలంక సైతం విధ్య, వైద్య రంగాలలో ముందున్నదని, మన దేశం ఎందుకు సాదించలేకపోతు న్నదని ప్రశ్నించారు.ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన మన దేశాన్ని అభివృద్ధి పరచలేక పోయారని అన్నారు. ఆర్థిక నేరగాళ్లను అదుపుచేసి వేల కోట్ల ప్రజా ధనాన్ని ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధి వైపుకు మళ్ళించాల్సిన అవశ్యకత ఉందన్నారు .దేశంలోని వనరులు, ఖనిజ,అటవి సంపధ, నది జలాలలను సద్వినియయోగం చేసుకోలేకపోయారని పేర్కొన్నారు.దేశ అభివృద్ధికి సమాజ శ్రేయస్సుకు వాటిని మలుచుకోవడంలో కేంధ్ర ప్రభుత్వం విఫమైందన్నారు. తృతీయ ప్రంట్‌కి నాయకత్వ లక్షణాలు మన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఉన్నాయని తెలిపారు.

టిఆర్ఎస్‌లో జోష్ నింపిన కేసీఆర్

- ఆనందంలో గులాబి దళం
- అయోమయంలో విపక్షాలు
- కంగు తిన్న బిజెపి
- వ్యూహాత్మక దాడి అంటున్న రాజకీయ పండితులు
- సీనియర్లను తప్పించేందుకు ఎత్తుగడలో భాగమేననే వాఖ్యలు
- మూడవ కూటమి విఫల ప్రయోగమేనా అనే సందేహలు







ఎన్నికలు మరో సంవత్సరంలో జరగనున్నాయి. ఈ దశలో గులాభి శ్రేణులకు కేసీఆర్ మాటలు జోష్ నింపాయి. దీంతో గులాబిదళం ఆనందంలో మునిగి తేలుతుంది. రాష్ట్రంలోని విపక్షాలు అయోమయంలో పడగా , బిజెపి ఒక్కసారిగా కంగుతిన్నది. దీనిపై కమలనాథులు తమ బుర్రలకు పదనుపెట్టి కేసీఆర్ నోట వెంట వచ్చిన మాటలు ఎక్కడ నుంచి వచ్చాయనే విషయంపై కూపిలాగు తున్నారు. దేశంలో కేసీఆర్ చక్రం తిప్పినా తిప్పకపోయినా తెలంగాణలో పార్టీకి ఆయన మాటలు టానిక్‌లా పనిచే స్తాయనే అభిప్రాయాలు వ్యక్తం అవతున్నాయి. తన కుమారుణ్ని ముఖ్యమంత్రిని చేయటంతో పాటు , సీనియర్లను పార్లమెంట్‌కు పంపేందుకు మార్గం సుగమనం చేస్తొన్నారనే అభిప్రాయాలు కూడా ఉన్నాయి. ఇప్పటి వరకు దేశంలో జరిగిన ఒకటి అర మినహ అన్ని ఎన్నికల్లోనూ బిజెపి దూసుకు పోతుంది. విజయాలు సొంతం చేసు కుంటుంది. చివరకు కామ్రేడ్లకు కంచుకోటలా ఉన్న త్రిపురలో సైతం బిజెపి పాగా వేయగలిగింది.బిజెపి కాలు మోపెందుకు ఆవకాశం ఇవ్వని ఈశాన్య రాష్ట్రాలలోపాగవేయటంతో బిజెపికి ఎదురులేదని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దేశమంతా ఓహో బిబెపి, ఆహ బిజెపి అంటున్న సమయంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కసారిగా బిజెపి, కాంగ్రెస్‌లపై విరుచు పడ్డారు. పడటం కూడా సాదా సీదాగా కాదు బట్టలు ఊడదీసినంత పనిచేశారు. కేసీఆర్ అనుహ్యంగా స్పందించిన తీరుపై రాజకీయపరిశీలకులే ఆశ్చర్యానికి లోనైయ్యారు. రేపు తెలంగాణలో తిరిగి కేసీఆర్ ప్రభుత్వం వస్తుందా? రాదా? అనే సందేహలు నడమ కేసీఆర్ చేసిన ప్రకటన తిరిగి తెలంగాణలోనే కాదు భారతదేశంలోనే పెద్ద మార్పు రాబోతుందని దానికి తానే నాయకత్వం వహిస్తానని చెప్పటంపై గులాబిదళం ఆనందంలో మునిగింది. నిన్న మొన్నటి వరకు అపనమ్మకంతో ఉన్న కార్యకర్తలు సైతం కేసీఆర్ మాటలకు మంత్ర ముగ్ధులైయ్యారు.





విభజన చట్టంపై చర్చ జరగాలి

బిజేపీ ఎమ్మెల్సీ మాధవ్



అమరావతి, సూర్య బ్యూరో : రాష్ట్ర విభజన చట్టంపై విస్త త స్ధాయిలో చర్చ జరగాలని, అది ఈ ప్రాంత అభివ ద్ధికి ఉపయోగపడుతుందని శాసనమండలిలో బీజేపీ సభ్యుడు పివీఎన్ మాధవ్ అన్నారు. శాసనసభ ప్రాంగణంలోని మీడియా పాయింట్ వద్ద సోమవారం ఉదయం ఆయన మాట్లాడారు. శాసన సభ లో జరిగే చర్చలలో ఈ అంశాన్ని చేర్చమని శాసనసభా వ్యవహారాల కమిటీ(బీఏసీ) సమావేశంలో తాము కోరామని, దానిని చేర్చడానికి అంగీకరిచిన్లు తెలిపారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు, వ్యవసాయం వంటి అంశాలపై నాలుగు రోజులు చర్చల జరుగుతాయ న్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివ ద్ధి పనుల వద్దకు విలేకరుల బ ందాన్ని తీసుకువెళ్లే ఆలోచన ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆయనతోపా టు మరో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు కూడా ఉన్నారు.

ఫారం - సి

(ప్రకటన)

(చట్టంలోని సెక్షన్ 11 ప్రకారం 10 ఎ మినహాయింపు అనుసరించి)

(నిబంధన 6/12 చూడుము)

తెలంగాణ ప్రభుత్వము

రెవిన్యూ శాఖ

జిల్లా కలెక్టర్ ఫైల్ నెం. జ/4428/17 తేది. 02.03.2018
ఫైలు నెం. సి/1866/2017 తేది. .02.2018
గెజిట్ నెం. 37/2018 తేది. 02.03.2018

తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలము, మల్కాపురం గ్రామములో విస్తీర్ణం ఎ.194.04 భూమిని ప్రజా ప్రయోజనార్థం తెలంగాణ ఇండస్ట్రీయల్ పార్కు (టి.యస్.ఐ.ఐ.సి) ఏర్పాటు కోసం ఈ దిగువ చూపిన భూమిని అవసరమైయున్నదని భావించినందున సదరు భూసేకరణ ప్రకటన జారీ చేయనైనది.

ప్రభుత్వ ఉత్తర్వుల G.O.Ms.No. 52 ఇండస్ట్రీస్ & కామ్మేర్స్ (ఐ.పి.&ఐ.ఎన్.ఎఫ్) శాఖ తేది : 01.08.2017 ద్వారా తెలంగాణ ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటు కొరకు భూసేకరణ, నష్టపరిహారం, మరియు పునరావాస మరియు పునరుపాధి కల్పన, (పారదర్శకత మరియు న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు) చట్టం-2013 లోని చాప్టర్-II (సామాజిక ప్రభావ అంచనా), చాప్టర్-III (ఆహారభద్రత పథకము) వర్తింపు నుండి మినహాయింపు ఇవ్వనైనది.

నిర్వాసితుల కుటుంబ పునరావాస, పునరుపాధి అంశాలకు సంబంధించిన శ్రీయుత సంయుక్త కలెక్టర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ యాదాద్రిభువనగిరి గారు ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్‌గా నియమించబడినారు.

అందువలన తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన ప్రాజెక్టు కొరకు యాదాద్రి భువనగి జిల్లా, చౌటుప్పల్ మండలంలోని మల్కాపురం గ్రామములో విస్తీర్ణం ఎ194.04 గుంటలు భూమి/ హెక్టార్ల నిర్దిష్ట కొలతలు దిగువ చూపిన వివరాలతో ఉన్న భూములు భూసేకరణ చేయుటకు ప్రతిపాదించనైనది.

షెడ్యూల్

గ్రామము : మల్కాపురం మండలం : చౌటుప్పల్ జిల్లా : యాదాద్రి భువనగిరి

క్ర. సం.	సర్వే నెం.	భూమి విధం (పట్టా/ ప్రభుత్వ/ ఇనాం)	భూమి రకం (ఖుష్కి /తరి)	భూ సేకరణ చేయు విస్తీర్ణం	పట్టాదారుని పేరు తండ్రి / భర్త పేరు	అనుభవదారుని పేరు తండ్రి / భర్త పేరు	చెట్లు రకం/ నిర్మాణం	భూమి సరిహద్దులు			
								ఉ	ద	ప	తూ
1	644/2	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	బద్రి యాదయ్య, తండ్రి నర్సింహ్మా	బద్రి యాదయ్య, తండ్రి నర్సింహ్మా	లేవు	-	-	-	-
2	644/3	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	కలివేరు యాదయ్య, తండ్రి పాపయ్య	కలివేరు యాదయ్య, తండ్రి పాపయ్య	లేవు	-	-	-	-
3	644/4	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	గోను మల్లారెడ్డి, తండ్రి నారాయణరెడ్డి	గోను మల్లారెడ్డి, తండ్రి నారాయణరెడ్డి	లేవు	-	-	-	-
4	644/5	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	పుట్నాం పాషా, తండ్రి దాదాసాహెబ్	పుట్నాం పాషా, తండ్రి దాదాసాహెబ్	లేవు	-	-	-	-
5	644/6	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	వెలువర్తి బొందయ్య, తండ్రి నర్సింహ్మా	వెలువర్తి బొందయ్య, తండ్రి నర్సింహ్మా	లేవు	-	-	-	-
6	644/7	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	కలివేరు యాదమ్మ, భర్త ఎల్లయ్య	కలివేరు యాదమ్మ, భర్త ఎల్లయ్య	లేవు	-	-	-	-
7	644/8	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	అక్కాపురం అశోక్, తండ్రి మల్లయ్య	అక్కాపురం అశోక్, తండ్రి మల్లయ్య	లేవు	-	-	-	-
8	644/9	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	మహ్మద్ యూసుఫ్, తండ్రి గౌస్	మహ్మద్ జమీలాబేగం, భర్త యూసుఫ్	లేవు	-	-	-	-
9	644/10	సీలింగ్‌భూమి	మెట్ట	0.36	రామస్వామి వెంకటరెడ్డి, తండ్రి లక్ష్మారెడ్డి	రామస్వామి వెంకటరెడ్డి, తండ్రి లక్ష్మారెడ్డి	లేవు	-	-	-	-
10	644/11	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	గజ్జెల కమలమ్మ, భర్త స్వామి	గజ్జెల కమలమ్మ, భర్త స్వామి	లేవు	-	-	-	-
11	644/12	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	మేకల ప్రభాకర్‌రెడ్డి, తండ్రి శ్రీశైలం	మేకల ప్రభాకర్‌రెడ్డి, తండ్రి శ్రీశైలం	లేవు	-	-	-	-
12	644/13	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	ఎల్లంకి శ్రీనివాసచారి, తండ్రి వీరయ్య	ఎల్లంకి శ్రీనివాసచారి, తండ్రి వీరయ్య	లేవు	-	-	-	-
13	644/14	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	ఉడ్డుల బలయ్య, తండ్రి మల్లేశం	ఉడ్డుల బలయ్య, తండ్రి మల్లేశం	లేవు	-	-	-	-
14	644/15	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	ఉడ్డుల సురేష్, తండ్రి బాలరాజ్	ఉడ్డుల సురేష్, తండ్రి బాలరాజ్	లేవు	-	-	-	-
15	644/16	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	ఉడ్డుల మిస్సు, తండ్రి పర్వతాలు	ఉడ్డుల మిస్సు, తండ్రి పర్వతాలు	లేవు	-	-	-	-
16	644/17	సీలింగ్‌భూమి	మెట్ట	1.35	చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, తండ్రి పాపిరెడ్డి	చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, తండ్రి పాపిరెడ్డి	లేవు	-	-	-	-
17	644/18	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	నెల్లికంటి శ్రీహరి, తండ్రి గోపాల్	నెల్లికంటి శ్రీహరి, తండ్రి గోపాల్	లేవు	-	-	-	-
18	644/19	సీలింగ్‌భూమి	మెట్ట	1.00	కోయడ అంజమ్మ, భర్త సత్తయ్య	కోయడ అంజమ్మ, భర్త సత్తయ్య	లేవు	-	-	-	-
19	644/20	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	కలివేరు మనెమ్మ, భర్త బాలయ్య	కలివేరు మానెమ్మ, భర్త బాలయ్య	లేవు	-	-	-	-
20	644/21	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	కందర్ప వెంకటరెడ్డి, తండ్రి రామిరెడ్డి	కందర్ప వెంకటరెడ్డి, తండ్రి రామిరెడ్డి	లేవు	-	-	-	-
21	644/22	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	ఉప్పు రమేష్, తండ్రి సత్తయ్య	ఉప్పు రమేష్, తండ్రి సత్తయ్య	లేవు	-	-	-	-
22	644/23	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	షేక్ జమాల్ ఉన్నిసా, భర్త లతీఫ్	షేక్ జమాల్ ఉన్నిసా, భర్త లతీఫ్	లేవు	-	-	-	-
23	644/24	సీలింగ్‌భూమి	మెట్ట	1.24	పక్కీరు మంగమ్మ, భర్త దుర్గయ్య	పక్కీరు మంగమ్మ, భర్త దుర్గయ్య	లేవు	-	-	-	-
24	644/25	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	నందగళ్ల వెంకటేశ, తండ్రి ఉత్తరయ్య	నందగళ్ల వెంకటేశ, తండ్రి ఉత్తరయ్య	లేవు	-	-	-	-
25	644/26	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	అక్కాపురం యాదిరెడ్డి, తండ్రి శివారెడ్డి	అక్కాపురం యాదిరెడ్డి, తండ్రి శివారెడ్డి	లేవు	-	-	-	-
26	644/27	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	వెంకిర్యాల నాగభూషణం, తండ్రి వెంకటయ్య	వెంకిర్యాల నాగభూషణం, తండ్రి వెంకటయ్య	లేవు	-	-	-	-
27	644/28/ఎ	సీలింగ్‌భూమి	మెట్ట	1.22	గోను మల్లారెడ్డి, తండ్రి రామ్ రెడ్డి	గోను మల్లారెడ్డి, తండ్రి రామ్ రెడ్డి	లేవు	-	-	-	-
28	644/28/బి	సీలింగ్‌భూమి	మెట్ట	1.22	గోను సత్తిరెడ్డి, తండ్రి కృష్ణా రెడ్డి	గోను సత్తిరెడ్డి, తండ్రి కృష్ణా రెడ్డి	లేవు	-	-	-	-
29	644/29	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	రామస్వామి నరేందర్‌రెడ్డి, తండ్రి నర్సింహారెడ్డి	రామస్వామి నరేందర్‌రెడ్డి, తండ్రి నర్సింహారెడ్డి	లేవు	-	-	-	-
30	644/30	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	షేక్ మహ్మూద్, తండ్రి అబ్బాస్ ఖాన్	షేక్ మహ్మూద్, తండ్రి అబ్బాస్ ఖాన్	లేవు	-	-	-	-
31	644/31	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	ఎల్లంకి అంజయ్య, తండ్రి శంకరయ్య	ఎల్లంకి అంజయ్య, తండ్రి శంకరయ్య	లేవు	-	-	-	-
32	644/32	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	పగిళ్ల కొండయ్య, తండ్రి వెంకటయ్య	పగిళ్ల కొండయ్య, తండ్రి వెంకటయ్య	లేవు	-	-	-	-
33	644/33	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	దన్నేటి కృష్ణయ్య, తండ్రి నర్సింహా	దన్నేటి కృష్ణయ్య, తండ్రి నర్సింహా	లేవు	-	-	-	-
34	644/34	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	గోపి బుచ్చయ్య, తండ్రి చెన్నయ్య	గోపి బుచ్చయ్య, తండ్రి చెన్నయ్య	లేవు	-	-	-	-
35	644/35	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	అక్కాపురం మహేందర్‌రెడ్డి, తండ్రి ప్రతాప్‌రెడ్డి	అక్కాపురం మహేందర్‌రెడ్డి, తండ్రి ప్రతాప్‌రెడ్డి	లేవు	-	-	-	-
36	644/36	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	అక్కాపురం నర్సింహా, తండ్రి వెంకటరెడ్డి	అక్కాపురం నర్సింహా, తండ్రి వెంకటరెడ్డి	లేవు	-	-	-	-
37	644/37	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	జిల్ల చంద్రశేఖర్, తండ్రి దశరథ	జిల్ల చంద్రశేఖర్, తండ్రి దశరథ	లేవు	-	-	-	-
38	644/38	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	సిద్దిపేట వెంకటరెడ్డి, తండ్రి లింగారెడ్డి	సిద్దిపేట వెంకటరెడ్డి, తండ్రి లింగారెడ్డి	లేవు	-	-	-	-
39	644/39	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	మల్యాతగిరి మల్లేశం, తండ్రి వెంకటయ్య	మల్యాతగిరి మల్లేశం, తండ్రి వెంకటయ్య	లేవు	-	-	-	-
40	644/40	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	కందాటి విజయ, భర్త మల్లారెడ్డి	కందాటి విజయ, భర్త మల్లారెడ్డి	లేవు	-	-	-	-
41	644/42	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	గోను చంద్రశేఖర్‌రెడ్డి, తండ్రి నారాయణరెడ్డి	గోను చంద్రశేఖర్‌రెడ్డి, తండ్రి నారాయణరెడ్డి	లేవు	-	-	-	-
42	644/43	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	తుంగ భూపాల్‌రెడ్డి, తండ్రి రాజిరెడ్డి	తుంగ భూపాల్‌రెడ్డి, తండ్రి రాజిరెడ్డి	లేవు	-	-	-	-
43	644/44	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	బొంతల శ్రీకాంత్, తండ్రి యాదయ్య	బొంతల శ్రీకాంత్, తండ్రి యాదయ్య	లేవు	-	-	-	-
44	644/45	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	షేక్ దావూద్‌పాషా, తండ్రి షేక్‌హుస్సేన్	షేక్ దావూద్‌పాషా, తండ్రి షేక్‌హుస్సేన్	లేవు	-	-	-	-
45	644/46	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	పకీర్ నర్సిరెడ్డి, తండ్రి రాములు	పకీర్ నర్సిరెడ్డి, తండ్రి రాములు	లేవు	-	-	-	-
46	644/47	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	షేక్ యూసుఫ్, తండ్రి అన్వర్	షేక్ యూసుఫ్, తండ్రి అన్వర్	లేవు	-	-	-	-
47	644/48	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	చిలుకూరి అండమ్మ, భర్త నారాయణరెడ్డి	చిలుకూరి నర్సింహా, భర్త నారాయణరెడ్డి	లేవు	-	-	-	-
						చిలుకూరి నాగిరెడ్డి, తండ్రి నారాయణరెడ్డి	లేవు	-	-	-	-
48	644/49	సీలింగ్‌భూమి	మెట్ట	0.16	పకీరు బంగారిరెడ్డి, తండ్రి సత్తయ్య	పకీరు బంగారిరెడ్డి, తండ్రి సత్తయ్య	లేవు	-	-	-	-
49	644/50	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	బొబ్బగంటి ముత్తయ్య, తండ్రి నర్సింహా	బొబ్బగంటి కిష్టయ్య, తండ్రి నర్సింహా	లేవు	-	-	-	-
						బొబ్బగంటి నవీన్, తండ్రి ముత్తయ్య	లేవు	-	-	-	-
						బొబ్బగంటి శివ, తండ్రి ముత్తయ్య	లేవు	-	-	-	-
						బొబ్బగంటి వెంకటేష్, తండ్రి ముత్తయ్య	లేవు	-	-	-	-
50	644/51	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	మదిగొండ బంగయ్య, తండ్రి మల్లయ్య	మదిగొండ బంగయ్య, తండ్రి మల్లయ్య	లేవు	-	-	-	-
51	644/52	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	నందగళ్ల శేఖర్, తండ్రి ఉత్తరయ్య	నందగళ్ల శేఖర్, తండ్రి ఉత్తరయ్య	లేవు	-	-	-	-
52	644/53	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	యం.డి.అల్లా ఉద్దీన్, తండ్రి సాయిబుద్దీన్	యం.డి.అల్లా ఉద్దీన్, తండ్రి సాయిబుద్దీన్	లేవు	-	-	-	-
53	644/54	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	కలివేరు వరలక్ష్మి, భర్త రాములు	కలివేరు వరలక్ష్మి, భర్త రాములు	లేవు	-	-	-	-
54	644/55	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	దేవరాజ్ మల్లేషమ్, తండ్రి యల్లయ్య	దేవరాజ్ మల్లేషమ్, తండ్రి యల్లయ్య	లేవు	-	-	-	-
55	644/56	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	కోడిమెల బంగయ్య, తండ్రి రామయ్య	కోడిమెల బంగయ్య, తండ్రి రామయ్య	లేవు	-	-	-	-
56	644/57	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	చిట్టెంపల్లి శ్రీహరి, తండ్రి యాదగిరి	చిట్టెంపల్లి శ్రీహరి, తండ్రి యాదగిరి	లేవు	-	-	-	-
57	644/58/1	సీలింగ్‌భూమి	మెట్ట	0.27	అక్షూరి యాదమ్మ, భర్త స్వామి	అక్షూరి యాదమ్మ, భర్త స్వామి	లేవు	-	-	-	-
58	644/58/2	సీలింగ్‌భూమి	మెట్ట	0.26½	నరికుడి రాములమ్మ, భర్త బాలయ్య	నరికుడి రాములమ్మ, భర్త బాలయ్య	లేవు	-	-	-	-
59	644/58/3	సీలింగ్‌భూమి	మెట్ట	0.26½	పూసన్నాటి భాగమ్మ, భర్త యాదయ్య	పూసన్నాటి భాగమ్మ, భర్త యాదయ్య	లేవు	-	-	-	-
60	644/59	సీలింగ్ భూమి	మెట్ట	2.00	మదిగొండ చంద్రయ్య, తండ్రి బుచ్చయ్య	మదిగొండ చంద్రయ్య, తండ్రి బుచ్చయ్య	లేవు	-	-	-	-
61	644/60	సీలింగ్ భూమి	మెట్ట	2.00	మీసాల శేఖర్ తండ్రి స్వామి	మీసాల శేఖర్ తండ్రి స్వామి	లేవు	-	-	-	-
62	644/61	సీలింగ్ భూమి	మెట్ట	2.00	మందలోజు బ్రహ్మచారి, తండ్రి శ్రీనివాసులు	మందలోజు బ్రహ్మచారి, తండ్రి శ్రీనివాసులు	లేవు	-	-	-	-
63	644/63	సీలింగ్ భూమి	మెట్ట	2.00	పెద్ది నరహరిశర్మ, తండ్రి రఘుపతిశర్మ	పెద్ది నరహరిశర్మ, తండ్రి రఘుపతిశర్మ	లేవు	-	-	-	-
64	644/64	సీలింగ్ భూమి	మెట్ట	2.00	హైదరబోల వెంకటరెడ్డి, తండ్రి స్వామి	హైదరబోల వెంకటరెడ్డి, తండ్రి స్వామి	లేవు	-	-	-	-
65	644/65	సీలింగ్ భూమి	మెట్ట	2.00	ఉప్పల ప్రతాప్‌రెడ్డి, తండ్రి దశరథరెడ్డి	ఉప్పల ప్రతాప్‌రెడ్డి, తండ్రి దశరథరెడ్డి	లేవు	-	-	-	-
66	644/66	సీలింగ్ భూమి	మెట్ట	2.00	కందర్ప శ్రీనివాస్‌రెడ్డి, తండ్రి భిక్షపతిరెడ్డి	కందర్ప శ్రీనివాస్‌రెడ్డి, తండ్రి భిక్షపతిరెడ్డి	లేవు	-	-	-	-
67	644/67	సీలింగ్ భూమి	మెట్ట	2.00	ముంజల ప్రదీప్ కుమార్, తండ్రి సత్యనారాయణ	ముంజల ప్రదీప్ కుమార్, తండ్రి సత్యనారాయణ	లేవు	-	-	-	-
68	644/68	సీలింగ్ భూమి	మెట్ట	2.00	బుర్ర మహేష్, తండ్రి రాములు	బుర్ర మహేష్, తండ్రి రాములు	లేవు	-	-	-	-
69	644/69	సీలింగ్ భూమి	మెట్ట	2.00	దేవూరి చంద్రయ్య, తండ్రి అయ్యన్న		లేవు	-	-	-	-
70	644/70	సీలింగ్ భూమి	మెట్ట	2.00	కొండ బాలమయ్య, తండ్రి స్వామి	కొండ బాలమయ్య తండ్రి స్వామి	లేవు	-	-	-	-
71	644/71	సీలింగ్ భూమి	మెట్ట	2.00	యం.డి రఫీక్ పాషా, తండ్రి ఖాజా	యం.డి రఫీక్ పాషా తండ్రి ఖాజా	లేవు	-	-	-	-
72	644/72	సీలింగ్ భూమి	మెట్ట	2.00	గోను పద్మ భర్త వెంకట్ రెడ్డి	గోను పద్మ భర్త వెంకట్ రెడ్డి	లేవు	-	-	-	-
73	644/73	సీలింగ్ భూమి	మెట్ట	2.00	సాము దమోదర్ రెడ్డి తండ్రి చంద్రయ్య	సాము దమోదర్ రెడ్డి తండ్రి చంద్రయ్య	లేవు	-	-	-	-
74	644/74	సీలింగ్ భూమి	మెట్ట	2.00	అక్కాపురం లక్ష్మారెడ్డి తండ్రి బాలయ్య	అక్కాపురం శోభ, భర్త లక్ష్మారెడ్డి	లేవు	-	-	-	-
75	644/75	సీలింగ్ భూమి	మెట్ట	2.00	యం.డి అజీమ్ ఖాన్ తండ్రి వజీర్	యం.డి అజీమ్ ఖాన్ తండ్రి వజీర్	లేవు	-	-	-	-
76	644/76	సీలింగ్ భూమి	మెట్ట	2.00	వెలువర్తి రాజా తండ్రి చంద్రయ్య	వెలువర్తి రాధిక, భర్త రాజా	లేవు	-	-	-	-
77	644/77	సీలింగ్ భూమి	మెట్ట	2.00	ఊదరి బంగయ్య తండ్రి ఊషయ్య	ఊదరి బంగయ్య తండ్రి ఊషయ్య	లేవు	-	-	-	-
78	644/78	సీలింగ్ భూమి	మెట్ట	2.00	సంగెం నర్సింహా తండ్రి ముత్యాలు	సంగెం నర్సింహా తండ్రి ముత్యాలు	లేవు	-	-	-	-
79	644/79	సీలింగ్ భూమి	మెట్ట	2.00	సంగెం శంకరయ్య తండ్రి యల్లయ్య	సంగెం శంకరయ్య తండ్రి యల్లయ్య	లేవు	-	-	-	-
80	644/80	సీలింగ్ భూమి	మెట్ట	2.00	రంగాపురం గాలయ్య తండ్రి యల్లయ్య	రంగాపురం వీరమ్మ, భర్త గాలయ్య	లేవు	-	-	-	-
81	644/81	సీలింగ్ భూమి	మెట్ట	2.00	మహంకాళి సైదులు తండ్రి యల్లయ్య	మహంకాళి సైదులు తండ్రి యల్లయ్య	లేవు	-	-	-	-
82	644/82	సీలింగ్ భూమి	మెట్ట	2.00	తిరక గాలయ్య తండ్రి బుచ్చయ్య	తిరక కలమ్మ, భర్త గాలయ్య	లేవు	-	-	-	-
83	644/83	సీలింగ్ భూమి	మెట్ట	2.00	బద్రి భూపాల్‌రెడ్డి తండ్రి నర్సింహా	బద్రి భూపాల్‌రెడ్డి తండ్రి నర్సింహా	లేవు	-	-	-	-
84	644/84	సీలింగ్ భూమి	మెట్ట	2.00	జెక్కిడి నర్సింహారెడ్డి తండ్రి యాదిరెడ్డి	జెక్కిడి నర్సింహారెడ్డి తండ్రి యాదిరెడ్డి	లేవు	-	-	-	-
85	644/85/1	సీలింగ్ భూమి	మెట్ట	1.00	పర్వతం శ్రీనివాస్, తండ్రి వెంకటరాములు	పర్వతం శ్రీనివాస్, తండ్రి వెంకటరాములు	లేవు	-	-	-	-
86	644/85/2	సీలింగ్ భూమి	మెట్ట	1.00	పర్వతం నర్సింహాచారి, తండ్రి వెంకటరాములు	పర్వతం నర్సింహాచారి, తండ్రి వెంకటరాములు	లేవు	-	-	-	-
87	644/86	సీలింగ్ భూమి	మెట్ట	0.23	కోయడ శ్రీకాంత్, తండ్రి సుధాకర్	కోయడ శ్రీకాంత్, తండ్రి సుధాకర్	లేవు	-	-	-	-
88	644/87	సీలింగ్ భూమి	మెట్ట	0.20	గిరికటి రాజు, తండ్రి సత్తయ్య	గిరికటి రాజు, తండ్రి సత్తయ్య	లేవు	-	-	-	-
89	644/88	సీలింగ్ భూమి	మెట్ట	0.20	గిరికటి ప్రభాకర్, తండ్రి బాలయ్య	గిరికటి మంగమ్మ, భర్త ప్రభాకర్	లేవు	-	-	-	-
90	644/89	సీలింగ్ భూమి	మెట్ట	2.00	కంచెర్ల అరుణమ్మ, భర్త వెంకటేశ్వర్‌రెడ్డి	కంచెర్ల అరుణమ్మ, భర్త వెంకటేశ్వర్‌రెడ్డి	లేవు	-	-	-	-
91	644/90	సీలింగ్ భూమి	మెట్ట	2.00	సాము యశోద, భర్త నర్సిరెడ్డి	సాము యశోద, భర్త నర్సిరెడ్డి	లేవు	-	-	-	-
92	644/91	సీలింగ్ భూమి	మెట్ట	2.00	గంద్ర బుచ్చయ్య, తండ్రి రామయ్య	గంద్ర బుచ్చయ్య, తండ్రి రామయ్య	లేవు	-	-	-	-
93	644/92	సీలింగ్ భూమి	మెట్ట	2.00	అనగళ్ల నర్సింహా, తండ్రి శివయ్య	అనగళ్ల నర్సింహా, తండ్రి శివయ్య	లేవు	-	-	-	-
94	644/93	సీలింగ్ భూమి	మెట్ట	2.00	ఈదులం హరిప్రసాద్, తండ్రి వెంకటస్వామి	ఈదులం హరిప్రసాద్, తండ్రి వెంకటస్వామి	లేవు	-	-	-	-
95	644/94	సీలింగ్ భూమి	మెట్ట	2.00	పేరుమాండ్ల మహేష్, తండ్రి నారాయణ	పేరుమాండ్ల మహేష్, తండ్రి నారాయణ	లేవు	-	-	-	-
96	644/95	సీలింగ్ భూమి	మెట్ట	2.00	బింక ఊరయ్య, తండ్రి రాములు	బింక ఊరయ్య, తండ్రి రాములు	లేవు	-	-	-	-
				194.04							

భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్దమైన నష్టపరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 21 చట్టం) 2016/ద్వారా సవరించబడిన భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో (2017/30 కేంద్ర చట్టం) 2013 పారదర్శకత మరియు హేతుబద్దమైన నష్టపరిహారాన్ని పొందే హక్కు 2013. 11యొక్క సెక్షన్ (1) యొక్క నిబంధనలను అనుసరించి సంబంధిత వ్యక్తులు అందరికీ తెలియజేయుటకు గాను ఈ ప్రకటన జారీ చేయడమైనది.

ఏదైనా పని దినము మరియు పనివేళలలో భూమి యొక్క ప్లాను జిల్లా కలెక్టర్ యాదాద్రిభువనగిరి మరియు రెవిన్యూ మండలాధికారి, చౌటుప్పల, యాదాద్రి భువనగిరి జిల్లా వారి కార్యాలయములో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి గారు రెవిన్యూ మండలాధికారి, చౌటుప్పల, యాదాద్రి భువనగిరి జిల్లా గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రవేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇతర పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

11 సెక్షన్(4) ప్రకారం జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగి గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రకటన జారీ చేసిన తేది నుండి నోటిఫికేషనులో ప్రకటించిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు తాకట్టు మొదలగు చర్యలు చేపట్టరాదు./

సదరు చట్టంలోని సెక్షన్ 15 (అనుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏదైనా అభ్యంతరాలు గాని, ఆక్షేపణలు గాని ఉన్నట్లయితే సేకరణలో ఉన్న భూమితో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైనా పరిహారం నిర్ణయం కొరకు జరిపే సంప్రదింపుల వల్ల ప్రభావితమయ్యే వారెవరైనా ఇట్టి ప్రకటన జారీ చేసిన తేది నుండి అధీకృత/ దినములలోపు జిల్లా కలెక్టరు (అరవై) 60 అధికారి గారికి వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/- భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ మండలాధికారి, చౌటుప్పల | సం/- జాయింట్ కలెక్టర్, యాదాద్రి-భువనగిరి | సం/- జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి

కాలువల సుందరీకరణకు చర్యలు చేపట్టండి

ఏడీసీ సీఎండీ డి.లక్ష్మీపార్థసారథి

విజయవాడ, సూర్య బ్యూరో : రాజధాని అమరావతికి రాకపోకలు పెరిగిన నేపథ్యంలో కష్ణా కరకట్టను రద్దీకి అనుగుణంగా విస్తరించే అంశంపై నీటిపారుదల శాఖ అధికారులు ఏడీసీ సీఎండీ డి.లక్ష్మీపార్థసారథి, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ జె.నివాస్‌లతో సోమవారం ఏడీసీ కార్యాలయంలో సమావేశమయ్యారు. గ్రీన్ ట్రిబునల్ మార్గదర్శకాలను ద ష్టిలో ఉంచుకొని రహదారి విస్తరణను చేపట్టాల్సి ఉంటుందని సీఎండీ నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. రివర్ కోర్సుకు ఎంత దూరం వరకు రహదారిని విస్తరించాల్సిన ఉంటుందో అందుకు సంబంధించిన విధి విధానాలను వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు.

కాలువల సుందరీకరణపై చర్చ

విజయవాడ నగరం మీదుగా వెళుతున్న బందరు, రైవస్, ఏలూరు కాలవల సుందరీకరణకు సంబంధించి కాలవకట్టల వెంబడి ఉన్న అవాంతరాలను తొలగించి సుందరీకరణకు వెసులుబాటు కల్పించాలని ఏడీసీ సీఎండీ నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించింది.

సమష్టికృషితోనే మూడేళ్లు రెండంకెల వృద్ధి

- ఉపాధి హామీ నిధుల జాప్యంపై పార్లమెంట్‌లో ప్రస్తావిస్తాం
- నరేగాలో ఫిర్యాదులకు అవకాశం ఇవ్వవద్దు
- కందులు, అపరాలకు గిట్టుబాటు ధర లభించేలా చూడాలి
- నీరు-ప్రగతి, వ్యవసాయంపై టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు




(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి): 'మన కష్టార్జితంపై మనం నిలబడాలి, ఎట్టి పరిస్థితుల్లో అభివద్ధి ఆగిపోరాదు. దేశానికి ఒక నమూనాగా ఆంధ్రప్రదేశ్ రూపొందాలి. సమష్టి కషితోనే మూడేళ్లు వరుసగా రెండంకెల వద్ధిరేటు సాధించాం' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. సోమవారం తన నివాసం నుంచి నీరు-ప్రగతి, వ్యవసాయం పురోగతిపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతీయ స్థాయిలో వద్ధిరేటు 6.8 శాతం ఉంటే, మన రాష్ట్రంలో సగటున 11.22 శాతం సాధించామన్నారు. 17.79 శాతం వద్ధి వ్యవసాయం అనుబంధ రంగాలలో వచ్చే పరిస్థితి ఉందన్నారు. గత ఏడాది 28 శాతం మైనస్, ఈ ఏడాది 14 శాతం మైనస్ వర్షపాతం (లోటు) ఉన్నప్పటికీ వ్యవసాయంలో దిగుబడులు తగ్గకుండా చూశామన్నారు. సమర్ధ నీటి నిర్వహణ ద్వారా భూగర్భజలాలు పడిపోకుండా చూశామన్నారు. నీరు-ప్రగతి, జల సంరక్షణ విజయవంతం వల్లే ఇది సాధ్యం అయ్యిందని గుర్తుచేశారు. "ఇదే స్ఫూర్తితో రబీ సీజన్‌లో ఒక్క ఎకరంలో కూడా పంటలు ఎండిపోకూడదు. సమర్ధ నీటి నిర్వహణ ద్వారా పంటలు కాపాడుకోవాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

'ఉపాధి హామీ నిధుల విడుదలలో జాప్యంపై పార్లమెంటులో మన ఎంపీలు ప్రస్తావిస్తారు, కేంద్రంపై ఒత్తిడి తెస్తారు. ఉపాధి పనుల వేగం తగ్గకుండా చూడాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. "కోటి పనిదినాల లక్ష్యానికి గతనెలలో 38 లక్షలే చేశాం. మిగిలింది ఈ నెలలో సాధించాలి. పంట సంజీవని లక్ష్యంలో 68 శాతం, వర్మికంపోస్ట్ 52 శాతం మ్రామే చేశాం, అన్నింటిలో 100 శాతం లక్ష్యం చేరుకోవాలి. ఉపాధికూలీలకు చెల్లింవులకు ఇబ్బంది లేకుండా చూడాలి,కేంద్రం నుంచి నిధులు సకాలంలో విడుదలయ్యేలా చూడాలి' అన్నారు.

28 వరకు శాసనసభ సమావేశాలు

ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాథ రెడ్డి



వెలగపూడి, సూర్య బ్యూరో : సోమవారం ప్రారంభమైన ఏపీ శాసనసభ సమావేశాలు ఈ నెల 28వ తేదీ వరకు జరుగుతాయని ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాథ రెడ్డి చెప్పారు. శాసనసభ ప్రాంగణంలని మీడియా పాయింట్ వద్ద సోమవారం ఉదయం ఆయన మాట్లాడారు. సమావేశాలకు మధ్యలో 5 రోజులు సెలవులని చెప్పారు. గవర్నర్ ప్రసంగంపై జరిగే చర్చకు 7వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాధానం ఇస్తారన్నారు. 8వ తేదీ ఉదయం 11.30 గంటలకు ఆర్థిక మంత్రి యనమల రామక ష్ణుడు బడ్జెట్‌ను ప్రవేశపెడతారని పేర్కొన్నారు. సమావేశాలు జరిగే కాలంలో పలు సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, విజేతలకు బహుమతులు అందజేస్తామని చెప్పారు. గవర్నర్ ప్రసంగంలో రాష్ట్రాభివ ద్ధికి సంబంధించిన అన్ని అంశాలను వెల్లడించినట్లు తెలిపారు. 84 లక్షల మంది రైతులకు రూ.24 వేల కోట్ల రుణాలు మాఫీ చేసినట్లు వివరించారు. ఈ విధంగా రద్దు చేయడం దేశంలోనే ఓ అపూర్వ ఘట్టం అన్నారు. దీంతో రైతుల తలరాతలు మారిపోయాయన్నారు. ఎంతోమంది ఎన్నో ఏళ్లుగా కంటున్న కలలు నదులు అనుసంధానం అని, పట్టిసీమ ద్వారా గోదావరి-క ష్ణా నదులను అనుసంధానం చేశారని చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన పనుల ద్వారా రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగాయన్నారు. ఈ-ఆఫీస్, ఈ-ఫైల్స్ వంటి వాటి ద్వారా సాంకేతిక రంగంలో రాష్ట్రం ముందుకు దూసుకుపోతుందని చెప్పారు. వ్యాపార అనుకూతలతో దేశంలో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని గుర్తు చేశారు. రూ.13.54 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా పారిశ్రామిక రంగం పురోభివ ద్ధి సాధించనుందన్నారు. ఫైబర్ నెట్ ద్వారా రూ.149 లకే ప్రతి ఇంటికి టీవీ, నెట్, ఫోన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కోటి 42 లక్షల కుటుంబాలకు రేషన్ అందజేస్తున్నట్లు చెప్పారు. 50 లక్షల మందికి పెన్షన్ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. 22 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత నుంచి విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

కంది రైతులను ఆదుకుంటాం

- కేంద్రం కొనగా మిగిలిన పంటను మేమే కొంటాం
- రాష్ట్ర మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి



(వెలగపూడి సూర్య ప్రత్యేక ప్రతినిధి): రాష్ట్రంలో కంది రైతులను ఆదుకోడానికి ప్రభుత్వం కతనిశ్చయంతో ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, రాష్ట్ర మార్కెంటింగ్ శాఖ మంత్రి సీహెచ్. ఆదినారాయణరెడ్డి తెలిపారు. మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సచివాలయంలోని రెండో బ్లాక్‌లో ఉన్న తన కార్యాలయంలో మరో మంత్రి ఆదినారాయణ రెడ్డితో కలిసి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖాధికారులతో సమీక్షా సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ ఏడాది రాష్ట్రంలో కందుల దిగుబడి భారీగా పెరిగిందన్నారు. కంది రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో, పంటనంతా కొనుగోలు చేయాలని సీఎం చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు. కేంద్ర ప్రభుత్వం నాఫెడ్గ ద్వారా 45 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడానికి ముందుకొచ్చిందని మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి తెలిపారు. మిగిలిన పంటను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసి, రైతులకు భరోసా ఇవ్వనుందన్నారు. మొదటగా ప్రతి రైతు నుంచి 25 క్వింటాల చొప్పున కందులు కొనుగోలు చేస్తామన్నారు. మిగిలిన పంట ఎంత ఉందో లెక్కించి, తగు నిర్ణయం తీసుకుంటామని మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆదినారాయణరెడ్డి తెలిపారు.


మంత్రి అయ్యన్నను కలిసిన ఎమ్మెల్యేలు



వెలగపూడి, సూర్య బ్యూరో: ఎపి శాసనసభ సమావేశాలలో భాగంగా సోమవారం వెలగపూడి సచివాల యంలో రోడ్లు భవనాల శాఖామంత్రి అయ్యన్నపాత్రుడుని ఎం.ఎల్.ఎ లు వెలగపూడి రామక్రిష్ణ, పీలా గోవిందు, మాజీ ఎం.ఎల్.ఎ లు రామానాయుడు, జి.వి. శ్రీనాధరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.

అమరావతిలో టీడీపీ వర్సెస్ బిజెపి

- ముదిరిన హెూర్డింగ్‌ల వివాదం
- బిజెపిని ప్రశ్నిస్తూ విజయవాడలో వెలిసిన హెూర్డింగ్‌లు
- మండిపడుతున్న బిజెపి నేతలు



(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి): ప్రత్యేక హోదా, విభజన అంశాలపై టీడీపీ నేతలు విజయవాడ నగరంలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలపై బీజేపీ ప్రజా ప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేశారు. టీడీపీ నేతలను దీటుగా తాము కూడా ఫ్లెక్సీలు కట్టగలమని బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్, శాసనసభ్యుడు విష్ణూ కుమార్ రాజు అన్నారు. కొందరి ప్రోత్సహంతోనే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. శాసనసభ ప్రాంగణంలోని బీజేపీఎల్పీ కార్యాలయంలో నేతలు మీడియాతో మాట్లాడారు. అమిత్ షా చంద్రబాబుకు ఫోన్ చేస్తే భయపడి ఫోన్ చేశారని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో జాయింట్ ప్యాక్ట్ ఫైండింగ్ కమిటీ రూపొందించిన నివేదిక పరిశీలించిన తర్వాతే స్పందిస్తామన్నారు. పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఎమ్మెల్సీకి రాజనామా చేస్తానని ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. భిక్షగా వేసిన ఎమ్మెల్సీ వల్ల తనకు ఒరిగేది ఏమీలేదని, ఆ పదవిని ఎప్పుడైనా వదులుకుంటానని అన్నారు.

వ్యవసాయ రంగంలో దూసుకుపోతున్న ఏపీ

వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



వెలగపూడి, సూర్య బ్యూరో : వ్యవసాయ రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దూసుకుపోతోందని వినుకొండ శాసనసభ్యుడు జీవీ ఆంజనేయులు చెప్పారు. శాసనసభ ప్రాంగణంలోని మీడియా పాయింట్ వద్ద సోమవారం ఉదయం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వర్షపాతం గత రెండేళ్ల నుంచి తక్కువగా ఉన్నా చంద్రబాబు నాయుడు తీసుకున్న చర్యల వల్ల వ్యవసాయం రంగంలో అభివద్ధి సాధించినట్లు తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా అధికంగా వ్యవసాయ దిగుబడులు వచ్చినట్లు చెప్పారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం తమ ప్రభుత్వం రూ.48,474 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. నీటివనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం వల్ల గడచిన అర్థ సంవత్సరంలో వ్యవసాయరంగంలో 25.6 శాతం అభివద్ధి సాధించినట్లు చెప్పారు. అక్వా కల్చర్‌లో 42.7 శాతం వద్ధి నమోదైనట్లు తెలిపారు. రెండేళ్లుగా సాయిల్ కార్డుల పంపిణీలో రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు.

టీడీపీ ఎంపీలు కూడా రాజీనామా చేయాలి

వైసీపీ ఎంపీ వరప్రసాద్



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేకహోదా కోసం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గత నాలుగేళ్లుగా రాజీలేని పోరాటం చేస్తున్నారని ఎంపీ వరప్రసాద్ అన్నారు. చంద్రబాబు మాత్రం కేసుల భయంతో ప్రత్యేకహోదా విషయంలో రాజీపడుతున్నారని, నాలుగేళ్లలో ఏనాడు హోదా గురించి మాట్లడలేదని దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే పోలవరం ప్రాజెక్టు ఆలస్యం కావడానికి చంద్రబాబే కారణం అని మండిపడ్డారు. కమీషన్లకోసం పోలవరం పనులను దక్కించుకున్నారని విమర్శించారు. ఏప్రిల్ 5లోపు ప్రత్యేకహోదాపై కేంద్రం దిగిరాకుంటే 6న ఎంపీలంతా రాజీనామా చేసి తీరుతామన్నారు. తమకు పదవులు ముఖ్యం కాదని, రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. తెలుగుదేశం ఎంపీలు కూడా తమతో కలిసి పోరాడితే కేంద్రం దిగొస్తుందన్నారు. తమతో కలిసి టీడీపీ ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఓటుకు కోట్లు కేసులో చంద్రబాబు లొంగిపోయారు

వైసీపీ ఎమ్మెల్యేలు ఐజయ్య, కొరముట్ల శ్రీనివాసులు




న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: ఓటుకు కోట్లు కేసులో చంద్రబాబు కేంద్రానికి లొంగి పోయారు. కేంద్రానికి లొంగకపోతే జైలుకు వెళ్లాల్సి వస్తుందని ఆయన భయపడు తున్నారని వైసీపీ ఎమ్మెల్యేలు ఐజయ్య, కొరముట్ల శ్రీనివాసులు విమర్శించారు. అందుకే ఊసరవెల్లిలా మాట్లాడుతున్నారు. ఏపీ ప్రజల హక్కులను తాకట్టు పెట్టే అధికారం చంద్రబాబుకు లేదు. హోదా వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రజల ఆకాంక్షను కేంద్రానికి చెప్పేందుకు ఢిల్లీకి వచ్చాం అని అన్నారు. ప్రత్యేక హోదా కోసం మొదటినుంచి పోరాడుతున్నది వైఎస్ జగనే. ప్రత్యేక ప్యాకేజీ ఇస్తానంటే చంద్రబాబు ఏం మాట్లాడలేదు. చిత్తశుద్ధి ఉంటే హోదా కోసం టీడీపీ ఎంపీలు కూడా రాజీనామా చేయాలి అన్నారు.

బాబును జైలులో పెట్టాలి

ఎమ్మెల్యే సురేష్



గతంలో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకహోదాపై ఉద్యమిస్తే జైల్లో పెడతామని చంద్రబాబు బెదిరించారని, కానీ ఇప్పుడు మాట మార్చిన చంద్రబాబును ఏంచేయాలని వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్ ప్రశ్నించారు. ఓటుకు కోట్లు కేసులో దర్యాప్తు చేయకుండా ఉండేందుకు, ఆంధ్రప్రదేశ్‌కు సంజీవని లాంటి ప్రత్యేకహోదాను కేంద్రం వద్ద తాకట్టు పెట్టారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాలే వైపీసీకి ముఖ్యమని అందుకోసం రాజీనామాలకు వెనుకాడబోమని సురేష్ స్పష్టం చేశారు. పార్లమెంట్ సాక్షిగా గత నాలుగేళ్లుగా ప్రత్యేకహోదా కోసం తమ పార్టీ ఎంపీలు పోరాటం చేస్తున్నారని, ఇకపై కూడా తమ పోరాటాన్ని కొనసాగిస్తారని వెల్లడించారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రం నుంచి స్పందన రాకపోతే ఎంపీలు రాజీనామా చేస్తారని పేర్కొన్నారు. ప్రత్యేకహోదా కోసం తాము కూడా రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.

రాష్టానికి బాబు వెన్నుపోటు పొడిచారు

వైసీపీ ఎమ్మెల్యే అంజాద్ బాష



ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే అంజాద్ బాషా స్పష్టం చేశారు. ప్రత్యేక హోదా విషయంలో చంద్రబాబు రాష్ట్రాన్ని వెన్నుపోటు పొడిచారని, అలాంటి వారికి రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం ప్రజలు చెబుతారని అన్నారు. ప్రత్యేకహోదా కోసం ప్రతిపక్ష పార్టీ చేస్తున్న పోరాటానికి అధికార పార్టీ నేతలు మద్దతు ఇవ్వాలని కోరారు. కలిసికట్టుగా పోరాడితే కేంద్రం కచ్చితంగా దిగొస్తుందన్నారు.

బాబు కల్లిబొల్ల మాటలు చెప్తున్నారు

వైవీ సుబ్బారెడ్డి



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: గతంలో హోదా వద్దు ప్యాకేజీ ముద్దు అన్న చంద్రబాబు ఇప్పుడు కల్లబొల్లి కబుర్లు చెపున్నారని వైసీపీ ఎంపీ వైవీ సబ్బారెడ్డి విమర్శించారు. ధర్నా సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా సాధించే వరకు తమ పోరాటాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. నాలుగేళ్లుగా ప్రత్యేకహోదా కోసం వైసీపీ పోరాటాలు చేస్తోందని, రాష్ట్రవ్యాప్తంగా బందలు, ధర్నాలు, యువభేరీ కార్యక్రమాలు నిర్వహించిందని గుర్తుచేశారు. ప్రత్యేకహోదా కోసం అసెంబ్లీలో కూడా తీర్మానం చేశామన్నారు. గతంలో హోదా వద్దు ప్యాకేజీ ముద్దు అన్న చంద్రబాబు ఇప్పుడు కల్లబొల్లి కబుర్లు చెపున్నారని వైవీ సుబ్బారెడ్డి మండిపడ్డారు. గత నాలుగేళ్లుగా విభజన హామీలు, ప్రత్యేకహోదా కోసం వైసీపీ ఎంపీలు పార్లమెంట్‌లో అలుపెరుగని పోరాటం చేస్తున్నారని అన్నారు. ప్రత్యేక హోదా, విశాఖ రైల్వేజోన్, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్ వంటి హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ప్రత్యేకహోదాపై ప్రకటన రాకపోతే మార్చి 21న కేంద్రంపై అవిశ్వాసం తీర్మానం పెడతామని ప్రకటించారు. అప్పటికీ కేంద్రం స్పందించకపోతే ఏప్రిల్ 6న రాజీనామాలు చేస్తామని వైవీ స్పష్టం చేశారు.



ఇక ఒలింపిక్స్‌లో పతకం తెస్తా



అంతర్జాతీయ వేదికలపై భారతదేశ పేరు ప్రఖ్యాతులు నిలిపిన అనేక క్రీడాకారుల సరసన మరో తెలుగు తేజం నిలచింది. ప్రతిష్ఠాత్మక ప్రపంచకప్ జిమ్నాస్టిక్స్ టోర్నమెంట్‌లో కొత్త చరిత్ర లిఖించిన తెలుగమ్మాయి బుద్దా అరుణ రెడ్డి ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరిగిన మెగా పోటీలో మహిళల వాల్ట్ ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించి తెలుగువాళ్ల సత్తా చాటింది. ఈ టోర్నమెంట్ చరిత్రలో పతకం నెగ్గిన తొలి భారతీయ జిమ్నాస్టిక్‌గా ఈ హైదరాబాద్ అమ్మాయి రికార్డు నెలకొల్పడం విశేషం. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అరుణకు జనం నీరాజనాలు పలుకుతున్నారు. ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు ఆమెకు రెండు కోట్ల నజరానా ప్రకటించారు కూడా.

ప్రపంచ చాంపియన్‌షిప్ తర్వాత అంతే ప్రాముఖ్యత కలిగిన టోర్నమెంట్‌గా అంతర్జాతీయ జిమ్నాస్టిక్స్ సమాఖ్య [illegible] ప్రపంచకప్ సిరీస్ కు పెద్ద పేరుంది. 2010లో ప్రారంభ [illegible] పాల్గొనటం భారత్‌కు పతకాల వేటలో మాత్రం వెనక [illegible] అంతెందుకు రియో ఒలింపిక్స్‌లో నాలుగో స్థానంలో నిలిచిన [illegible] జిమ్నాస్టిక్ క్రీడాకారిణి దీపా కర్మాకర్ ఆసియా చాంపియన్‌షిప్స్ 2014 [illegible] కామన్వెల్త్ గేమ్స్‌లో కాంస్య పతకాలు గెలిచినప్పటికీ [illegible] మాత్రం పతకాలను సాధించలేకపోయింది, అయితే [illegible] దూసుకువచ్చి, అందరి అంచనాలను తారుమారు చేస్తూ అరుణ రెడ్డి ఈ ప్రపంచకప్ జిమ్నాస్టిక్స్ టోర్నమెంట్ లో పతకం సొంతం చేసుకోవటంతో ఇప్పుడు యావత్ దేశం దృష్టి ఆమెపై పడింది. మునుపెన్నడూ ఊహిం చని విధంగా పోటీలో పతకం పట్టేసిన అరుణ స్వస్థలం హైదరాబాద్ కావటం విశేషం.

ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన 22 ఏళ్ల అరుణ వాల్ట్ ఈవెంట్‌లో మూడో స్థానాన్ని సంపాదించి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. అరుణ కొద్ది పాటి తేడాతోనే రజిత పతకాన్ని చేజార్చుకుంది. స్వల్ప తేడాతో ఎమిలీ (ఆస్ట్రేలియా) చేతిలో పరాజయానికి గురైంది. ఎమిలీ 13.699 పాయింట్ల సాధించింది. స్వర్ణాన్ని కైవసం చేసుకున్న కిస్లెఫ్ (స్లొవేనియా) 13.8 పాయింట్లతో నిలిచింది.

అరుణ ఆణిముత్యమే...

ఆటలంటే అమితాసక్తిని ప్రదర్శించే అరుణ తండ్రి నారాయణ రెడ్డి చార్టెడ్ అకౌంటెంట్ . ఆడబిడ్డ అయినా ఆమెకు ఆత్మరక్షణ అవసరమని, కరాటే మాస్టర్ బాలసుబ్ర మణ్యం దగ్గర చేర్పించారాయన. కరా టేలో ఆమె ప్రతిభ చూపిడంతో మాస్టర్ సూచనలతో జిమ్నాస్టిక్స్ వైపు దృష్టి సారించింది అరుణ. ఓవైపు చదువు కొనసాగిస్తునే నిత్యం ఎల్బీ స్టేడియంలో ప్రాథమికాంశాలను నేర్చుకుంది. ఆమె ఆసక్తి గమనించిన కోచ్‌లు స్వర్ణలత, రవీందర్, ఇప్పుడు బ్రిజ్ కిశోర్ మార్గ నిర్దే శనం చేయటంతో నుంచి వివిధ ఈవెంట్ల లో పాల్గొంది. సబ్ జూనియర్ స్థాయి మొద లు ఇంటర్ యూనివర్సిటీ, సీనియర్ నేషనల్స్ వరకు వరుసగా పతకాలు సాధించింది.

2010లో దురదృష్టం ఆమెకు ఎదురొచ్చింది. క్రీడాకారిణిగా పూర్తిగా నిలద్రొక్కు కోకముందే తండ్రి ఆకస్మిక మరణం ఆమెని కలచి వేసింది. అనుక్షణం తన వెంటే నడచి, పెద్ద భరోసాగా నిలచిన నాన్న ఇక రాడన్న నిజంతో ఒక్క సారిగా ఆమె దిగాలు పడింది. నాన్న ఇచ్చిన కొండత ధైర్యమే తనని విజయతీరాలు వైపు నడిపించింది. ఓ బలమైన శక్తి ఏదో తననుంచి వేరు పడినట్లు భావించిన ఆమె ఇక ఆటను కొనసాగించడం కష్టమ నిపించి విరమించుకోవాలని తలచింది. అయితే తన తండ్రి ప్రాక్టీస్‌కి, క్రీడలకి, శిక్షణ శిబిరాలకు స్వయంగా తీసుకు వెళ్లడం వెనుక ఆతని లక్ష్యం ఏంటో గమనించిన అరుణ ఆ లక్ష్యాలను అందుకునేందుకు నిర్ధేశించుకుంది.

అయితే జిమ్‌లకీ, కోచ్‌లకి చెల్లించే [illegible]





వహించిన 20 ఏళ్ల అరుణా రెడ్డి మూడు స్వర్ణాలు గెలిచింది. ఆపై జాతీయ స్థాయిలోపలు పతకా లు గెలుచుకోవటంతో. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) ఆమెకు అండగానిలిచి 2013లో ప్రపంచ చాంపియన్‌షిప్, 2014లో జరిగిన కామన్వెల్త్, ఆసియా క్రీడలు,గత ఏడాది ఆసియా చాంపియన్‌షిప్‌లలో పాల్గొనే అవకాశం అందించింది. వీటిలో పతకాలను అందు కోలేకున్నా ఆత్మ విశ్వాసం పెంచుకోవటంతో పాటు తను చేస్తున్న తప్పులు దిద్దుకునేందుకు ఎంతో ఉపయోగపడింది.

ఈ టోర్నీ కోసం ఎంపికయ్యాక శిక్షణ కోసం గ్రీన్‌కో గ్రూప్‌తో పాటు మాజీ క్రికెటర్ చాముండేశ్వరీనాథ్ ఆర్థికంగా చాలా సహాకరించడంతో ప్రత్యేకంగా తాష్కెంట్‌లో శిక్షణ పొందే ఆస్కారం లభించింది. అనుకున్న పోటీ పడాల్సిన సందర్భం రానే వచ్చినా తనకున్న ఇబ్బందులు బాధలు అన్నింటినీ అధిగమించి ఈ దేశం కోసం అంతకు మించి తన తండ్రి కోసం ఇక్కడకి వచ్చి పతకం తీసుకు వెళ్లాలన్న లక్ష్యంతో టోర్నీలోకి దిగింది అరుణ. ఈ [illegible]... సుదీర్ఘ కాలంగా సాధన [illegible] వాల్ట్ ఈవెంట్‌లో తన సహజ [illegible] పోయింది. చివరిక్షణంలో పతకం [illegible] ఇంతాకాదు. ఇన్నాళ్లూ దేశం [illegible] సాధించగలినందుకు కించత్ [illegible] తన తండ్రి గుర్తుకు వచ్చి చాలా [illegible] ప్రతిభాపాటవాలను అమితంగా [illegible] ఆమెని దేశం యావత్తు [illegible] విషయం తనకు ఇంకా గుర్తేనని [illegible] కూడా అలాంటి గుర్తింపు [illegible] కోరు కున్నాను. ప్రస్తుతం సాధించిన పతకంతో తన సత్తా ఏంటో అందరికీ తెలియడం ఆనందంగా ఉందని చెప్పారామె. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాదిం చి దేశానికి మంచి పేరు తీసుకువస్తానని ప్రతిజ్ఞగా తీసుకున్నట్లు చెప్పారామె.

. త్వరలో జరగనున్న కామన్వెల్త్ క్రీడలతో పాటు ఆపై జరగనున్న ఆసియా క్రీడలలో పాల్గొని పతకా లు గెలుచుకోవడంపైనే పూర్తి దృష్టి సారించిన ఆమె తాష్కెంటలో తిరిగి శిక్షణ పొందేందుకు వెళ్తేంది. వీటిలో పథకాలు సాధించడంతో పాటు టోక్యో ఒలింపిక్స్‌లో పతకం సాధించమే తన లక్ష్యంగా ప్రకటించుకుంది ఆమె.

తెలంగాణ సిఎం నజరానా

ఒలింపిక్స్‌లో పతకమే లక్ష్యంగా జిమ్నాసిక్స్‌లో మరింత శిక్షణ పొందాలని బుద్దా అరుణారెడ్డికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్రావు సూచించారు. అందుకు ఆస్ట్రేలియాలో పొందే శిక్షణ తదితరాలకు అవసరమయ్యే ఖర్చు రెండు కోట్లను ప్రభుత్వం తర వున అందజేయడానికి సిద్ధమని ఆయన ప్రకటించారు. ప్రగతి భవన్‌లో ఆమె ముఖ్యమంత్రిని కలసిన సందర్భంగా జిమ్నాస్టిక్ కాంస్య పతక విజేతగా అరుణను ఘనంగా సన్మానించి, అభినం దనలతో ముంచెత్తారు. ఏం చేస్తావో తెలియదు తెలంగాణకు ఒలింపిక్స్‌లో పతకం తీసురావాలని ఆమెను కోరుతూ వరాల జల్లు ప్రకటించారు. ఈ సందర్భంగా క్రీడల మంత్రి పద్మరావు గౌడ్, శాప్ చైర్మన్ వెంకటేశ్వరరావు సమక్షంలో బుద్దా అరుణారెడ్డిని అభినందిం చారు. ఆమెను జిమ్నాస్టిక్ వైపు అడుగులు వేయించిన కరాటే మాస్టార్ బాల సుబ్రమణ్యం కాగా అరుణ కోచ్ బ్రిజ్ కిషోర్ ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న ముఖ్యమంత్రి రూ. 50 లక్షల బహుతి నజరాన ఇస్తానని తెలిపడం విశేషం. ఈ సందర్భంగా తనని అత్యున్నత శిఖరాలపై చూడాలన్న కాంక్ష నెరవేరుస్తనని అరుణ ముఖ్యమంత్రికి చెప్పారు. ఈ సమయంలో అరుణతో పాటు ఆమె తల్లి కుటుంబసభ్యులు ఉన్నారు.

– సత్యగోపాల్, హైదరాబాద్


"ఆత్మరక్షణ కోసం నేర్చుకున్న క్రీడ తనకు అంతర్జాతీయ స్థాయికి పేరు తెస్తుందనే నమ్మకం తొలినాళ్ల నుంచి ఉంది. ఆ దిశగా కరాటేతో పాటు తన తల్లిదండ్రులు జిమ్నాస్టిక్స్ లో ఇప్పించిన శిక్షణే నేడు జిమ్నాస్టిక్స్ ప్రపంచ కప్‌లో కాంస్య పతకం సాధించిన తొలి భారతీయురాలిగా గుర్తింపు అందించింది. ఇది చాలా సంతోషకర విషయం ఈ స్ఫూర్తితో దేశం కోసం మరిన్ని విజయాలు అందుకోవటంతో పాటు రానున్న ఒలింపిక్‌లో కచ్చితంగా పతకం తీసుకురావటమే నా అంతిమ లక్ష్యం"



ఇటీవల హైదరాబాద్‌లో తన కుటుంబ సభ్యులతో కలసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావుని కలుసుకుని అభినందనలు అందుకుంటున్న అరుణ రెడ్డి. చిత్రంలో మంత్రి పద్మారావు ఉన్నారు.



అరుణ రెడ్డిని అభినందిస్తున్న ఒలింపిక్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (ఒఏటీ) అధ్యక్షుడు ప్రొఫెసర్ కె. రంగారావు, తెలంగాణ జిమ్నాస్టిక్స్ సంఘం కార్యదర్శి కె.మహేశ్వర్





ఎన్టీయార్ ప్యార్‌లో పూజా హెగ్డే

యంగ్ టైగర్ ఎన్టీఆర్-మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కాంబినేషన్‌లో ఓ చిత్రం రూపొందాలని ఎంతో కాలంగా అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రం హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌లో ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకోబోతోంది.

ఇది హీరోగా ఎన్టీర్‌కి 28 చిత్రం కాగా.. ఈ చిత్రంలో అందాల భామ పూజా హెగ్డేను హీరోయిన్‌గా ఎంపిక చేసారు. సంగీతాన్ని థమన్.. ఛాయాగ్రహణం పి. ఎస్. వినోద్ అందిస్తారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ అధినేత సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు) ఈ చిత్రాన్ని నిర్మించ నున్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో రూపొందే ఈ తొలి చిత్రాన్ని తమ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ నిర్మించటం ఎంతో ఆనందంగా ఉందని నిర్మాత సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు) తెలిపారు. ఏప్రిల్‌లో ఈ చిత్రం షూటింగ్ ప్రారంభమవుతుందని అన్నారు. ఈ సంవత్సరం ద్వితీయ భాగంలో చిత్రాన్ని విడుదల చేయనున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ సంస్థ జులాయి, సన్ ఆఫ్ సత్యమూర్తి, అ..ఆ, వంటి ఘనవిజయం సాధించిన చిత్రాలను నిర్మించిన విషయం తెలిసిందే!!



ఎన్నటికీ తీరని ఓ లోటు!

దక్షిణాదితోపాటు ఉత్తరాది సినిమాలో కూడా నటిగా తనదైన ముద్రను చూపించి 300 సినిమాల్లో నటించి మెప్పించిన నటీమణి శ్రీదేవి. ఇటీవల ప్రమాదవశాత్తు దుబాయ్‌లో ఆమె కన్నుమూశారు. ఈ సందర్భంగా తెలుగు పరిశ్రమ ఆమెకు సంతాపాన్ని ప్రకటిస్తూ సంస్మరణ సభను నిర్వహించారు. టి.సుబ్బిరామిరెడ్డి కళాపరిషత్ ఆధ్వర్యంలో శ్రీదేవి సంతాప సభ జరిగింది. తెలుగు చిత్రసీమకు చెందిన పలువురు నటీ నటులు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీదేవితో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. 'శ్రీదేవి మళ్లీ శ్రీదేవిగానే పుట్టాలి. ఆమె లేని లోటు ఎవరూ తీర్చలేనిది' అన్నారు.

ఈ కార్యక్రమంలో కళాబంధు టి.సుబ్బరామిరెడ్డి, కృష్ణంరాజు, రాజశేఖర్, జగపతిబాబు, జయప్రద, జయసుధ, అమల, కోట శ్రీనివాసరావు, కవిత, జీవిత, సి.కల్యాణ్, పి.సుశీల, నివేదా థామస్, బి.వి.ఎస్,ఎన్.ప్రసాద్, ఉపాసన, పరుచూరి గోపాలకృష్ణ, బాబూ మోహన్ తదితరులు పాల్గొన్నారు!!



చేతులు చాచి.. యుగములు వేచి



విజయ్ దేవరకొండతో జ్ఞానవేల్ రాజా చిత్రం ప్రారంభం!

పెళ్లిచూపులు చిత్రంతో ఒక్కసారిగా లైమ్‌లైట్‌లోకి వచ్చిన విజయ్ దేవరకొండ మలి చిత్రం 'అర్జున్‌రెడ్డి'తో వరల్డ్‌వైడ్‌గా ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. తాజాగా విజయ్ దేవరకొండ హీరోగా మెహరీన్ హీరోయిన్‌గా 'ఇంకొక్కడు' ఫేమ్ ఆనంద్ శంకర్ దర్శకత్వంలో స్టూడియో గ్రీన్ పతాకంపై కె.ఇ.జ్ఞానవేల్‌రాజా తెలుగు, తమిళ్‌లో నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెం. 14 చిత్రం మార్చి 5న హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, కె.ఎస్.రామారావు, బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్, మైత్రి మూవీస్ అధినేతలు నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, స్వప్న దత్, ప్రముఖ దర్శకులు వంశీ పైడిపల్లి, మెహర్ రమేష్, సందీప్ రెడ్డి వంగా పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ మెహరీన్‌లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ క్లాప్‌నివ్వగా, సందీప్ రెడ్డి వంగా కెమెరా స్విచాన్ చేశారు. అనంతరం ఏర్పాటైన ప్రెస్‌మీట్‌లో హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ మెహరీన్ దర్శకుడు ఆనంద్ శంకర్, నిర్మాత కె.ఇ. జ్ఞానవేల్ రాజా, కెమెరామెన్ శాంత, ఆర్ట్ డైరెక్టర్ కిరణ్, డిజైనర్ శ్రావ్య పాల్గొన్నారు.

హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ - "రోజులు చాలా ఫాస్ట్‌గా గడిచిపోతున్నాయి. ఇప్పుడిప్పుడే యాక్టింగ్ నేర్చుకుంటున్నాను. స్టూడియో గ్రీన్ కె.ఇ. జ్ఞానవేల్ రాజాగారి బేనర్‌లో సినిమా చేస్తున్నందుకు చాలా ప్రౌడ్‌గా ఫీలవుతున్నాను. స్క్రిప్ట్ వినగానే చాలా ఎగ్జైట్ అయ్యాను. ఫస్ట్‌టైమ్ తెలుగు, తమిళ్‌లో సినిమా చేస్తున్నాను. సినిమా ఎప్పుడెప్పుడు చెయ్యాలా అని యాంగ్జైటింగ్‌గా వుంది. బోర్డ్ ఎగ్జామ్స్ రాస్తున్నప్పుడు ఎంత టెన్షన్ పడ్డానో అంతే టెన్షన్‌గా అనిపిస్తుంది. డేట్స్ లేకపోయినప్పటికీ స్క్రిప్ట్ నచ్చడంతో.. ఎలాగైనా సినిమా చేయాలని డేట్స్ అడ్జస్ట్ చేసి సినిమాకి ఓకే చెప్పాను. స్క్రిప్ట్ ఖతర్నాక్‌గా వుంది. యంగ్ టాలెంటెడ్ టీమ్‌తో వర్క్ చేస్తున్నందుకు చాలా హ్యాపీగా వుంది" అన్నారు.

నిర్మాత కె.ఇ. జ్ఞానవేల్ రాజా మాట్లాడుతూ- "అర్జున్‌రెడ్డి' మూవీ ఐదుసార్లు థియేటర్‌లో చూశాను. విజయ్ దేవరకొండ అమేజింగ్ యాక్టర్. స్టూడియో గ్రీన్ బేనర్‌లో ఫస్ట్‌టైమ్ డైరెక్ట్ తెలుగు సినిమా విజయ్ దేవరకొండ చేస్తున్నందుకు చాలా హ్యాపీగా వుంది' అన్నారు.

దర్శకుడు ఆనంద్ శంకర్ మాట్లాడుతూ - "విక్రమ్‌తో 'ఇంకొక్కడు' సినిమా తర్వాత తెలుగు ప్రేక్షకులను మరోసారి పలకరించబోతున్నాను. జ్ఞానవేల్ రాజా బిగ్ ప్రొడ్యూసర్. సత్యరాజ్, నాజర్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు' అన్నారు!!



తారామణి

అంజలి, ఆండ్రియా, వసంత్ రవి ప్రధాన పాత్రల్లో రామ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'తారామణి'. ఈ చిత్రం తమిళ్‌లో విడుదలై ఘనవిజయం సాధించింది. ఈ చిత్రాన్ని తెలుగులో అదే పేరుతో జె.ఎస్.కె. ఫిలిం కార్పొరేషన్ సమర్పణలో డి.వి. సినీ క్రియేషన్స్ పతాకంపై డి.వెంకటేష్ అందిస్తున్నారు. 'చేతులు చాచి.. యుగములు వేచి, నీకై ఎదురుచూస్తుంటాలే.. నీ కనుమేరల దారులలోన.. నా ఎద లాంతర వెలుగయ్యాలే..' అంటూ సాగే మొదటి పాటను ప్రముఖ సంగీత దర్శకురాలు, సింగర్ యం.యం.శ్రీలేఖ విడుదల చేశారు.

యం.యం.శ్రీలేఖ మాట్లాడుతూ.. 'తమిళ్‌లో సక్సెస్‌ఫుల్‌గా రన్ అయిన సినిమాను తెలుగులో తీసుకురావడం చాలా హ్యాపీగా ఉంది. ఇది నార్మల్ మూవీ కాదు. కరెంట్ ఎఫైర్స్‌తో ఉండే సినిమా ఇది. అన్ని ఎలిమెంట్స్ ఉంటూనే లేడీస్‌కి బాగా కనెక్ట్ అయ్యే సినిమా. ఎందుకంటే నేను కూడా ఈ సినిమా చూశాను. బాగా కనెక్ట్ అయ్యాను. మహిళలు ఎలా కష్టపడుతున్నారు, ఫ్యామిలీ ప్రాబ్లమ్స్‌ని ఎలా ఫేస్ చేస్తున్నారు, వాటిని ఎలా అధిగమిస్తున్నారు అనేది ఈ సినిమాలో చూపించారు. వీటితోపాటు లవ్, ఎమోషన్.. ఇలా అన్నీ కలిసి ఉన్న సినిమా. వెంకటేష్‌గారు ఈ సినిమాని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఆయనకు ఈ సినిమా మంచి పేరుతోపాటు లాభాలు కూడా తెచ్చిపెట్టాలి. యువన్ శంకర్‌రాజా పాటల గురించి చెప్పక్కర్లేదు. వండర్‌ఫుల్ సాంగ్స్. డైరెక్టర్ రామ్ చాలా బాగా సినిమాని తీశారు. వెంకటేష్‌గారు స్ట్రెయిట్ మూవీస్ తీసి సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా మంచి పేరు తెచ్చుకోవాలి' అన్నారు.

నిర్మాత డి.వెంకటేశ్ మాట్లాడుతూ.. 'శ్రీలేఖగారు చెప్పినట్లుగా లేడీ ఆడియన్స్‌కి బాగా రీచ్ అయ్యే చాలా మంచి సినిమా ఇది. తమిళ్‌లో ఏడెనిమిది వారాలు ఆడి మంచి కలెక్షన్స్ రాబట్టిన సినిమా 'తారామణి'. తెలుగులో అంతకంటే పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నాను' అన్నారు!!



మరో మన్యంపులి యుద్ధభూమి

మాతృభూమిపై 'యుద్ధభూమి' ప్రచారచిత్రం విడుదల చేసిన సందర్భంగా మోహన్‌లాల్

ఇండో-పాక్ బోర్డర్‌లో 1971లో జరిగిన రియల్ ఇన్సిడెంట్స్ బేస్ చేసుకుని మలయాళంలో రూపొందిన చిత్రం 'బియాండ్ద బోర్డర్స్'. మలయాళం సూపర్ స్టార్ మోహన్‌లాల్, టాలీవుడ్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ తనయుడు అల్లు శిరీష్ హీరోలుగా నటించిన ఈ చిత్రానికి మేజర్ రవి దర్శకుడు. గతేడాది మలయాళంలో విడుదలై ఘన విజయం సాధించిన ఈ చిత్రాన్ని జాష్ రాజ్ ప్రొడక్షన్స్, శ్రీ లక్ష్మి జ్యోతి క్రియేషన్స్ బేనర్స్‌పై ఎయన్ బాలాజీ తెలుగులోకి 'యుద్ధభూమి' పేరుతో అనువదిస్తున్నారు. అనువాద కార్యక్రమాలు ఫైనల్ దశలో ఉన్న ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను తన మాతృభూమి కేరళలో మోహన్‌లాల్ విడుదల చేశారు. మోహన్‌లాల్ మాట్లాడుతూ...'మేజర్ రవి అద్భుతమైన దర్శకుడు. ఆర్మీలో తను చాలా కాలం పనిచేయడంతో ఆర్మీ బ్యాక్ డ్రాప్ ఇప్పటికి పది సినిమాలు తీసారు. అందులో ఐదు సినిమాలు నాతోనే చేశారు. తనకు దేశభక్తి ఎక్కువ. తెలుగులోకి అనువాదమవుతోన్న 'యుద్ధభూమి' కూడా ఆర్మీ బ్యాక్ డ్రాప్ లో రూపొందింది. నాకు చాలా సంతృప్తినిచ్చిన చిత్రం. సహజత్వానికి దగ్గరగా ఉండేలా ఒరిజినల్ బోర్డర్ లో చాలా వరకు చిత్రీకరించడం జరిగింది. అల్లు శిరీష్ ఎనర్జిటిక్ పరార్మేన్స్ చేశాడు. తనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం చాలా హ్యాపీగా అనిపించింది. చిన్న చిన్న సజెషన్స్ తీసుకుంటూ మంచి నటన కనబరిచాడు. మలయాళంలో విమర్శకులు ప్రశంసలు అందుకుంది. తెలుగులో 'మన్యంపులి' చిత్రాన్ని ఆదరించినట్టుగానే 'యుద్ధభూమి' చిత్రాన్ని కూడా ఆదరిస్తారని కోరుకుంటున్నా' అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు మేజర్ రవి, నిర్మాత ఎ.ఎన్.బాలాజీ పాల్గొన్నారు!!

సమసమాజం కోసం ఆ నలుగురు ఏం చేశారు?



తారానీలు కార్పొరేషన్ పతాకంపై అనురాగ్(ఎమ్.ఎస్.బాబు) స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న తాజా చిత్రం ప్రారంభమైంది. అనిల్ నెమలి హీరోగా పరిచయమవుతున్నారు. మేఘన కథానాయిక. నాయకానాయికలపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీరామ్ క్లాప్‌నివ్వగా, భూపతి రాజా కెమెరా స్విచ్చాన్ చేశారు. దాసరి కిరణ్‌కుమార్ గౌరవ దర్శకత్వం వహించారు. ప్రారంభోత్సవ వేడుకకు లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దర్శకనిర్మాత ఎమ్.ఎస్ బాబు మాట్లాడుతూ.. 'ప్రతిఘటన, నేటిభారతం తరహాలో విప్లవభావాలతో సాగే చిత్రమిది. నలుగురు కుర్రాళ్లు సమాజంలో ఏ విధంగా మార్పు తీసుకొచ్చారు.. మతకల్లోలాలు జరగకుండా సంఘవిద్రోహుల పన్నాగాన్ని ఎలా అడ్డుకున్నారనేది చిత్ర ఇతివృత్తం. ఈ నెల 25 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం' అన్నారు!!

తోపులా ఫీలయితే?



లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్' ఫేమ్ సుధాకర్ కొంత విరామం అనంతరం మళ్లీ వెండితెరపై కనువిందు చేసేందుకు సన్నద్ధమవుతున్నాడు. హరనాథ్‌బాబు.బి దర్శకత్వంలో యునైటెడ్ ఫిలిమ్స్ పతాకంపై డి.శ్రీకాంత్ నిర్మిస్తున్న చిత్రం 'నువ్వు తోపురా'. షూటింగ్ పూర్తి చేసుకొన్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటోంది.

హీరో సుధాకర్ కొమాకుల మాట్లాడుతూ.. 'యువతరం తమని తాము ఈ పాత్రలో చూసుకుంటారు. ప్రేక్షకులకి ఒక మంచి చిత్రాన్ని అందించాలనే ఉద్దేశంతో కథానుసారంగా ఉత్తమ నిర్మాణ విలువలతో ఈ చిత్రాన్ని నిర్మించారు' అన్నారు.

నిర్మాత డి.శ్రీకాంత్ మాట్లాడుతూ.. 'నువ్వు తోపురా" టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. అత్యుత్తమ సాంకేతిక నిపుణులతో తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని మా దర్శకుడు హరినాధ్ బాబు.బి చాలా బాగా తెరకెక్కిస్తున్నారు. కృష్ణవంశీ-వైవిఎస్ చౌదరిల వద్ద శిష్యరికం చేశారాయ. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. త్వరలోనే చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం' అన్నారు!!

నీకేమైనా పిచ్చా?



మరీ ఎప్పుడూ సీరియస్ పాత్రలు చేస్తే తన కెరీర్‌కి అంత మంచిది కాదనుకుందో ఏమో.. 'క్వీన్' వంటి సినిమాలు చేసి.. ప్రస్తుతం క్రిష్ దర్శకత్వంలో 'ఝాన్సీ లక్ష్మీభాయ్' సినిమా చేస్తున్న కంగనా.. 'మెంటల్ క్యాహై' చిత్రంలో నటిస్తోంది. ఈ చిత్రం ఫస్ట్ లుక్ ఇటీవల విడుదల చేశారు. అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా.. ఏక్తా కపూర్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి కె.రాఘవేంద్రరావు తనయుడు ప్రకాష్ కోవెలమూడి దర్శకుడు కావడం విశేషం. ప్రకాష్ ఇంతకుముందు 'అనగనగా ఒక ధీరుడు, సైజ్ జీరో' చిత్రాలకు దర్శకత్వం వహించారు. అయితే ఆ చిత్రాలు ఆశించిన రీతిలో విజయం సాధించలేదు. ఇప్పుడు తన మిత్రుడు క్రిష్ సహాయంతో కంగనా రనౌత్‌ను మెప్పించి.. బాలీవుడ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నాడు!!

సరోగసీతో సన్నీ లియోన్ సంతానం



పోర్న్ స్టార్‌గా పాపులర్ అయి.. ఆ పాపులారిటీ ఆధారంగా మెయిన్ స్ట్రీమ్ సినిమాలు సైతం చేస్తున్న సన్నీ లియోన్ మన తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలే. 'కరెంట్ తీగ, గరుడవేగ' వంటి సినిమాలు చేసిన సన్నీ లియోన్ సరోగసీ విధానం ద్వారా కవల పిల్లలకు జన్మనిచ్చింది. ఇప్పటికే ఈ సెక్సిణి ఒక ఆడపిల్లను దత్తత తీసుకుంది. తన భర్త డేనియల్ వెబర్, మరియు తన ముగ్గురు పిల్లలతో కలిసి ఫోటోలకు ఫోజులిచ్చిన సన్నీ లియోన్.. తను దత్తత తీసుకున్న ఆడబిడ్డకు నిషా వెబర్ అని, మగ పిల్లలకు ఆషిర్ సింగ్ వెబర్, నోహ్ సింగ్ వెబర్' అని నామకరణం చేశామని పేర్కొంది!!



తాజ్‌మహల్ సందర్శకులకు గుడ్ న్యూస్

- ఇక సూర్యోదయానికి ముందే టిక్కెట్ల విక్రయం
- సూర్యోదయానికి 45 నిమిషాలకు ముందే టిక్కెట్ కౌంటర్లు ఓపెన్
- లోక్‌సభలో కేంద్ర మంత్రి మహేశ్ శర్మ వెల్లడి

న్యూఢిల్లీ : ప్రపంచ ఏడు వింతల్లో ఒకటైన 'తాజ్‌మహల్'ను సందర్శించాలనుకునే వారికి ఓ శుభవార్త. ఈ అపురూప కట్టడాన్ని వీక్షించాలనుకునే పర్యాటకులు గంటలు గంటలు క్యూల్లో పడిగాపులు పడనవసరం లేదు. ఇకపై సూర్యోదయానికి 45 నిమిషాల ముందే టిక్కెట్లను విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. తద్వారా గేట్లు తెరవడానికి ముందే సందర్శకులు టిక్కెట్లు తీసుకుని మహల్ వీక్షణకు రెడీగా ఉండవచ్చు. కేంద్ర సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి మహేశ్ శర్మ ఈ విషయాన్ని సోమవారం లోక్‌సభలో వెల్లడించారు. తాజ్‌మహల్ సందర్శన వేళల్లో మాత్రం ఎలాంటి మార్పులూ చేయలేదని ఆయన చెప్పారు. సూర్యోదయానికి 45 నిమిషాల ముందుగా టిక్కెట్ కౌంటర్లను తెరిచి సూర్యాస్తమయానికి 30 నిమిషాల ముందు మూసేస్తామని ఆయన తెలిపారు. భారత పురావస్తు శాఖ జనవరి 25న జారీ చేసిన ఆదేశాల ప్రకారం, తాజ్ మహల్ సందర్శనకు సంబంధించిన ప్రధాన గేట్లను సూర్యోదయానికి అర గంట ముందు తెరిచి, సూర్యాస్తమయానికి అర గంట ముందు మూసేస్తున్నట్లు మంత్రి చెప్పారు. శుక్రవారాల్లో సెలవు కారణంగా వారసత్వ సంపదగా భావితరాలకు అందివస్తున్న మొఘల్ కాలం నాటి ఈ కట్టడం సందర్శనకు వీలు ఉండదు.

యూపీలో పెను సంచలనం



- ఉప ఎన్నికల కోసం ఒక్కటైన బద్ధ శత్రువులు
- 11న గోరఖ్‌పూర్, ఫూల్పూర్ లోక్‌సభ స్థానాలకు ఉప ఎన్నికలు
- చేతులు కలిపిన బీఎస్పీ, ఎస్పీ
- బీజేపీని ఓడించేందుకు ఒక్కటైన శత్రువులు

లక్నో: ఉత్తర ప్రదేశ్ రాజకీయాల్లో ఇది పెను సంచలనంగానే చెప్పుకోవాలి. రెండు దశాబ్దాలుగా ఉప్పు, నిప్పులా ఉన్న బీఎస్పీ, ఎస్పీ ఒక్కటయ్యాయి. ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీ విజయ ఢంకా మోగించిన మరునాడే ఈ ఘటన చోటు చేసుకోవడం గమనార్హం. గోరఖ్‌పూర్, ఫూల్పూర్ లోక్‌సభ స్థానాలకు త్వరలో ఉప ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సమాజ్‌వాదీ పార్టీకి మద్దతు ఇస్తున్నట్టు బహుజన్ సమాజ్ పార్టీ ప్రకటించి సంచలనం రేపింది. ఈ నెల 11న ఈ రెండు స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. 14న ఫలితాలు వెల్లడించనున్నారు. బీఎస్పీ, ఎస్పీ దగ్గర కావడం 2015 నాటి బీహార్ ఎన్నికలను తలపిస్తున్నాయి. ఆ ఎన్నికల్లో బీజేపీని ఎదురొడ్డేందుకు చిరకాల శత్రువులైన జేడీయూ, ఆర్జేడీ ఒక్కటయ్యాయి. ఇప్పుడు ఇదే ఫార్ములాను బీఎస్పీ, ఎస్పీ అనుసరిస్తున్నాయి. పోలింగ్‌కు మరి ఐదు రోజులే గడువు ఉన్న నేపథ్యంలో గోరఖ్‌పూర్, ఫూల్పూర్‌లో ఆదివారం ప్రచారం చేసిన బీఎస్పీ నేతలు అక్కడి ఎస్పీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించారు. ఎస్పీ నేతల సమక్షంలో గోరఖ్‌పూర్, అలహాబాద్ బీఎస్పీ కో ఆర్డినేటర్లు ఘన్‌శ్యామ్ కర్వార్, అశోక్ గౌతమ్ ఈ ప్రకటన చేశారు. అయితే, ఈ ప్రకటనపై ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ నుంచి ఇప్పటి వరకు ఎటువంటి స్పందనా లేదు. బీఎస్పీ అధినేత్రి మాయావతి మాట్లాడుతూ, బీఎస్పీ, ఎస్పీ మధ్య ఎటువంటి పొత్తూ ఉండబోదని, కానీ, బీజేపీతో పోరాడే ఏ పార్టీకైనా తాము మద్దతు ఇస్తామని మనసులోని మాటను బయటపెట్టారు. మరో వైపు, వచ్చే నెలలో జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో బీఎస్పీకి ఎస్పీ మద్దతు ఇచ్చే అంశంపైనే తాజా పరిణామాలు ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు. రాజ్యసభ ఎన్నికల్లో తమకు మద్దతు ఇస్తే ఏప్రిల్‌లో జరగనున్న లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికల్లో ఎస్పీకి మద్దతు ఇస్తామని మాయావతి తెలిపారు.



కుదుటపడని గోవా ముఖ్యమంత్రి ఆరోగ్యం

- వైద్యుల సూచనతో అవసరమైతే విదేశాలకు
- మరిన్ని వైద్య పరీక్షల కోసం ముంబయికి
- వైద్యులు సూచిస్తే మెరుగైన చికిత్స కోసం విదేశానికి ప్రయాణం
- వెల్లడించిన సీఎం పర్సనల్ సెక్రటరీ
- గత నెల 15 నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న పారికర్



పణజీ : గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ ఆరోగ్యం ఇంకా కుదుటపడలేదు. ఆయన గత కొన్ని రోజులుగా అస్వస్థతతో బాధపడుతున్నారు. ఆ అస్వస్థత ఏమిటన్నది ఇదమిత్థంగా బయటకు వెల్లడించకుండా గోప్యత పాటిస్తుండడంతో సందేహాలకు అవకాశం ఇస్తోంది. 62 ఏళ్ల ఈ బీజేపీ నేత ఫిబ్రవరి 25న గోవా మెడికల్ కళాశాల ఆసుపత్రిలో చేరారు. ఆ సమయంలో డీ హైడ్రేషన్, తక్కువ బ్లడ్ ప్రెషర్‌తో ఉన్నట్టు సమాచారం బయటకు విడుదల చేశారు. ఆయన ఆరోగ్యం స్థిరంగానే ఉందని సీఎం కార్యాలయం ప్రకటించింది కూడా. అంతకు ముందే ఆయన గత నెల 15న ముంబయిలోని లీలావతి ఆసుపత్రిలో పాక్షిక పక్షవాతంతో చేరారు. 22న డిశ్చార్జ్ అయ్యారు. తిరిగి మూడు రోజుల్లోనే ఆసుపత్రిలో చేరడంతో తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్నారేమోనన్న సందేహాలు తలెత్తాయి. అయితే, గోవా ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి రూపేష్ కామత్ వెల్లడించిన తాజా సమాచారం మేరకు మనోహర్ పారికర్ మరిన్ని వైద్య పరీక్షల కోసం మరోసారి ముంబయి వెళ్లనున్నారు. అక్కడి వైద్యుల సూచన మేరకు అవసరమైతే తదుపరి చికిత్స కోసం విదేశాలకు వెళతారు. ఆయన చికిత్స కోసం అమెరికాకు వెళ్లనున్నారని గతంలోనే వార్తలు వచ్చాయి.

చైనాకు ప్రధాని మోడీ...భారత్‌కు చైనా అధ్యక్షుడు...

- ఈ ఏడాది అగ్ర నేతల పర్యటనలు
- జూన్‌లో చైనాకు ప్రధాని మోడీ
- ఎస్‌సిఒ సదస్సుకు హాజరు
- ఆ తరువాత భారత్‌కు రానున్న జిన్ పింగ్



న్యూఢిల్లీ : చైనా కమ్యూనిస్ట్ పార్టీ అత్యున్నత నేత, ఆ దేశాధ్యక్షుడు జిన్ పింగ్ ఈ ఏడాది భారత్‌లో పర్యటించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఆయన రాక కంటే ముందే భారత ప్రధాని నరేంద్ర మోడీ చైనాలో పర్యటించనున్నారు. దీంతో అరుదైన పర్యటనలకు ఈ ఏడాది వేదికగా నిలవనుంది. షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సిఒ) సదస్సులో పాల్గొనేందుకు మోడీ ఈ ఏడాది జూన్‌లో చైనా పర్యటనకు వెళ్లనున్నారు. దీంతో 2015 నుంచి ప్రధాని మోడీ చైనాలో పర్యటించడం నాలుగో సారి అవుతుంది. అలాగే, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ కూడా ఈ ఏడాది భారత్‌లో పర్యటించనున్నట్టు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాల సమాచారం. రానున్న నెలల్లో ఇరు దేశాల మధ్య అధికారుల స్థాయిలోనూ చర్చలు జరగనున్నాయి. చైనా విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి యాంగ్ ఈ కూడా రానున్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న విభేదాలను తగ్గించుకునే ప్రయత్నాలు కొనసాగనున్నాయి.

లాలూ కుమార్తె, అల్లుడికి ఊరట



న్యూఢిల్లీ : ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె మీసా భారతి, ఆమె భర్త శైలేష్ కుమార్‌కు కొంచెం ఊరట లభించింది. మనీ లాండరింగ్ కేసులో వీరికి ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక కోర్టు నేడు బెయిల్ మంజూరు చేసింది. కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదన్న షరతు విధించింది. మనీ లాండరింగ్ కేసులో ఈడీ గత డిసెంబర్ 23న కోర్టులో మీసా భారతి, శైలేష్ కుమార్‌కు వ్యతిరేకంగా తుది నివేదిక దాఖలు చేసింది. షెల్ సంస్థల ద్వారా ఈ దంపతులు 1.2 కోట్ల మేర అక్రమంగా నగదు చలామణికి కుట్ర పన్నినట్టు ఈడీ ఆరోపణ. ఢిల్లీలో మీసా భారతి, ఆమె భర్త కలిసి తమ కంపెనీ మిషైల్ ప్యాకర్స్ అండ్ ప్రింటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట కొనుగోలు చేసిన ఫార్మ్ హౌస్‌కు సంబంధించిన కేసు ఇది. 2008-09లో జరిగిన ఈ లావాదేవీ రూపంలో రూ. 1.2 కోట్ల అక్రమ నగదు చలామణి జరిగినట్టు ఈడీ ఆరోపిస్తోంది.

కేసీఆర్‌తో నేను మాట్లాడింది నిజమే



- కేసీఆర్ వ్యాఖ్యలను స్వాగతించిన హేమంత్ సోరెన్
- చాలా అంశాలపై ఇరువురమూ చర్చించాం
- బీజేపీ వ్యతిరేక శక్తులన్నీ ఒకే వేదికపైకి
- ఆ సత్తా ఉన్న నేతల్లో కేసీఆర్ ఒకరు



రాంచీ : దేశంలో థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు ఖాయమని, దానికి తానే నాయకత్వం వహించేందుకు సిద్ధమని తెలంగాణ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు చేసిన వ్యాఖ్యలను ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ కుమారుడు హేమంత్ సోరెన్ స్వాగతించారు. తృతీయ కూటమి విషయమై కేసీఆర్‌తో తాను మాట్లాడానని ఆయన స్పష్టం చేశారు. తాము చాలా అంశాలపై చర్చించామని, రైతులు, గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితులపై ఒకరి అభిప్రాయాలను ఒకరం పంచుకున్నామని చెప్పారు. తాగునీరు, ఆరోగ్యం, రైతుల ఆత్మహత్యలు వంటివి దేశంలో పరిష్కారం లేని సమస్యలుగానే ఉన్నాయని అన్నారు. ఈ సమస్యలపై రైతులు, బడుగు, బలహీన వర్గాల తరఫున రాజకీయ పార్టీలు పోరాడాల్సిన అవసరం ఉందని, కేసీఆర్ వంటి ఉద్యమ నేత ముందు నిలిస్తే పోరాటంలో విజయం త్వరగా సాధించవచ్చని హేమంత్ అభిప్రాయపడ్డారు. తమ రాష్ట్రంలో బీజేపీతో ఒంటరిగా పోరాడుతున్నామని, ఆ పార్టీకి బదులిచ్చే సత్తా తమకు ఉందని తెలిపారు. ఇదే విధంగా అనేక రాష్ట్రాల్లో బలమైన నాయకులు ఉన్నారని, వారంతా కలిస్తే జాతీయ స్థాయిలో బీజేపీని ఎదుర్కోవచ్చని అన్నారు. ఈ శక్తులన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే సత్తా గల నేతల్లో కేసీఆర్ ఒకరని తెలిపారు.

దేశం విడిపోవడానికి కారణం మహ్మద్ అలీ జిన్నా కాదు

- ఫరూఖ్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు
- దేశ విభజనకు కారణం జవహర్ లాల్ నెహ్రూ, వల్లభాయ్
- పటేల్, మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్
- సిక్కులు, ముస్లింలకు ప్రత్యేక ప్రాతినిధ్యం కల్పించేందుకు వారు అంగీకరించలేదు
- జిన్నా తొలుత పాకిస్తాన్ కావాలని అడగలేదు



జమ్మూ : దేశ విభజనకు మహ్మద్ అలీ జిన్నా కారణమని ఆరోపిస్తుంటారని, కానీ వాస్తవానికి అప్పటి జాతీయ నేతలు జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్‌లే కారణమని జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్మమంత్రి ఫరూఖ్ అబ్దుల్లా ఆరోపించారు. దేశ విభజనకు కారకులెవరన్న దానిపై సుదీర్ఘ కాలంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జమ్మూలోని షేర్ ఎ కాశ్మీర్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఫరూఖ్ అబ్దుల్లా మాట్లాడుతూ, ముస్లింలకు మైనారిటీ హోదా ఇచ్చేందుకు ఈ ముగ్గురు నేతలు అంగీకరించలేదని అన్నారు. ఇదే దేశ విభజనకు దారి తీసిందని ఆయన చెప్పారు. జిన్నా పాకిస్తాన్ కావాలని మొదట్లో అడగలేదని ఆయన పేర్కొన్నారు. ముస్లింలు, సిక్కులకు ప్రత్యేక ప్రాతినిధ్యం కావాలని మాత్రమే అడిగారని ఆయన చెప్పారు. దానికి కాంగ్రెస్ నిరాకరించిందని, దీంతోనే ప్రత్యేక దేశం డిమాండ్‌కు జిన్నా మొగ్గు చూపారని భావిస్తున్నానని ఆయన అన్నారు. సిక్కులు, ముస్లింలకు ప్రత్యేక ప్రాతినిధ్యం కల్పించి ఉంటే దేశం విడిపోయేది కాదని, తద్వారా బంగ్లాదేశ్, పాకిస్తాన్ దేశాలు కూడా ఉండేవి కాదని, కేవలం భారతదేశం ఉండేదని ఆయన తెలిపారు. మతం ఆధారంగా రాజకీయాలు చేయడం వల్ల దేశాభివృద్ధి, ఐక్యత, శాంతికి విఘాతం కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. మతం ఆధారంగా మరోసారి దేశాన్ని విభజించవద్దని ఆయన బీజేపీని కోరారు.

మేఘాలయలో అతిపెద్ద పార్టీగా అవతరించినా కాంగ్రెస్‌కు భంగపాటు

- బీజేపీ మంత్రాంగంతో అధికారం దూరం
- 21 సీట్లు సాధించినా దక్కని అధికారం
- 2 సీట్లున్న బీజేపీ పన్నిన వ్యూహంలో విలవిల
- 6న కాన్‌రాడ్ సంగ్మా సీఎంగా ప్రమాణ స్వీకారం



షిల్లాంగ్ : కాంగ్రెస్‌కు ఏదీ కలసి రావడం లేదు. మేఘాలయలో 21 సీట్లలో విజయం సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించినా భంగపాటు తప్పలేదు. 2 సీట్లు మాత్రమే సాధించిన బీజేపీ పన్నిన వ్యూహంలో చిక్కుకుని విలవిల్లాడుతోంది. తాజాగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 21 సీట్లు సాధించగా, లోక్‌సభ మాజీ స్పీకర్ పీఏ సంగ్మా కుమారుడు కాన్‌రాడ్ సంగ్మా నేతృత్వంలోని నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) 19 స్థానాలను కైవసం చేసుకుంది. కాంగ్రెస్‌ను అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకు పావులు కదిపిన బీజేపీ తనలా సింగిల్ డిజిట్ స్థానాలను దక్కించుకున్న యునైటెడ్ డెమొక్రటిక్ పార్టీ (యూడీపీ), హెచ్‌ఎస్‌పీడీపీ, పీడీఎఫ్‌లను ఏకం చేసి ఎన్‌పీపీకి మద్దతు ఇచ్చేలా ఒప్పించింది. దీంతో ఎన్‌పీపీ బలం 34కు పెరిగింది. ఫలితంగా ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన బలం సమకూరింది. దీనితో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా కాన్‌రాడ్ సంగ్మాను గవర్నర్ గంగా ప్రసాద్ ఆహ్వానించారు. మంగళవారం సంగ్మా సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆదివారం సాయంత్రం గవర్నర్‌ను కలసిన సంగ్మా తనకు మద్దతు ఇస్తున్న ఎమ్మెల్యేల జాబితాను అందజేశారు.

త్రిపురలో గెలిచిన మరునాడే బీజేపీ షాకిచ్చిన మిత్ర పక్షం

- ప్రత్యేక రాష్ట్ర డిమాండ్‌ను తెరపైకి తెచ్చిన ఐపీఎఫ్‌టీ
- అధికారంలో ఏ పార్టీ ఉన్నా తమ వైఖరిలో మార్పు ఉండదన్న అధ్యక్షుడు ఎన్‌సీ దేవ్ వర్మ
- బీజేపీకి ఆదిలోనే హంసపాదు



అగర్తలా : త్రిపుర ఎన్నికల్లో గెలిచిన మరునాడే బీజేపీకి ఆ పార్టీ భాగస్వామ్య పక్షమైన ఇండిజీనస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర (ఐపీఎఫ్‌టీ) షాక్ ఇచ్చింది. ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు జరుగుతుండగానే ప్రత్యేక రాష్ట్ర డిమాండ్‌ను తెరపైకి తెచ్చింది. గిరిజనుల కోసం ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాల్సిందేనని ఆ పార్టీ అధ్యక్షుడు ఎన్‌సీ దేవ్ వర్మ డిమాండ్ చేశారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం ఏళ్లుగా పోరాడుతున్నామని, తమ డిమాండ్‌ను కేంద్రం పరిశీలిస్తుందన్న నమ్మకం ఉందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఇందు కోసం అత్యున్నత స్థాయి మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తుందని తాము ఆశాభావంతో ఉన్నట్టు చెప్పారు. అధికారంలో ఎవరు ఉన్నా తమ డిమాండ్‌లో మాత్రం మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. త్రిపురలో తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, ఐపీఎఫ్‌టీ కలసి పోటీ చేశాయి. ఎన్నికల్లో బీజేపీ- ఐపీఎఫ్‌టీ కూటమి ఘన విజయం సాధించి ఏళ్లుగా పాతుకుపోయిన లెఫ్ట్ పార్టీకి షాక్ ఇచ్చింది. 1997లో ఏర్పాటైన ఐపీఎఫ్‌టీ ఆది నుంచీ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు డిమాండ్ చేస్తూనే ఉంది. కాగా, ఐపీఎఫ్‌టీ ప్రత్యేక గళం అందుకున్నా ప్రస్తుతానికి బీజేపీకి వచ్చిన నష్టం ఏమీ లేదు. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన పూర్తి సంఖ్యాబలం బీజేపీకి ఉంది. అయితే, అధికారాన్ని చేజిక్కించుకున్న మరునాడే ఇలా ప్రత్యేక రాష్ట్రం కోసం డిమాండ్ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఐపీఎఫ్‌టీ డిమాండ్‌పై బీజేపీ నుంచి ఇప్పటి వరకు ఎటువంటి స్పందనా లేదు.

హోలీ ఏడాదికి ఒక్కసారే... నమాజ్ రోజూ ఉంటుంది



లక్నో : ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తన వివాదాస్పద వ్యాఖ్యలతో మరోసారి వార్తల్లోకి ఎక్కారు. సంవత్సరంలో హోలీ పండగ ఒక్కసారి మాత్రమే వస్తుందని, ఆ పండగను ప్రతి ఒక్కరూ గౌరవించాలని చెబుతూ, నమాజ్ రోజూ ఉంటుందని, దాన్ని చాలా సార్లు చదువుతూనే ఉంటారని వ్యాఖ్యానించారు. హోలీ గురించి మాట్లాడుతూ, నమాజ్ ప్రస్తావన తేవడం ఎందుకని ఇప్పుడు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నెల 11న ఉప ఎన్నికలు జరగనున్న ఫూల్పూర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిమిత్తం పర్యటిస్తున్న ఆదిత్యనాథ్ ఓ ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, యూపీలో నమాజ్ జరిగే సమయంలోనే హోలీ ర్యాలీ సాగుతుండడం, ఆ సమయంలో నమాజ్‌కు వెళ్లే వారిపై గులాల్ చల్లడం, ఆపై జరిగిన మత ఘర్షణల నేపథ్యంలో ఈ సంవత్సరం ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు విజ్ఞప్తి నేపథ్యంలో సున్నిత ప్రాంతాల్లో శుక్రవారం నమాజ్ సమయాన్ని 30 నిమిషాల నుంచి గంట వరకూ వాయిదా వేశారు. ఈ నిర్ణయాన్ని లక్షలాది మంది ప్రజలు స్వాగతించారు కూడా. అయితే, దాన్ని ప్రస్తావిస్తూ, యోగి చేసిన వ్యాఖ్యలు మాత్రం కాక రేపుతున్నాయి. ఆదిత్యనాథ్ ఇలా మాట్లాడడం మత ఉద్రిక్తతలను పెంచుతుందని కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ నేతలు విమర్శిస్తున్నారు.

తమిళనాడులో రజనీ పోస్టర్ల వివాదం

చెన్నైలో పలు చోట్ల ఎంజీఆర్- రజనీ ఫ్లెక్సీలు



చెన్నై : తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ రాజకీయ ప్రవేశం నేపథ్యంలో తమిళనాడు రాజకీయాల్లో కొత్త మార్పులు చోటు చేసుకునే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. మరో స్టార్ కమల్ హాసన్ మక్కళ్ నీది మయ్యమ్ పార్టీ ద్వారా ఇప్పటికే ప్రజల్లోకి వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. ఇక రజనీదే ఆలస్యం. లేట్‌గా వచ్చినా లేటెస్ట్‌గా రావలన్నదే తలైవర్ ఆలోచన కావచ్చు. తాజాగా చెన్నై నగరంలో పలు చోట్ల ఎంజీఆర్- రజనీకాంత్ భారీ ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు దర్శనం ఇస్తున్నాయి. దివంగత ఎంజీఆర్ ఒకప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి. నగరంలో ఆయన విగ్రహాన్ని రజనీకాంత్ ఆవిష్కరించనున్న నేపథ్యంలో వారిద్దరితో కూడిన భారీ ఫ్లెక్సీలను పలు చోట్ల అభిమానులు ఏర్పాటు చేశారు. అయితే, నిరాడంబరంగా ఉండే రజనీ ఇలాంటి ఆడంబర సంప్రదాయాలకు మద్దతు ఇస్తారా? లేదా? అనేది తెలియడం లేదు. మరో వైపు భారీ ఫ్లెక్సీల ఏర్పాటు మద్రాసు హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించడమే అవుతుంది. ఇలాంటి వాటి వల్ల సామాన్య ప్రజలకు ఇబ్బందిని కలుగుతుందని కోర్టు ఇది వరకే పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎంజీఆర్- రజనీ పోస్టర్లు వివాదాస్పదంగా మారాయి. కాగా, ఎంజీఆర్ తమిళ సినిమాలతో పాటు రాజకీయాలను కూడా శాసించిన నటుడు, రాజకీయ నాయకుడు.

థర్డ్ ఫ్రంట్‌లో భాగస్వామినవుతా

కేసీఆర్‌తో అజిత్ జోగి



హైదరాబాద్ : థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు ప్రకటన చేసినప్పటి నుంచి దేశవ్యాప్తంగా పలువురు రాజకీయ ప్రముఖుల నుంచి ఆయనకు ఫోన్ కాల్స్ వచ్చాయి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ మహారాష్ట్రకు చెందిన ముగ్గురు ఎంపీలు తమ మద్దతు తెలుపుతున్నట్టు కేసీఆర్‌తో చెప్పడం విదితమే. తాజాగా, జనతా కాంగ్రెస్ ఛత్తీస్‌గఢ్ (జేసీసీ) అధినేత, ఛత్తీస్‌గఢ్ తొలి ముఖ్యమంత్రి అజిత్ జోగి నుంచి కేసీఆర్‌కు ఫోన్ కాల్ వచ్చింది. భారతదేశ రాజకీయాల్లో సంపూర్ణమైన మార్పు రావాలన్న కేసీఆర్ ప్రకటనకు తన మద్దతు తెలియజేస్తున్నానని ఆయన చెప్పినట్లు సమాచారం. కేసీఆర్ కనుక థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తే ఆయనకు మద్దతుగా నిలుస్తానని, థర్డ్ ఫ్రంట్‌లో భాగస్వామిని అవుతానని పేర్కొన్నట్టు పార్టీ వర్గాల సమాచారం. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో విజయం సాధించిన కేసీఆర్ గొప్ప నేతగా నిరూపించుకున్నారని, అదే మాదిరి, భవిష్యత్‌లో కూడా మరింత గొప్ప నేతగా ఎదగాలని జోగి ఆకాంక్షించినట్టు తెలుస్తోంది. థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు నిమిత్తం భావ సారూప్యత ఉన్న పార్టీలను కూడగడతానని కేసీఆర్‌తో జోగి అన్నట్టు తెలుస్తోంది.

జాన్వీ - ఖుషీలపై అనుచిత వ్యాఖ్యలు



ముంబయి : నటి శ్రీదేవి కూతుళ్లు జాన్వీ కపూర్, ఖుషీ కపూర్‌పై ఓ నెటిజన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను బోనీ కపూర్ మొదటి భార్య కూతురు అన్షులా ఖండించారు. జాన్వీ, ఖుషీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సదరు నెటిజన్‌పై ఆమె మండిపడ్డారు. శ్రీదేవి మరణానంతరం ఎంతో బాధలో ఉన్న జాన్వీ, ఖుషీ త్వరగా కోలుకోవాలని ఆశిస్తూ అన్షులా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌పై చాలా మంది నెటిజన్లు పాజిటివ్‌గా స్పందించారు. కానీ, ఓ నెటిజన్ మాత్రం జాన్వీ, ఖుషీలను దూషిస్తూ, అసభ్య పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేశాడు. దీనితో, తన చెల్లెళ్ల గురించి అలా మాట్లాడితే బాగుండదని అన్షులా హెచ్చరించారు. ఆ తరువాత ప్రశాంత మనసుతో ఆలోచించిన అన్షులా మరో పోస్ట్ చేశారు. 'హాయ్, నా చెల్లెళ్లపై అసభ్య పదజాలాన్నిప్రయోగించవద్దని వేడుకుంటున్నా. నేను ఏమాత్రం మిమ్మల్ని సమర్థించడం లేదు. మీ కామెంట్స్‌ను తొలగిస్తున్నాను. అదే సమయంలో, నాపై, నా సోదరుడు (అర్జున్ కపూర్)పై చూపించిన ప్రేమాభిమానాలకు రుణపడి ఉంటాను. థ్యాంక్యూ ఫర్ ది లవ్' అని అన్షులా తన పోస్ట్‌లో పేర్కొంది.

గూగుల్‌లో సల్మాన్ కంటే సన్నీ లియోన్ కోసమే ఎక్కువ వెతికారు



లాస్ ఏంజెలిస్ : గూగుల్ ద్వారా వికీపీడియా సెర్చ్‌లో బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ కంటే ఎక్కువగా సన్నీ లియోన్ కోసమే వెతికడం ఆసక్తి రేపుతోంది. గత పదేళ్ల కాలంలో నెటిజన్లు బాలీవుడ్, హాలీవుడ్‌లకు చెందిన ఏ సెలబ్రిటీ కోసం ఎక్కువగా శోధించారన్న వివరాలను వికీపీడియా వెల్లడించింది. 2007 నుంచి 2017 మధ్య కాలంలో నెటిజన్లు శోధించిన 32 మంది బాలీవుడ్, హాలీవుడ్ సెలబ్రిటీల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో ముగ్గురు బాలీవుడ్ నటులు స్థానం సంపాదించగా, ప్రముఖ హాలీవుడ్ నటులు లియోనార్డో డి కాప్రియో, బ్రాడ్ పిట్, టామ్ క్రూజ్, ర్యాన్ రేనాల్డ్స్ వంటి అగ్ర నటులను వెనక్కి నెట్టి మరీ బాలీవుడ్ బాద్షా షారూఖ్ ఖాన్ ద్వితీయ స్థానంలో నిలిచాడు. అగ్ర స్థానంలో అమెరికన్ టీవీ నటి కిమ్ కర్దాషియన్ ఉండడం విశేషం. బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్ ఖాన్‌ను వెనక్కి నెట్టి సన్నీ లియోన్ 20వ స్థానంలో నిలవగా, సల్లూ భాయ్ 29వ స్థానంలో నిలిచాడు.




ఐపీఎల్ ప్రారంభ వేడుకల తేదీలో మార్పు

ముంబయి: ఈ ఏడాది ఐపీఎల్ టోర్నీలో ఏప్రిల్ 7నుంచి పోటీలు ప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో ఒక్క రోజు ముందు అంటే 6న క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియాలో అంగరంగ వైభవంగా ప్రారంభ వేడుకలను నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఐతే ప్రారంభ వేడుకల తేదీలో మార్పుతో పాటు వేదిక కూడా మారినట్లు ఓ బీసీసీఐ అధికారి తెలిపారు. ఏ రోజు అయితే పోటీలు ప్రారంభమవుతాయో.. అంటే ఏప్రిల్ 7.. అదే రోజు ప్రారంభ వేడుకలను వాంఖడే మైదానంలో నిర్వహించాలని సుప్రీంకోర్టు నియమించిన పాలకుల కమిటీ తాజాగా నిర్ణయం తీసుకుందట. అలాగే రూ.50కోట్లు పెట్టి ఈ వేడుకలను నిర్వహించాలని ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ నిర్ణయం తీసుకోగా.. రూ.20 కోట్లు తగ్గించి రూ.30కోట్లతోనే కార్యక్రమాన్ని ముగించాలని కమిటీ సభ్యులు సూచించినట్లు సమాచారం. బడ్జెట్‌లో కోత, వేడుకల తేదీలో మార్పుతో ఐపీఎల్ నిర్వహకులు షాక్‌కు గురయ్యారు. ఏప్రిల్ 7న ప్రారంభమయ్యే ఐపీఎల్ మెగా టోర్నీ మే 27తో ముగియనుంది. ముంబయి ఇండియన్స్-చెన్నై సూపర్ కింగ్స్ మధ్య తొలి మ్యాచ్ జరగనుంది.

భూసేకరణ కుదరకుంటే భూగర్భ పైపులైన్లు

- ప్రాజెక్టులు సత్వరం పూర్తి చేయడమే లక్ష్యం
- అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం



(వెలగపూడి సూర్య ప్రత్యేక ప్రతినిధి): రాష్ట్రంలో తలపెట్టిన ప్రాధాన్య ప్రాజెక్టులతో సహా ఇతర ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రధాన ఆటంకంగా మారిన భూసేకరణ సమస్యకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు ఉత్తమ పరిష్కారమార్గాన్ని సూచించారు. భూసేకరణకు బదులుగా భూగర్భ పైపులైన్లు వేయడం ద్వారా ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. భూగర్భమార్గంలో పైపులైన్లు వేయడం వల్ల ఎవరి అనుమతి అవసరం వుండదని, అలాగే భూసేకరణకు అయ్యే వ్యయం కూడా ఆదా అవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. సోమవారం సచివాలయంలో పోలవరం సహా ప్రాధాన్య ప్రాజెక్టుల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే 28 ప్రాధాన్య ప్రాజెక్టులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న ముఖ్యమంత్రి, మరో 20కి పైగా ప్రాజెక్టులను ఈ జాబితాలో చేర్చాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే చేపట్టిన 28 ప్రాధాన్య ప్రాజెక్టులలో చాలావరకు పూర్తికావస్తున్నందున కొత్త ప్రాజెక్టులను వచ్చే ఏడాదిలోగా పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. గోదావరి-పెన్నా అనుసంధానం మొదటి దశ, మహేంద్రతనయ, జీఎన్ఎస్ఎస్ రెండో దశ, వెలిగొండ 1, 2 సొరంగాలు, వైకుంఠపురం బ్యారేజ్, స్వర్ణముఖి-సోమశిల, మల్లెమడుగు, శ్రీ బాలాజీ రిజర్వాయర్, వేణుగోపాల్ సాగర్, హీరమండలం-ఇచ్ఛాపురం-సోంపేట, జీడిపల్లి-భైరవానితిప్ప, మూలపల్లి-కుప్పం, పాలేరు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, ఆల్తూరుపాడు సహా 20కి పైగా ప్రాజెక్టులను ముఖ్యమంత్రి ప్రాధాన్య ప్రాజెక్టులలో చేర్చాల్సిందిగా సూచించారు. వీటికి అంచనాలను తక్షణం రూపొందించి, ఏయే ప్రాజెక్టును ఎప్పటికల్లా పూర్తి చేయాలో లక్ష్యం నిర్దేశించుకుని, టెండర్లను త్వరితగతిన పిలవాలని చెప్పారు. తాజా జాబితాతో ప్రాధాన్య ప్రాజెక్టుల సంఖ్య 50కు చేరుకుంది. అలాగే తారకరామ తీర్థ సా గరం, వెలిగొండ ప్రాజెక్టులను ఈ సీజన్ కల్లా పూర్తి చేయాలని, ఈ ఏడాది వర్షాకాలం నాటికి నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. నాగావళి కాలువలు అభివద్ధి చేసి 110 ఏళ్లు కావస్తున్నందున వా టిపైనా దష్టి పెట్టాలని తెలిపారు. వచ్చే ఏడాది కల్లా రాష్ట్రంలో భూగర్భజలాలు కనీసం 15 మీటర్ల మేరకైనా వుండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. ఉద్యానవనాల సాగు విస్తీర్ణాన్ని గుర్తించాలని, రాష్ట్రంలో ఎంతవరకు తాగునీరు, సాగునీరు, పరిశ్రమలకు నీరు అవసరం వుందో లెక్కలు తేల్చాలని చెప్పారు. పోలవరం ప్రాజెక్టులో వివిధ పనులకు సంబంధించి ఇంకా మిగిలి వున్న డిజైన్లను శరవేగంగా రూపొందించి, కేంద్రం నుంచి ఆమోదం పొందేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. డిజైన్ల రూపకల్పనకు, పర్యవేక్షణకు ప్రత్యేకంగా అధికారిని నియమించాలని చెప్పారు. 2018 జనవరి వరకు పోలవరం ప్రాజెక్టు కోసం రూ. 13,053.91 కోట్లు ఖర్చు చేయగా, జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన అనంతరం రూ. 7,918.04 కోట్లు ఖర్చు చేసినట్టు అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. ఇందులో ఈ ఏడాది ఫిబ్రవరి 9 వరకు కేంద్రం రూ. 4,932.26 కోట్లు కేంద్రం ఇచ్చిందని, మరో రూ. 2,985.78 కోట్లు ఇవ్వాల్సి వుందని చెప్పారు. గడిచిన వారం రోజుల్లో 24 వేల క్యూబిక్ మీటర్ల మేర మట్టితవ్వకం పనులు చేపట్టగా, 11 వేల క్యూబిక్ మీటర్ల మేర స్పిల్ వే, స్టిల్లింగ్ బేసిన్ కాంక్రీట్ పనులు పూర్తి అయ్యాయని, డయాఫ్రమ్ వాల్ 7.6 మీటర్ల వరకు నిర్మాణం జరిగిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పోలవరం ప్రాజెక్టులో మొత్తంమీద 1115.59 లక్షల క్యూబిక్ మీటర్లకు గాను ఇప్పటివరకు 777.54 లక్షల క్యూబిక్ మీటర్ల మేర తవ్వకం పనులు పూర్తయ్యాయి. పోలవరం ఎడమ కాలువ పనులపై నివేదిక ఇవ్వాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు.

అదరగొట్టిన రిజ్వి



న్యూఢిల్లీ: సీనియర్ షూటింగ్ ప్రపంచకప్‌లో భారత షూటర్లు అద్భుత ప్రదర్శన చేశారు. అరంగేట్ర ప్రపంచకప్‌లోనే షాజర్ రిజ్వి అదరగొట్టాడు. పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టోల్ విభాగంలో ప్రపంచ రికార్డు బద్దలు కొట్టి మరీ స్వర్ణం సొంతం చేసుకున్నాడు. మీరట్‌కు చెందిన రిజ్వి ఫైనల్లో మొత్తం 242.3 పాయింట్లతో కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. 24 రౌండ్ల ఫైనల్లో ఒలింపిక్ ఛాంపియన్ రెయిట్జ్ (జర్మనీ-239.7 పాయింట్లు)ని వెనక్కి నెట్టి రిజ్వి స్వర్ణం గెలిచాడు. భారత స్టార్ షూటర్ జీతురాయ్ కాంస్యం గెలిచాడు. అతను 219 పాయింట్లు సాధించాడు. ఫైనల్‌కు చేరిన మరో భారత షూటర్ ఓం ప్రకాశ్ 198.4 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచాడు. అర్హత రౌండ్లో రిజ్వి 579 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి ఫైనల్ చేరాడు. మరోవైపు మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో మెహులి ఘోష్ కాంస్యం సాధించింది. సీనియర్ విభాగంలో తొలిసారి పోటీపడిన ఈ జూనియర్ షూటర్ పతకాన్ని సొంతం చేసుకుంది. 228.4 పాయింట్ల స్కోరుతో ఆమె జూనియర్ స్థాయిలో ప్రపంచ రికార్డు సృష్టించింది. మహిళల ఫైనల్‌కు కూడా ముగ్గురు భారత షూటర్లు అర్హత సాధించారు. అంజుమ్ మౌద్గిల్ 208.6 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలవగా.. అపూర్వి 144.1 పాయింట్లతో ఏడో స్థానానికి పరిమితమైంది. లౌరా (రొమేనియా-251.5) స్వర్ణం, హాంగ్ జు (చైనా-251) రజతం దక్కించుకున్నారు. పోటీల తొలి రోజు భారత షూటర్ల అద్భుత ప్రదర్శనపై భారత జాతీయ రైఫిల్ సంఘం అధ్యక్షుడు రనింధర్ సింగ్ స్పందిస్తూ.. యువ షూటర్లు మా నమ్మకాన్ని నిలబెట్టినందుకు ఉద్వేగంగా ఉందన్నారు.

రాజ్యసభ కోసం గొల్ల, కురుమల్లో పోటా పోటీ



- సీటు కోసం ఎవరికి వారు ప్రయత్నం
- సీఎం కేసీఆర్ ప్రసన్నం కోసం యత్నం
- మంత్రులు, కేటీఆర్, తలసానిలను కలుస్తున్న ఆశావాహులు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాజ్యసభ సీటు కోసం తెలంగాణలోని టీఆర్ఎస్ పార్టీలో పోటీ పెరిగింది. అన్ని మతాలు, ఒక రాజ్యసభ అభ్యర్థిగా గొల్ల, కురుమలకు చెందిన నేతకు అవకాశం కల్పిస్తామని పలుమార్లు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించడంతో ఆ వర్గానికి చెందిన ఎవరికివారు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఏకంగా గొల్ల కురుమల నుంచి రాజ్య సభ సీటును ఆశిస్తున్న వారు పెద్ద సంఖ్యలోనే పోటీపడుతున్నారు. అయితే యాదవుల్లో పలువురు వివిధ ప్రాంతాలకు చెందిన నేతలు రాజ్యసభ సీటును దక్కించుకునేందుకు టీఆర్ఎస్ పార్టీ అధినాయకత్వాన్ని, సీఎం కేసీఆర్ ను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకరు ముఖ్యమంత్రి ని కలిస్తే మరొకరు మంత్రి కేటీఆర్ ను ఇంకొకరు ఎంపి కవితను, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కలుస్తున్నారు. ఎవరికి వారే ప్రగతి భవన్, సెక్రటరియేట్ కు వెళ్లి తమకే రాజ్యసభ సీటు వచ్చేలా చూడాలంటూ మంత్రులను కోరుతున్నారు. వీరిలో వరంగల్ జిల్లాకు చెందిన నాయకులు, విద్యాసంస్థల అసోసియేషన్ ప్రతినిధి సుందర్ రాజు యాదవ్, టిఆర్ఎస్ నాయకులు రాజయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య లు ఉన్నారు. గొల్ల కురుమల ఒకరికి రాజ్యసభ సీటు ఇస్తానని ముఖ్యమంత్రి కెసిఆర్ ఇదివరకు ప్రకటించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో కచ్చితంగా రాజ్యసభ సీటును యాదవులకు కేటాయించాలని యాదవ నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఏకంగా యాదవ సంఘం నేతలు మంగళవారం నాడు సచివాలయంలో పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ తో భేటీ అయ్యారు. వీరిలో సుందర్ రాజు యాదవ్, బిక్షపతి యాదవ్, నోముల నర్సింహయ్య లు ఉన్నారు. కచ్చితంగా యాదవులకు రాజ్య సభ సీటు కేటాయించాలని మంత్రిని కోరారు. వీరితో పాటు హైదరాబాద్‌కు చెందిన అఖిలభారత యాదవ మహాసభ ప్రధాన కార్యదర్శి ఎడ్ల హరిబాబు యాదవ్, ఉద్యోగ సంఘాల నేత కృష్ణయాదవ్ ఉద్యమంలో పనిచేసిన యాదవులకు రాజ్యసభ లో అవకాశం దక్కితే యాదవ జాతి గర్విస్తుంది అని యాదవ సంఘం నేతలు తలసానికి వివరించారు. రాజ్యసభకోసం గొల్ల,కురుమల్లో ఉన్న ఆశావాహులపై ఇంటలీజెన్స్ నివేదికపై సీఎం కేసీఆర్ ఆరా చేస్తున్నట్లు సమాచారం. అయితే వీరికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని, బయో డేటాలను సేకరించాలని సీఎంఓ వర్గాల నుంచి అధికారులకు ఆదేశాలు అందినట్లు సమాచారం. దీంతో వరంగల్ జిల్లా చెందిన సుందర్ రాజు యాదవ్ ప్రత్యేకంగా మంత్రులు కేటీఆర్, తలసానిని కలిసి తనకు రాజ్య సభ అవకాశం కేటాయించాలని కోరినట్లు సమాచారం. ఉద్యమ సమయంలో పార్టీకి సుందర్ రాజు ఎంతో సేవ చేసిన సమాచారాన్ని సైతం సేకరించినట్లు తెలిసింది. వివిధ సందర్భాల్లో ముఖ్యమంత్రి ఆదేశాల అనుసారం పనిచేస్తూ ముందుకు నడిచారు సుందర్ రాజు యాదవ్. గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య కూడా సీటు ఆశిస్తున్నారు. ఈయనతో పాటు పార్టీ సీనియర్ నాయకులు రాజయ్య యాదవ్ కూడా విపరీతంగా ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీకి ఎంతో సేవ చేశానని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. మొత్తంగా ఎవరి ప్రయత్నాలు ఎలా ఉన్నా... ముఖ్యమంత్రి కెసిఆర్ పూర్తిస్థాయి సమాచారం ఆధారంగా రాజ్యసభ సీటు కేటాయించాలనే దానిపై ఒక నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది.

ప్రభవిస్తున్న ప్రాంతీయ పార్టీలు... క్షీణిస్తున్న మోడీ హవా



- దక్షిణాది రాజకీయ ముఖచిత్రంలో పెను మార్పులు
- ఏపీలో మోడీని వ్యతిరేకిస్తున్న బాబు, జగన్, పవన్
- తమిళనాట ఇప్పటికే కొనసాగుతున్న ప్రాంతీయ పార్టీల హవా
- రజనీకాంత్, కమల్‌హాసన్‌లకు మద్దతు పలకనున్న అభిమానులు
- కర్నాటకలో కొత్తపార్టీతో ఉపేంద్ర సంచలనం
- కేరళ, ఒడిశాలోనూ మోడీ వ్యతిరేక పవనాలు








(సెంట్రల్‌డెస్క్,సూర్య) కేంద్రంలో బీజేపీ అధికారానికి మోడీ మంత్రం ఆలంబనగా నిలిచింది. అలాగే ఉత్తరాదిన ఆ పార్టీ మంచి పట్టు సాధించేందుకు దోహదపడింది. మోడీ మీద అభిమానంతో ఆయా రాష్ట్రాలకు చెందిన ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపించారు. అయితే దేశ రాజకీయాల్లో దక్షిణాది రాష్ట్రాలు ఎప్పు డూ విభిన్నతను ప్రదర్శిస్తుంటాయి. ఓ సారి ప్రాంతీయ పార్టీకి మరోసారి జాతీ య పార్టీకి పట్టం కట్టడం రివాజుగా మారింది. అయితే ఇన్ని సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో బీజేపీ ఎప్పుడూ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించలేకపోయింది. అయితే ఇప్పుడు మోడీ దక్షిణాదిన ముఖ్యంగా తెలంగాణ, ఏపీ, తమిళనాడులలో స్పష్టమైన మెజారిటీ సాధించాలనే ఉద్దేశంతో ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిలో భాగంగా గత ఎన్నికల్లో ఏపీలో టీడీపీతో బీజేపీ పొత్తు పెట్టుకుంది. అయితే ప్రస్తుతం ఏర్పడిన విభజన హామీ తదితర సమస్యలతో ఈ రెండు పార్టీల మధ్య అగాధం ఏర్పడింది. తెలంగాణలో అమ్మ జయలలిత మరణం తర్వాత.. ఏర్పడిన రాజకీయ అనిశ్చితిని ఉపయోగించుకునేందుకు బీజేపీ తెరవెనుక చాలా ప్రయత్నాలే చేసింది. చివరకు చేతులు కాలడంతో కొంత వెనక్కి తగ్గినట్టు కనిపించినా అవకాశం కోసం ఎదురు చూస్తోంది. దీనికితోడు ప్రముఖ తమిళ నటుడు కమల్ హాసన్ తన పార్టీని ప్రారంభించారు. అబ్దుల్ కలాం నివాసం నుంచి పార్టీని ప్రకటించిన ఆయన మధురైలో జరిగే బహిరంగ సభలో తన పార్టీ పేరు, జెండా, ఎజెండాను కూడా ప్రకటించారు. ఆయన తన విధి విధానాలు అధికారికంగా ప్రకటించకపోయినా తాను కాషాయ వ్యతిరేకినని ఇప్పటికే ప్రకటించుకున్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్.. కాషాయరంగు వదిలేసి వస్తే పొత్తు పెట్టుకోవడానికి తనకు ఎటువంటి అభ్యంతరం లేదని ఆయన ఇది వరకే చెప్పారు. కాషాయ వ్యతిరేకి అయిన అరవింద్ కేజ్రీవాల్‌తో సమావేశమై తన భావజాలాన్ని విస్పష్టంగా ప్రకటించారు. ఇక ఏపీకి బీజేపీ తీవ్ర అన్యాయం చేసిందంటూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా కాకినాడ, తిరుపతి సభలలో బీజేపీని గతంలో చెండాడారు.





మరోవైపు ఏపీకి జరిగిన అన్యాయంపై కేంద్రంపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని పవన్ ఎంపీలకు సూచిస్తున్నారు. అవిశ్వాస తీర్మానానికి అవసరమైన ఎంపీల మద్దతు కూడా తాను కూడగడతానని చెప్పారు. దీనిని బట్టి ఆయన కూడా బీజేపీ వ్యతిరేకి అని స్పష్టంగా తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో దక్షిణాదిలో బీజేపీ అవకాశాలను వీరు దెబ్బతీసే అవకాశాలు చాలానే ఉన్నాయని చెబుతున్నారు. కమల్ హాసన్‌కి కానీ పవన్‌కి కానీ పెద్ద పార్టీలతో తలపడేంత పార్టీ నిర్మాణం లేకపోయినా బీజేపీకి వ్యతిరేకంగా వీరుచేసే ప్రచారానికి మాత్రం ఓటర్లు ప్రభావితం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ లెక్కన తమిళనాట కమల్ హాసన్, ఏపీలో పవన్ కళ్యాణ్.. బీజేపీ వ్యతిరేక ధోరణిని ప్రాచుర్యం చేసి 2019లో దక్షిణాదిలో మోడీ హవాకి బ్రేకులు వేస్తారని నిపుణులు చెబుతున్నారు. కాగా ఉత్తరాది వారికి దక్షిణాది వారికి మైండ్ సెట్‌లో చాలా తేడా ఉంటుంది. మోడీ ఉత్తరాది అభిమానాన్ని కొల్లగొట్టి అక్కడ ఎన్ని సీట్లు సాధించినా కూడా దక్షిణాది జనాల్ని మెప్పించలేరు. తెలుగునాట అయినా తమిళనాడు, కేరళ అయినా ఓటర్లు స్థానిక పార్టీలకే పట్టం కడుతుంటారు. ఇక్కడ ప్రాంతీయ తత్వం అధికం. తమిళనాట అయితే అభిమాన నేతలను దేవుళ్లుగా చూస్తారు. మొన్న చనిపోయిన జయలలిత అయినా, త్వరలో పార్టీపెట్టబోయే హీరో రజినీకాంత్ అయినా తమిళులు ప్రాణమిచ్చేంతగా అభిమానిస్తారు. తెలుగునాట ఎన్టీఆర్‌కు కూడా ఈ స్థాయి అభిమానం ఉంది. ఆ తర్వాత వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ఆదరించారు. ఇప్పుడు తెలంగాణలో కేసీఆర్‌పై జనాలకు అమితమైన ప్రేమ ఉంది. కేరళ, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్నాటకలపై ప్రత్యేక దృష్టి సారించిన బీజేపీకి చెక్ చెప్పేందుకు పార్టీలు ఒక్కటయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏపీలో టీడీపీ, వైసీపీ, తెలంగాణలో టీఆర్ఎస్, కర్నాటకలో జేడీఎస్, తమిళనాడులో అన్నాడీఎంకే, డీఎంకేలకు పట్టు ఉంది. ఢిల్లీ స్థాయిలో బీజేపీని ధీటుగా ఎదుర్కొంటున్న ఏఏపీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను కమల్ తన పార్టీ ప్రారంభోత్సవానికి ఆహ్వానించారు. అలాగే కమల్ హాసన్ బీజేపీ మిత్ర పక్షంగా ఉన్న చంద్రబాబును ప్రశంసించారు. బీజేపీ, టీడీపీ మధ్య పొత్తు ఎప్పుడైనా పెటాకులు అవుతుందనే ప్రచారం సాగుతోంది. అందుకు తగినట్లుగా ఏపీకి చెందిన ఆ పార్టీ నేతల మధ్య తీవ్ర వాగ్యుద్ధం సాగుతోంది. నవ్యాంధ్రకు కేంద్రం సాయం అవసరమని చెబుతున్న చంద్రబాబు.. మాటల్లో ఇటీవల మార్పు కనిపిస్తోంది. పార్టీ ప్రకటన సమయంలో కమల్ హాసన్ మాట్లాడుతూ.. చంద్రబాబు తనతో ఫోన్లో మాట్లాడారని, ఈ సందర్భంగా ప్రజలకు ఏం చేయాలనే విషయాలపై సలహాలు ఇచ్చారని, ఇతర అంశాల గురించి ఆందోళన చెందవద్దని చెప్పారని వ్యాఖ్యానించారు. అందుకే తన హీరో చంద్రబాబు అన్నారు. ఇదిలా ఉండగా చంద్రబాబు కేంద్రంపై మరో అడుగు ముందుకేశారు. ఏపీకి హోదా ఇవ్వాల్సిందేనని, అరకొర సాయం చేశారని, ఏపీకి న్యాయం చేయాలని గట్టిగా అడుగుతున్నానని అల్టిమేటం జారీ చేశారు. బీజేపీ మనకు మిత్రపక్షమని, ఆ పార్టీ నేతలు నోరు జారినా మనం ఏమీ అనవద్దని, కేంద్రం సాయం అవసరమని చెబుతూ వచ్చిన చంద్రబాబు స్వయంగా బహిరంగ సభలో కేంద్రంపై తీవ్రంగా విరుచుకు పడ్డారు. దీంతో కేవలం ఏపీలోనే కాకుండా దక్షిణాదిన బీజేపీకి చెక్ పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయనే చర్చ సాగుతోంది. చంద్రబాబు బీజేపీకి గుడ్ బై చెబితే ఏపీలో చంద్రబాబు-పవన్ కళ్యాణ్-లెఫ్ట్ పార్టీలు కలిసి పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. గత కర్నాటక ఎన్నికల్లో చిరంజీవి, పవన్ కళ్యాణ్ వంటి వారు ప్రచారం చేసిన విషయం తెలిసిందే. దక్షిణాదిని కేంద్రం మరోలా చూస్తుందని ఇప్పటికే కమల్, పవన్ కళ్యాణ్ వంటి వారు భావిస్తున్నారు. మరోవైపు చంద్రబాబు ఏపీకి అన్యాయం జరుగుతోందని, ఏపీ ఏమైనా ఈ దేశంలో భాగం కాదా అంటున్నారు. ఇలాంటి సమయంలో బీజేపీకి చెక్ చెప్పేందుకు దక్షిణాదిన ప్రాంతీయ పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. కాగా హీరో ఉపేంద్ర సారథ్యంలో కర్ణాటక ప్రజ్ఞావంత జనతా పక్ష (కేపీజేపీ) ఆవిర్భవించింది. తాను చేసేది రాజకీయం కాదు.. ప్రజాకీయం అని కూడా చెప్పారు. ఇది నా పార్టీ కాదు. ప్రజల పార్టీ. ప్రజల కోసం నేను ఓ వేదికను మాత్రమే సృష్టించాను. నాతో కలిసి వచ్చేవారు రావొచ్చు. సమాజంలో నూతన మార్పు తీసుకురావాలన్నది నా చిరకాల స్వప్నం. పార్టీ స్ఫూర్తిని అర్థం చేసుకునేవారంతా నాతో చేరవచ్చు అని పేర్కొన్నారు. కాగా తమిళనాట రజినీకాంత్ పార్టీ కేంద్ర రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపనుందని విశ్లేషకులు అంటున్నారు.





PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·